ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

మంగళవారము, మార్చి 13, 2007

12 వ శా. స. IX స. వాల్యూం -- IV నంబరు --1

శక సంవత్సరము - 1928, ఫాల్గుణం - 22

## TUESDAY, THE 13th MARCH, 2007

**12 L.A. IX S. VOL-- IV No. - 1**

**22 - Phalgun, 1928 - S.E.**

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | ః | శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | ః | శ్రీ యు . పురుషోత్తమ రెడ్డి<br>శ్రీ బి. వేదవ్యాస్<br>డా. (శ్రీమతి) జి. కుతూహలమ్మ<br>శ్రీ నాదెండ్ల మనోహర్<br>శ్రీ డి.నరేంద్రకుమార్<br>శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | ః | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| అదనపు కార్యదర్శి | ః | శ్రీ కె. గోపాలకృష్ణయ్య |
| సంయుక్త కార్యదర్శులు | ః | శ్రీ ఎస్. రాజ సదారామ్<br>శ్రీ ఎన్. అంజయ్య |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీ డి.శివరావు<br>శ్రీ ఎం. పాండురంగాచార్య<br>శ్రీ ఎం.వి.వి.సత్యానందం<br>శ్రీ పి. సీతారాములు |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీ కె.ఎ.నర్సింహరాజు<br>శ్రీ డి. నర్సింహులు<br>శ్రీ కె. సుభాష్ చంద్రబోసు<br>శ్రీ కె. తులసీరాం<br>శ్రీ డి. సత్యనారాయణ<br>శ్రీ ఎ. రామిరెడ్డి<br>శ్రీమతి వి. గిరిజా సుందరి<br>శ్రీ ఎస్. జయరాం<br>శ్రీ కె. జగన్నాధరావు |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్ |

--------

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
## అధికార నివేదిక

( పన్నెండవ శాసనసభ)
( తొమ్మిదవ సమావేశము : పందొమ్మిదవ రోజు )
మంగళవారము, మార్చి **13, 2007**
సభ ఉ. గం. **8.30** లకు ప్రారంభమైనది
( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

----------

## విషయ సూచిక


1. సభా కార్యక్రమము

   వాయిదా తీర్మానముల గురించి

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు(అనుబంధము-1)

3. 74వ నియమము క్రింద ప్రభుత్వము దృష్టికి తేబడిన అత్యవసర ప్రజాప్రాముఖ్యము గల అంశము

   '' ఏజెన్సీ ప్రాంతాలను అనుసూచిత ప్రాంతాలుగా మార్పుచేయుట '' ను గురించి

4. ప్రకటన

5. 2007-2008 సం.పు ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్ )

   గ్రాంట్ల కొరకు అభ్యర్థన పై- చర్చ (కొనసాగింపు)


&&&&&&&

## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానముల గురించి

MR. SPEAKER: Adjournment Motions have been received today.

The First Adjournment Motion given notice of by Sri E. Dayakar Rao garu and others regarding the alleged neglect of the Government in providing a remunerative price for turmeric is disallowed.

The Second Adjournment Motion given notice of by Dr. G. Vijaya Rama Rao garu and others regarding the need to allocate adequate funds for implementation of GO.131 to provide Singuru Water to Medak District is disallowed.

The Third Adjournment Motion given notice of by Sri Nomula Narasimhaiah Garu and others regarding agitation among the people of Medak district for early completion of works for utilisation of allocated Singuru Water is disallowed.

The other Adjournment Motion given notice of by Sri Chada Venkat Reddy Garu and others regarding the need for immediate intervention by Markfed in respect of turmeric is disallowed.

The other Adjournment Motion given notice of by Sri G. Kishan Reddy garu regarding the alleged corruption rampant at all levels of Administration is disallowed.

The other Adjournment Motion given notice of by Sri Komireddi Ramulu garu regarding the need to provide drinking water for all villages in Metpalli Constituency is disallowed.

The last Adjournment Motion given notice of by Sri L. Raja Rao garu regarding the alleged mis-use of special concessions meant for SCs and STs by others producing bogus caste certificates causing injustice to the genuine is disallowed.

All these Adjournment Motions as I said have been disallowed. The option for the Members is well-known. Kindly avail them.

**(** పసుపు కొమ్ముల దండలను మెడలో వేసుకొని సభలో ప్రవేశించినతెలుగుదేశం పార్టీ గౌరవ సభ్యులు శ్రీ ఇ.దయాకర్ రావు మరియు శ్రీ వి.నరేందర్ రెడ్డి గార్లు ఈ సందర్భంగా ఆ దండలను తమ మెడలో నుండి తీసి సభలో ప్రదర్శించారు.**)**

**(**ఇదే సందర్భంలో సిపిఐ**,** సిపిఎం**,**టిఆర్ఎస్ పార్టీ సభ్యులు ఈ క్రింది విధంగా రాసిన ప్లకార్డులను ప్రదర్శించారు**)**

**"**మెదక్ జిల్లాకు మెతుకు కరువు**" --** సిపిఎం

**"**సింగూరు జలాలు మెదక్ జిల్లా ప్రజలకే అందించాలి**"** సిపిఎం **"**మెదక్ జిల్లాకు సింగూరు జలాలు ఇప్పించాలి**"--** సిపిఎం

**"మార్క్‌ఫెడ్ ద్వారా పసుపు కొనుగోలు చేయాలి " సిపిఐ**

**"జివొ 131 అమలుకు సరియైన బడ్జెట్ కేటాయింపులు చేయాలి " టిఆర్ ఎస్**

శ్రీ ఇ.దయాకర్ రావు (వర్ధన్నపేట)ః పసుపు రైతులు సార్..... మీ నిజామాబాద్ జిల్లా రైతులు సార్.....

శ్రీ నోముల నర్సింహయ్యః సింగూరు జలాలు సార్...... మెదక్ జిల్లా ప్రజలకే చెందాలి సార్.....

డా.జి.విజయరామారావు (స్టేషన్ ఘనపూర్)ః జివో 131 ఇచ్చి రెండేళ్లు దాటింది. కాని దానిని అమలు చేయటం లేదు సార్........

శ్రీ ఎల్.రాజారావు (పాడేరు)ః మా అడ్జర్న్‌మెంట్ మోషన్ ఒక్కటైనా అలౌ చేయండి సార్.....

MR. SPEAKER: Kindly listen to me. ఒక్క నిమిషం వినండి..... ఆ విషయమే మాట్లాడుతున్నాను.... పసుపు ధరలపైన ప్రభుత్వం వారు ఆల్‌రెడీ స్టేట్‌మెంట్ ఇస్తామని చెప్పారు. I will speak to the Government and fix up a date. ఈ రోజు అగ్రికల్చర్ డిమాండ్స్ కూడా ఉన్నాయి. వాటిపైన కూడా మీకు మాట్లాడే అవకాశాలున్నాయి. అప్పుడు మాట్లాడవచ్చు.

శ్రీ డి.నరేంద్ర కుమార్ (పొన్నూరు)ః మంత్రి గారు మార్కెట్‌యార్డ్స్‌కు వెళతామన్నారు. కాని ఇక్కడే ఉన్నారు సార్ ఆయన......

మిస్టర్ స్పీకర్ః అవునండీ...... స్టేట్‌మెంట్‌లో అన్ని వివరాలూ వస్తాయి .... ప్రభుత్వం పసుపు ధరల గురించి తీసుకోబోయే చర్యలు ఏమిటనేది అన్నీ కూడా ఆ స్టేట్‌మెంట్‌లో వారు వివరిస్తారు. నర్సింహయ్య గారు, విజయరామారావు గారూ, మీ అడ్జర్న్‌మెంట్ మోషన్స్‌కి సంబంధించి మీకు తెలుసు.... Irrigation demands have already been moved. ఆ డిమాండ్స్‌పైన మీరు చర్చించవచ్చు....

(Interruptions from T.D.P. Members)

(సిపిఎం సభ్యులు శ్రీ సున్నం రాజయ్య, శ్రీ ఎమ్.నరసింహ,శ్రీ కె.లక్ష్మణ మూర్తి గారలు వెల్‌లోకి వచ్చారు )

నేను చెప్పాను కదా? .... పసుపు ధరలకు సంబంధించి ప్రభుత్వం స్టేట్‌మెంట్ ఇస్తామని చెప్పటం జరిగింది. They make a statement.

డా.జి.విజయరామారావుః జివొ 131 అమలు కోసం ఈ సంవత్సరం బడ్జెట్‌లో నిధులు కేటాయించాలి సార్.

మిస్టర్ స్పీకర్ః ఈ రోజు 11.30కు బి. ఎ. సి. మీటింగ్ ఉంది. అప్పుడు మీ అందరితో మాట్లాడతాను. మీ అందరితో మాట్లాడిన తరువాత I will fix up time. అప్పుడు మీ మీ అభిప్రాయాలు చెప్పవచ్చు. Today at 11.30 AM I have called for BAC.

శ్రీ చాడా వెంకట రెడ్డి (ఇందుర్తి): పసుపురైతులకు గిట్టుబాటు ధరల విషయంలో ప్రభుత్వం స్పందించమనండి సార్......

మిస్టర్ స్పీకర్: అవునండీ... ప్రభుత్వం స్టేట్‌మెంట్ ఇస్తామని చెప్పారు కదా. మీతో మాట్లాడిన తరువాతI will fix up time. ఆ స్టేట్‌మెంట్‌లో అన్ని వివరాలూ ఉంటాయి.

డా.జి.విజయ రామారావు: జివొ 131 అమలు విషయం చెప్పమనండి సార్......

మిస్టర్ స్పీకర్: అవునండీ నేను చెప్పాను కదా! ఈ రోజు ఇరిగేషన్ డిమాండ్లపైన మీరు మాట్లాడవచ్చు.

Interruptions

MR. SPEAKER: I am saying for the last ten minutes. At 11.30 AM there is a BAC meeting. The Question Hour will close at 10" O Clock. బి.ఎ.సి. మీటింగ్‌లో మీ మీ అభిప్రాయాలు చెప్పండి.

**(పసుపుకు గిట్టుబాటు ధరలు కల్పించే విషయం వ్యవసాయ శాఖ మంత్రి గారికి జ్ఞాపకం చేయుటం కోసమంటూ తెలుగుదేశం సభ్యులు పసుపు కొమ్మల దండలను వ్యవసాయ శాఖ మంత్రి గారికి అందజేయటానికి ముందుకు రాసాగారు. )**

మిస్టర్ స్పీకర్: వాటిని చూడగానే మంత్రి గారికి ఆ విషయం జ్ఞాపకం వస్తుంది. మీరేమీ జ్ఞాపకం చేయనవసరం లేదు. గవర్నమెంట్ వారు ఈ రోజు స్టేట్‌మెంట్ చేస్తామన్నారు కాబట్టి ఈ రోజు బి.ఎ.సి. సమావేశంలో మీ అందరితో మాట్లాడిన తరువాత I will finalise time. Please go back. Kindly co-operate now. Now Question Hour.

(INTERRUPTIONS)

MR. SPEAKER; Today at 11.30 AM I have called BAC. బి.ఎ.సి.లో మీ అందరితో చర్చించిన అనంతరం టైం ఫిక్స్ చేస్తాను. బి.ఎ.సి.లో పై అంశాలతో పాటు హౌస్ యొక్క హాలిడేస్ రీషెడ్యూల్ అంశం కూడా ఉంది. అది కూడా మీ అందరితో మాట్లాడతాను. దయచేసి అందరూ కూర్చోండి.... At 11.30 AM I will call. We will finalise then.

ఉ.8.40

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : స్పీకర్ సార్, వాళ్లు పసుపును ఏ రేటుకు కొని తీసుకొచ్చారో చెప్పమనండి. కొనకుండా ఊరకే తీసుకొచ్చారు ఇక్కడికి .

డా. జి. విజయరామారావు : సార్, ఈ సంవత్సరం కూడా బడ్జెటులో సింగూరు జలాలకు సంబంధించి నిధులు కేటాయించలేదు, దీనిపై ప్రభుత్వం స్పందించవలసిన అవసరం వుంది.

MR. SPEAKER: We have already lost ten minutes. At 11.30 BAC Meeting is there. Please go back.

శ్రీ నోముల నర్సింహయ్య (నకిరేకల్) ః మెదక్ జిల్లా ప్రజలకు అన్యాయానికి గురవుతున్నారు సార్. రెండు టిఎంసిలు ఇస్తామని ఇవ్వరా? టైమ్ పోతే మాకేంటి సార్, ప్రభుత్వం నిద్రలో వుంది, నిద్ర నుంచి లేపాలి.

మిస్టర్ స్పీకర్ ః నర్సింహయ్యగారూ, ఈరోజు మీరు ఏదైతే వాయిదా తీర్మానం ఇచ్చారో ఆ అంశాన్ని ఈరోజే చర్చించడానికి అవకాశం ఉంది. రెండు – దీనికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని మీరు భావిస్తే, ఈరోజు 11.30 గంటలకు బిఏసి మీటింగు పెట్టాను, అందులో మాట్లాడుకుని సార్టవుట్ చేసుకోవచ్చు . మీకు ఈ రెండు ఆప్షన్స్ వున్నాయి. Already we have lost ten minutes . Question Hour will be closed at 10.00 a.m. Choice is yours.

శ్రీ నోముల నర్సింహయ్య ః రూ. 10 కోట్లు కేటాయించి, రూ. 2 కోట్లు కూడా ఖర్చు చేయరా? ప్రభుత్వ వైఖరేంటో చెప్పమనండి. ఇక్కడి నుంచి వెళ్లిపొమ్మంటే వెళ్లిపోతాం . దొంగలు దొంగలు కలిసి ఊర్లు పంచుకున్నట్లుగా వుంది ఇది.

మిస్టర్ స్పీకర్ ః మీరు రెయిజ్ అంశంపై మాట్లాడడానికి మీకు స్కోప్ వుంది, మీకు ఆప్షన్స్ వున్నాయని చెబుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య ః ఏమి స్కోప్ వుంది సార్, ఒక్క పైసా కూడా కేటాయించలేదు. ఒక స్టేటుమెంటు చేయమనండి, లేదా ఈ సింగూరు జలాలపై ప్రభుత్వం ఒక మీటింగును పెట్టమని చెప్పండి.

మిస్టర్ స్పీకర్ ః మీకు స్కోపు వుందని చెప్పాను. ఏమి స్కోపు ఉందంటే ఏమి చెప్పాలి మీకు? మీకు మార్గాలు చెప్పాను, You utilize those options. మీరు అడుగుతున్న రెండు టిఎంసిల గురించి డిమాండ్స్‌లో అడగడానికి అవకాశం లేదా? ఈరోజు ఎజెండా మీరు ఒకసారి చూడండి, నీటిపారుదల అంశంపై చర్చ వుంది, మీరు అడిగేది సింగూరు ప్రాజెక్టు నుంచి టిఎంసిల నీరు . ఈరోజు 11.30 గంటలకు నేను బిఏసి మీటింగు పెట్టాను, దాంట్లో సార్టవుట్ చేసుకోవచ్చు .

(సిపిఐ–ఎం పార్టీ సభ్యులు శ్రీ జూలకంటి రంగారెడ్డి, శ్రీ లక్ష్మణమూర్తి, శ్రీ మస్కు నర్సింహ లు ఇంకా వెల్‌లోనే కూర్చుని వున్నారు.)

శ్రీ నోముల నర్సింహయ్య ః సింగూరు జలాల మీద ఒక మీటింగు పెట్టమనండి ప్రభుత్వాన్ని. అధికారంలోకి వచ్చాక వాళ్లు మెదక్ జిల్లా ప్రజలను మరచిపోతారా? హైదరాబాదుకు నీళ్లు వస్తాయి కాని మెదక్ జిల్లావాసులకు రావా?

MR. SPEAKER : I, myself am convening BAC meeting at 11.30 am. Let us fix time for each issue. మీరు మాట్లాడడానికి మార్గాలు చెప్పాను, మీరు వివరంగా మాట్లాడడానికి బడ్జెటు డిమాండ్స్ ఈరోజే వున్నాయి . స్టేటుమెంటు కావాలంటే ఎలా చేస్తానని చెప్పాను. You cannot hold the House to ransom like this. ఇక్కడికి వచ్చి ఈవిధంగా కూర్చోవడం మంచిది కాదు.

నోముల నర్సింహయ్య : డిమాండ్స్ ఎవరికి కావాలి సార్? డిమాండ్స్ మీద సమాధానం చెప్పకుండానే వెళ్లిపోతున్నారు. ప్రభుత్వానికి చీము, రక్తం వుంటే పని చేయాలి, పని చేయని ప్రభుత్వం ఎందుకు సార్?

మిస్టర్ స్పీకర్ : ఈ ఇష్యూపై మాట్లాడడానికి రెండు మార్గాలు చెప్పాను. You can avail them. డిమాండ్స్‌లో మాట్లాడవచ్చు, లేదంటే 11.30 గంటలకు బిఏసి మీటింగు వుంది, అందులో you give a suggestion. If you want a statement, you give notice. అది కూడా ఎలా చేస్తానని చెప్పాను.

శ్రీ నోముల నర్సింహయ్య : ఈ అంశంపై ప్రభుత్వానికి ఏమీ ఆలోచన అక్కర్లేదా సార్? మెదక్ జిల్లా ప్రజలు ఆందోళన పడుతుంటే, జిల్లా తగలబడిపోతుంటే ప్రభుత్వానికి పట్టదా సార్? మా నిరసన ప్రభుత్వానికి అర్థం కాదా సార్?

మిస్టర్ స్పీకర్ : నర్సింహయ్యగారూ, మీరు లేవనెత్తిన అంశం చర్చించడానికి మార్గాలు లేకుంటే అప్పుడు నిరసన వ్యక్తం చేస్తే బాగుంటుంది. స్టేటుమెంటు కావాలంటే I will permit you under 74. బడ్జెటు డిమాండ్స్ ఆల్‌రెడీ మూవ్ అయ్యాయి, దాంట్లో మాట్లాడే అవకాశం వుంది. ఇంకా ఏమైనా వుంటే ఈరోజు 11.30 గంటలకు పెట్టిన బిఏసి సమావేశంలో మాట్లాడి సార్టవుట్ చేసుకోవచ్చు . మీరు లేవనెత్తిన అంశాలు ఏ పద్ధతిలో, ఏ రూపంలో ఏవిధంగా ఎప్పుడు చర్చించాలో వివరంగా చెప్పాను. There is no point in stalling the House.

శ్రీ నోముల నర్సింహయ్య : సార్, ప్రభుత్వం నిద్రలో వుంది, స్పృహలో లేదు. మీద్వారా స్పృహలోకి తీసుకరావడానికి ప్రయత్నం చేస్తున్నాం . ఇది హౌస్‌ను స్టాల్ చేయడం కాదు, ఆకలై అన్నమడిగితే దొంగా అంటే ఎలా సార్? మీరు గవర్నమెంటును ఆదేశించండి స్టేట్‌మెంటు ఇవ్వడానికి .

మిస్టర్ స్పీకర్ : ఇది స్టాల్ చేయడం కాకుంటే ఏమిటి? గౌరవ సభ్యులు వెల్‌లో కూర్చున్నారు, వాళ్లు అలా కూర్చుని వుంటే హౌస్‌ను ఎలా రన్ చేసేది? What did I say now? ఈరోజు డిమాండ్స్ వున్నాయి, వాటిల్లో మాట్లాడండి, దానికి గవర్నమెంటును ఆదేశించడం ఏమిటి? మీరు డిమాండ్స్‌లో మాట్లాడండి, దానికి వాళ్లు రిప్లై చేస్తారు.

శ్రీ నోముల నర్సింహయ్య : పది రోజుల్లో ఎన్ని అంశాలు రూల్-74 క్రింద వచ్చాయి సార్?

మిస్టర్ స్పీకర్ : డిమాండ్స్‌లో మాట్లాడడానికి మీకు అవకాశం వస్తుంది, అప్పుడు మాట్లాడండి.

శ్రీ నోముల నర్సింహయ్య : మీరు డైరెక్షన్స్ ఇచ్చినా ప్రభుత్వం నుంచి రియాక్షన్ లేదు. ప్రభుత్వం నుంచి రియాక్షన్ లేదు కాబట్టే ఈవిధంగా మేము క్రింద కూర్చోవలసిన దుస్థితి వచ్చింది. Government is creating all these things.

MR. SPEAKER: There is an option available to you. I am sorry this is not good. మీకు నేను ఏమి చెప్పాను? మీకు రెండు మార్గాలు చెప్పాను, వాటి ప్రకారం మాట్లాడవచ్చుని చెప్పినా వినడం లేదు మీరు.

శ్రీ నోముల నర్సింహయ్య : నా బాధంతా ప్రభుత్వం రియాక్ట్ కావడం లేదనే సార్.

మిష్టర్ స్పీకర్ : నేను ఏమి చెప్పాను మీకు నర్సింహయ్యగారూ, ఇష్యూ పరిష్కారం కాకుంటే మీరు నిరసన వ్యక్తం చేస్తే అర్థం ఉంటుంది. మీ సమస్యకు నేను స్పందించి ఏఏ మార్గాలో వుంటాయో చెప్పాను, ఏది కావాలంటే అది మీరు వాడుకోవచ్చని చెప్పాను. హౌస్ నడవకూడదనే ఆలోచన వుంటే నేనేమీ చేయలేను. నేను మరొకసారి అప్పీల్ చేస్తాను, షార్ట్ నోటీసు క్వశ్చన్స్ వున్నాయి. రూల్-74, 304 ల క్రింద టేకప్ చేయవలసిన అంశాలున్నాయి. డిమాండ్స్ మీద చర్చ వుంది. ఇన్ని అంశాలున్నపుడు ప్రతి అంశానికి సమయం కేటాయించడమన్నది అవసరం . మీ అందరితో చర్చించే సమయం కేటాయించి ఫైనలైజ్ చేశాను.

శ్రీ నోముల నర్సింహయ్య : రూ. 89 కోట్లు ఖర్చు పెట్టి ఒక్క కిలోమీటర్ తవ్వరా? మెదక్ జిల్లా ప్రజలు కనబడరా మీకు?

మిష్టర్ స్పీకర్ : నర్సింహయ్యగారూ, You are a senior Member. I need not reiterate. ఏ పద్ధతిలో మీరు లేవనెత్తిన అంశాన్ని చర్చించాలన్నదానికి పరిష్కారం వచ్చినపుడు ఇక మీరు దానికి అంగీకరించాలి.

శ్రీ నోముల నర్సింహయ్య : సింగూరు జలాలకు సంబంధించి మీరు గవర్నమెంటుకు స్పెసిఫిక్‌గా డైరెక్షన్ ఇవ్వండి.

MR. SPEAKER: What is the most specific? I don't think so. I have made it very clear. I have given you three options. ఈ రోజు డిమాండ్స్ వున్నాయి, అందులో మాట్లాడండి. స్టేటుమెంటు కావాలంటే రూల్ 74 క్రింద చేయిస్తాను, ఇంకా ఏదైనా వుంటే 11.30 గంటలకు బిఏసి మీటింగు వుంది, అందులో మాట్లాడి సార్టవుట్ చేసుకోవచ్చు . The entire House is waiting for Question Hour. Kindly resume your seat.

శ్రీ నోముల నర్సింహయ్య : సార్, మీరు చెప్పిన దానికి ప్రభుత్వం మాత్రం రియాక్ట్ కావడం లేదు,ఆనర్ చేయడం లేదు. ఇక్కడేమో మీరు చెప్పింది మేము ఆనర్ చేయాలి .

MR. SPEAKER: There is no need for reaction. There is no ambiguity. I have come to your rescue. I have made things so much simple. Kindly cooperate. I request these three Members to go back and resume their seats. Let the House be in order.

` శ్రీ నోముల నర్సింహయ్య : స్పీకర్ సార్, సిఎం గారిని ఒక మాట చెప్పమనండి, పొన్నాల లక్ష్మయ్యగారు మాత్రం సభ నుంచి బయటకు వెళ్లిపోయారు.

MR. SPEAKER: I am making an appeal. Please cooperate.

DR. G. VIJAYARAMA RAO: You are making appeal to this side only. Why don't you make appeal to other side?

MR. SPEAKER: You discuss the issue in BAC.

డా. జి. విజయరామారావు : చర్చించిన తర్వాత కూడా ఏమీ రిజల్ట్ రావడం లేద సార్.

శ్రీ నోముల నర్సింహయ్య : మీరు ప్రభుత్వానికి ఒక డైరెక్షన్ ఇవ్వండి సార్.

DR. G. VIJAYARAMA RAO: Similar Appeal can be made to other side also. You are continuously appealing only on one side.

MR. SPEAKER: You see, we have already lost 15 minutes.
ఉ. 8.50

శ్రీ నోముల నర్సింహయ్య: హైదరాబాదులో నీళ్లు ఉంటాయి, కాని మెదక్‌లో నీళ్లు ఉండవు.

MR.SPEAKER: Now, I will take-up the Question Hour. Question No. 6814.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## కాలుష్య నియంత్రణ మండలిలో అవకతవకలు

ప్రశ్న నెం.151( 6814)

Sri Devineni Rajasekhar (Kankipadu) - Will the Minister for Forest, Environment, Science & Technology be pleased to state:

a) Whether it is a fact that irregularities are taking place in effluent treatment in th Hospitals Wing of Pollution Control Board; and
b) Whether it is also a fact that rules and regulations have not been followed in sanctioning of the hospital waste treatment plants?

**MINISTER FOR FOREST (SRI S.VIJAYARAMA RAJU)**

a) No Sir,
b) No Sir.

శ్రీ దేవినేని రాజశేఖర్: అధ్యక్షా, మొత్తం కార్పోరేషన్ ఏరియాలలోని హాస్పిటల్స్ వ్యర్థ పదార్థాలను చాలామంది తిరిగి వాటిని వాడడం వల్ల ఎక్కువ మంది రోగాలబారిన పడుతున్నారు. అటువంటి వ్యర్థ పదార్థాలను నిర్వీర్యం చేసే పరిశ్రమలను మేము పెడతామని కొంతమంది అప్లై చేస్తే పర్మిషన్ ఇవ్వని మాట వాస్తవమేనా? ఇంతకుముందు కొంతమంది మహిళలు ఈ పరిశ్రమలు పెడతామని అప్లై చేసినా, రియాక్షన్ లేకుండా నాలుగు సంవత్సరాలైనా ఆన్సర్ ఇవ్వని మాట వాస్తవమేనా? లోకాయుక్త మీకు నోటీసు ఇచ్చిందా? పిసిబిలో పెట్టిన తరువాత దానిని యాక్సెప్ట్ చేయకపోవడం నిజమా, కాదా? ఈ కార్పోరేషన్సులో ఈ

పరిశ్రమలు స్థాపిస్తే వ్యర్థ పదార్థాలు అన్నీ సెపరేట్ చేసి వాటిని నిర్మూలించడానికి అవకాశం కలుగుతుంది. కార్పోరేషన్ ఏరియాలలో అటువంటి పరిశ్రమలకు అనుమతి ఇస్తారా?

శ్రీ ఎస్. విజయరామరాజుః అధ్యక్షా, మిత్రులు రాజశేఖర్ గారు కాలుష్య నియంత్రణ మండలికి సంబంధించి హాస్పిటల్‌లో జరిగే అవకతవకల గురించి చెప్పారు. కాలుష్య నియంత్రణా మండలి నిబంధనలో 10వేల బెడ్స్ కాని 150 కి.మీ.ల రేడియస్‌లో కాని ట్రీట్‌మెంట్ ఫెసిలిటీ సెంటర్సు ఉంటాయి. అంతకుమించి ఉంటే వేరే అడిషనల్‌గా పెట్టడానికి ఆలోచిస్తాము. ఈ బయోమెట్రికల్ కమిటీలో ధరఖాస్తుదారుని యొక్క యోగ్యతలు వారికి ఉన్న అనుభవాలు దృష్టిలో పెట్టుకొని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రిప్రజంటేటివ్, కార్పోరేషన్ హాస్పిటల్ రిప్రజంటేటివ్, మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్, హెల్త్ డైరెక్టర్, ఎపి వైద్య విధానపరిషత్ కమీషనర్ సభ్యులుగా ఉండి వారిని ఎంపిక చేస్తారు. దానిని ఎపి పొల్యూషన్ బోర్డు కూడా వారికి అనుమతి ఇస్తుంది.

శ్రీ దేవినేని రాజశేఖర్ః అధ్యక్షా, శుద్ధి చేయడం కాదు, నిర్వీర్యం చేయడానికి సంబంధించి. ఈ రాష్ట్రంలో ఆవిధంగా పూర్తిగా నిర్వీర్యం చేసే పరిశ్రమలకు ఎక్కడైనా అవకాశం ఇచ్చారా?

శ్రీ ఎస్. విజయరామరాజుః భస్మీకరణకు ఇన్సిలేటర్ పరికరం ఉంటుంది. ఆసుపత్రులలోని ప్రమాదకర సూక్ష్మ జీవులను అధిక ఉష్ణోగ్రత వద్ద నాశనం చేస్తారు. ఆటోక్లేవ్ అనేది నీటి ఆవిరిని ఉపయోగించి వ్యర్థాలను 121 ా ఇ వద్ద మరిగించి క్రిములను సంహరించడం జరుగుతుంది. ష్రెంగ్త్ అనేది ప్లాస్టిక్ వ్యర్థాలను చిన్న చిన్న ముక్కలుగా కత్తిరించడం వల్ల మరల దానిని ఉపయోగించకుండా అరికడుతుంది.

శ్రీ దేవినేని రాజశేఖర్ః మీ ద్వారా రాష్ట్రంలో ఇటువంటి పరిశ్రమలకు ఎవరికైనా, ఎక్కడైనా పర్మిషన్సు ఇచ్చారా? ఆ వివరాలు మీ దగ్గర ఉన్నాయా?

శ్రీ చాడా వెంకటరెడ్డిః అధ్యక్షా, కాలుష్య నియంత్రణకు సంబంధించి ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం దీనికి పకడ్బందీగా వ్యూహం చేపట్టాలి. హైదరాబాదు సిటీలో చాలా అధ్వాన్నంగా ఉంది. సెమీ ర్యాంక్ అని రెండు ఎకరాలలో కీసరగుట్టలో అనుమతి ఇచ్చారు. అక్కడ దమ్మాయిగూడెం కాలనీ వచ్చింది. అక్కడ డెస్ట్రాయ్ చేయడానికి కూడా కనీసం 6 కి. మీ. దూరమైనా ఉండాలి. అలా లేకుండా హాస్పిటల్ వేస్ట్ డెస్ట్రాయ్ చేయడానికి జాగ్రత్తలు తీసుకోవడంలో విఫలం అవుతున్నారు. రంగారెడ్డి, హైదరాబాదు, మెదక్, మహబూబ్‌నగర్‌ల వాళ్లు అక్కడే డెస్ట్రాయ్ చేస్తారు. కింగ్‌కోటి, మలక్‌పేట, నాంపల్లి హాస్పిటల్స్ నుండి వచ్చే వేస్ట్ మెటీరియల్ అంతా తీసుకువెళ్లి అక్కడే డెస్ట్రాయ్ చేయడానికి ప్రయత్నిస్తున్నారు. సరిగా డెస్ట్రాయ్ చేయకపోవడం వల్ల దానిలోని క్రిములు బయటకు వచ్చి వ్యాధులు ప్రబలుతున్నాయి. డెస్ట్రాయ్ చేసిన తరువాత జాగ్రత్తలు తీసుకోవడానికి సైంటిఫిక్‌గా అధ్యయనం చేసిన పరిస్థితి ఉంది. వీటి గురించి ఇంకా లోతుగా విశ్లేషించడానికి పరిశోధనలు జరగాలి. చాల జిల్లాల్లో ఇది అమలుకావడం లేదు. దాని వల్ల చాలా వ్యాధులు ప్రబలుతున్నాయి. సిమెంట్ పట్టీలను ఎక్కడ పడితే అక్కడ పడవేయడం వల్ల అనారోగ్యాలు వస్తున్నాయి. దానికి మంత్రిగారి నుండి సరైన సమాధానం రావాలి.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, హైకోర్టు కూడా టాస్క్‌ఫోర్స్ కమిటీని వేయాలని చెప్పింది. మంత్రిగారి నోటీసులో ఉందా? సుప్రీంకోర్టు అవే ఆదేశాలు ఇచ్చారు. వాటిని మీరు బేఖాతరు చేశారని వచ్చింది. మీరు నీతిమయమైన అధికారులను అవినీతిమయంతో పొల్యూషన్ వైపు పోకుండా చేస్తున్నారు. గాలి విషం, నీరు విషం . మంత్రిగారికి ఎస్టాబ్లిష్‌మెంట్ లేదు. ఈ రకమైన టాస్క్‌ఫోర్స్ వారిని సుప్రీంకోర్టు, హైకోర్టు చెప్పినట్లుగా మెదక్ జిల్లాకు సంబంధించి ఇతరత్రా కాలుష్యానికి సంబంధించి ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉన్నారా? లేరా? ఉంటే ఎప్పటిలోగా చేస్తారు?

ఉ.9.00

శ్రీ యస్. విజయరామరాజు : అధ్యక్షా, గౌరవ సభ్యులు దేవినేని రాజశేఖర్ గారు అడిగారు. అది లోకాయుక్తకు సంబందించినది. లోకాయుక్తలో వాళ్లు పెట్టింది డిస్మిస్ చేశారు. పెన్‌మిషన్స్‌కి ఎన్నింటికి ఇచ్చారని అడిగారు. ఇప్పుడు పదకొండు ఫెసిలిటేట్ సెంటర్స్‌కు ఇచ్చారు. ఈ పదకొండింటికి హైదరాబాదు, రంగారెడ్డికి సంబంధించి M/s. G.J. Multiclave, M/s. Ramdev Environmental Management Pvt. Ltd., M/s. AWM Consulting Ltd., Chittoor and Nellore, M/s. EVV Technologies, East Godavari, M/s. Safe Environ, Guntur, Krishna and Prakasham, M/s. Marid Eco Industries Pvt. Ltd., Visakhapatnam, Srikakulam and Vijayanagaram, M/s. Kakatiya Mediclean Services, Warangal and Karimnagar, M/s. Medico Enviro Services, Ananthapur and Kadapa, M/s. AWM Constulting, Khammam, M/s. Medical Waste Solutions, Kurnool and M/s. VVC Medical Systems, West Godavari District మేము ఆథరైజ్డ్‌గా ఇవ్వడం జరిగింది.

MR. SPEAKER : Are they complying with the rules and regulations?

శ్రీ యస్. విజయరామరాజు : అసలు ఇది వరకు 46 శాతం మాత్రమే ...... హాస్పిటల్స్...... వచ్చాయి. దానిని పీరియాడికల్‌గా టేకప్ చేస్తున్నాము. వారు వెళ్లి కంప్లీట్‌గా అక్కడ వున్నటువంటి బయోవేస్ట్, మెడికల్స్‌ని వారు ప్రాపర్‌గా ఇచ్చేస్తున్నారు. వెంకట రెడ్డి గారు మాట్లాడుతూ ఆరు, ఏడు కిలోమీటర్స్ అని అడిగారు. According to Central Pollution Control Board ప్రకారం 1 కిలో మీటరు సరిపోతుందని చెప్పారు. వారు చెప్పిన విషయాన్ని తేలికగా కొట్టిపారెయ్యలేము. Immediately I will depute the officials concerned to take stock of the situation. తరువాత గౌరవనీయులు నర్సింహయ్య గారు అడిగారు. అది Task Forceకి సంబంధించినది. Task Force is there. This is only Bio-medical claimకి సంబందించినది. పూర్తి వివరాలకు వారు వేరే ప్రశ్న వేస్తే బాగుంటుంది.

## గిరిజనుల కోసం అభివృద్ధి పనులు

ప్రశ్న నెం.152(6811)

శ్రీ కొమిరెడ్డి రాములు (మెట్‌పల్లి) – గౌరవనీయులైన సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) రాష్ట్రంలోని గిరిజనాభివృద్ధి కోసం 2006-07 సంవత్సరానికి బడ్జెటులో రూ.656 కోట్లను కేటాయించిన విషయం వాస్తవమేనా?

(ఆ) అయితే, ఆ వివరాలేమిటి?

**సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి ( శ్రీ డి.యస్. రెడ్యానాయక్):**

(అ) అవునండీ.
(ఆ) వివరాలు ఈ క్రింది విధంగా వున్నాయి.

రూపాయలు కోట్లలో

| | | |
|---|---|---|
| 1. ప్రణాళికేతర | | 146.61 |
| 2. ప్రణాళిక | | 509.60 |
| | మొత్తం | 656.21 |

శ్రీ కొమిరెడ్డి రాములు : అధ్యక్షా, దయచేసి మంత్రిగారు దీనిని అర్థం చేసుకొని, ఆలోచించి, పని అయ్యేటట్లు చూడడానికి ఈ క్వొశ్చన్ వేయబడింది. ఇంత ఎక్కువ ఎలోకేషన్ ఇచ్చినందుకు మొట్టమొదట నేను ముఖ్యమంత్రి గారిని, మంత్రి గారిని అభినందిస్తున్నాను. రెండవదేమిటంటే Integrated Hostel Complex అని ఒకటి తీసుకువచ్చారు. ఈ ఇంటిగ్రేటెడ్ హాస్టల్ కాంప్లెక్స్‌లో యస్‌సి., యస్‌టి., బిసి., లకు కలిపి ఒక నాలుగు వందల మంది స్టూడెంట్స్‌తో హాస్టల్ కాంప్లెక్స్‌ను పెడతాని అన్నారు. దయచేసి ఈ హాస్టల్‌ను మెట్‌పల్లిలో పెట్టమని అడుగుతున్నాను. లంబాడీ తండాలకు ప్లెయిన్ ఏరియాలలో రోడ్లుగాని, డ్రింకింగ్ వాటర్ గాని, స్కూల్స్ గాని లేవు. దయచేసి ఈ లంబాడీ తండాలను కవర్ చేసేందుకు ఒక ఎస్యూరెన్స్ ఇవ్వమని, వాటి మీద వర్కువుట్ చేయమని చెబుతున్నాను. మూడవది ఈ ట్రైబల్స్‌కి ప్రొఫెషనల్ కాలేజీలలో అడ్మిషన్స్ ఇస్తున్నారు. రిజర్వేషన్స్ వున్నాయి. కాని అవి సరిగా అమలు కావడం లేదు. దానికి ఒక ఉదాహరణ చెబుతున్నాను. మమతా మెడికల్ కాలేజీ ఖమ్మంలో వుంది. దానిలో మా నియోజకవర్గపు అమ్మాయి ఎంట్రన్స్ రాస్తే, కవిత అనే అమ్మాయికి సీటు వచ్చింది. సీటు వచ్చిన తరువాత ఆ అమ్మాయి మూడు లక్షల రూపాయలు కట్టలేకపోయింది. గవర్నమెంటు తరువాత ఇస్తారు, కాని మొట్టమొదట ఆమె కట్టవలసిన అవసరమున్నది. ఆమె పేమెంట్ చేయలేదు. చేయకపోయినట్లయితే ఆ సీటు ఇమ్మీడియట్‌గా రెండవ స్టూడెంట్‌కి వెళ్లిపోవలసి వుంది. రాజేశ్వరి అనే ఆమె మెరిట్‌లో రెండవదిగా వుంది. ఆమె కడతానన్న తరువాత ఆమెకు కౌన్సిలింగ్‌లో వచ్చింది. అందువలన ఆ సీటును తీసుకువెళ్లి జనరల్ క్యాటగిరీలో ఇచ్చారు. ఎకడమిక్ ఇయర్ ఇంకా నడుస్తుంది కనుక దయచేసి ఆ సీటును రాజేశ్వరికి ఇప్పించగలరు. ఆమె మెరిట్‌లో వుంది, కౌన్సిల్‌లో వచ్చింది. ఈ విషయంపై రెండు, మూడు రోజులలో ఒక డెసిషన్ తీసుకొని, ఏర్పాటు చేస్తారని మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ కె. అచ్చన్నాయుడు(హరిశ్చంద్రాపురం) : మంత్రిగారి సమాధానంలో 2006-07 సంవత్సరానికి 656 కోట్ల రూపాయలను గిరిజనుల అభివృద్ధి క్రింద కేటాయించారని చెప్పారు. ఇది కేవలం పేపర్ల మీద తప్ప, ఎక్కడా కూడా విడుదల కాని పరిస్థితి వుందని నేను మంత్రిగారిని అడుగుతున్నాను. ఈ రాష్ట్రంలో గిరిజనుల యొక్క అభివృద్ధి మనం ఏర్పాటు చేసుకున్నటువంటి ఐటిడిఏ.,ల నుంచే సమగ్రంగా అభివృద్ధి చేయవలసిన

అవసరమున్నది. నేను మంత్రిగారిని అడుగుతున్నాను. ఈ రాష్ట్రంలో వున్న ఐటిడిఏ.,లు అన్నీ కూడా ఉత్సవ విగ్రహాలుగా వున్నాయి. మేము ఐటిడిఏ., సమావేశములకు వెళ్లి ఏది అడిగినా సరే, ఎమర్జెన్సీగా ఒక రహదారి కోల్పోయారు, రహదారిలో రాకపోకలు అన్నీ ఆగిపోయాయని అంటే, రాకపోకల కొరకు వేల రూపాయలు మంజూరు చేయండని అంటే పి.ఓ.,లు మాకు ఒక్క పైసా నిధులు లేవు, మేము ఏమీ చేయలేనటువంటి పరిస్థితి వుందని చెప్పి పి.ఓ.,లు చేతులెత్తేసినటువంటి పరిస్థితి వుంది. మీరు కేటాయించినటువంటి 656 కోట్ల రూపాయలను ఎక్కడ మీరు ఖర్చు పెట్టారని మంత్రిగారిని స్పష్టంగా అడుగుతున్నాను. 656 కోట్ల రూపాయలలో ఏ ఐటిడిఏ.,కి ఎంత నిధులు, ఏ పద్దు క్రింద విడుదల చేశారో స్పష్టంగా చెప్పమని మంత్రిగారిని అడుగుతున్నాను. గిరిజనులకు ఒక్క పైసా కూడా రిలీజ్ అవడం లేదు. పత్రికలలో పెడుతున్నారు. వారికి ఉపాధి లేదు. నిరుద్యోగులు చాలా మంది వున్నారు. వారు ఉపాధి కొరకు దరఖాస్తు చేసుకుంటే బ్యాంక్ మీద ఆధారపడుతున్నాము తప్ప ప్రభుత్వం నుండి డైరెక్ట్‌గా ఒక్క పైసా కూడా ఇచ్చినటువంటి పరిస్థితి లేదు. దయ ఉంచి మంత్రిగారు పేపర్లలలో పెట్టడం కాకుండా రియల్‌గా మీరు ఏ ఐటిడిఏ.,కి ఎంత ఇచ్చారు, ఇంతవరకూ ఏ పద్దుల క్రింద ఎంత వరకూ ఖర్చు పెట్టారో చెప్పాలి.

శ్రీ ఎ. గోవింద నాయక్ (ఖానాపూర్) : హానరబుల్ స్పీకర్ సర్, మేము ఎంతో ఎక్స్‌పెక్ట్ చేశాము. ఆయన స్వయానా గిరిజన మంత్రి. ఎంత కేటాయించారు? ఏమి చేశారు? ప్లాన్, నాన్-ప్లాన్ అని చెప్పారు. ఎందుకడిగానంటే ఈ క్వొశ్చన్‌ను, ఫండ్స్ అన్నీ కూడా డైవర్షన్ చేస్తున్నారు, ఖర్చు కావడం లేదు. జీవోయంయస్ నెం.17 ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఇష్యూ అయింది. ఇందులో ఈ జీవో ఏమి చెబుతున్నదంటే యస్‌సిలకు 15 శాతం, యస్‌టిలకు 6 శాతం టియస్‌పి., ఫండ్స్‌ను కంపల్సరీగా, విధిగా అన్ని డిపార్టుమెంట్స్ ఐటిడిఏ.,కు జమ చేయాలి అని వుంది. ప్రభుత్వం దీనిని ఖచ్చితంగా పాటిస్తే వెయ్యి కోట్ల రూపాయలు, మీరు ఇచ్చే బడ్జెట్ కంటే ఈ జీవో ప్రకారంగా వెయ్యి కోట్ల రూపాయలు అందుతాయి. ప్రభుత్వం దీనిని పరిశీలించి చేయడం లేదు.

ఉ.9.10

శ్రీ డి.యస్. రెడ్యా నాయక్ : అధ్యక్షా, గౌరవనీయులు రాములు గారు Integrated Hostel Complexను మెట్‌పల్లిలో కావాలని అడిగారు. గౌరవ ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి గారు ఈ హాస్టల్స్‌లో మార్పులు తీసుకురావాలి, కులాలకు అతీతంగా హాస్టల్స్‌ను ఏర్పాటు చెయ్యాలి, యస్‌సి.,లకు సపరేట్‌గా యస్‌సి., హాస్టల్స్, బిసి.,లకు సపరేట్‌గా బిసి., హాస్టల్స్, గిరిజనులకు సపరేట్‌గా గిరిజనుల హాస్టల్స్ వుండకూడదు, వీరందరికీ కలిపి ఒక కొత్త కాన్సెప్ట్‌తో ఇంటిగ్రేటెడ్ కాంప్లెక్స్ హాస్టల్‌ను ఏర్పాటు చేయాలనే నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఒక్కొక్క ఇంటిగ్రేటెడ్ హాస్టల్ కాంప్లెక్స్‌లో 400 మంది యస్‌సి.,యస్‌టి., బిసి., పిల్లలు వుండేవిధంగా, వారందరికీ మంచి భవన సదుపాయం వుండే విధంగా ఏర్పాటు చేయాలని, వారు పడుకోడానికి మంచాలు ఏర్పాటు చేయాలని, అవసరమైతే మంచి ట్యూటర్స్‌ను పెట్టాలని, డ్రింకింగ్ వాటర్‌ను ఏర్పాటు చేయాలని, ఈ విధంగా పెట్టి, ఏ విధంగా అయితే రెసిడెన్షియల్ స్కూల్స్‌లో విద్య బాగా జరుగుతుందో అదే మాదిరిగా హాస్టల్స్‌లో కూడా జరగాలనే ఉద్దేశ్యముతో, మంచి కాన్సెప్ట్‌తో ఇంటిగ్రేటెడ్ హాస్టల్ కాంప్లెక్స్ ఏర్పాటు నిర్ణయం తీసుకోవడం జరిగింది. ప్రభుత్వం నిర్ణయం తీసుకొని 2006-07లో 120 ఇంటిగ్రేటెడ్ హాస్టల్ కాంప్లెక్స్‌లను మంజూరు చేయడం జరిగింది. ఒక్కొక్క హాస్టల్‌కి 1 కోటి 50 లక్షల రూపాయలను హడ్కో ద్వారా తీసుకువచ్చి 180 ఇంటిగ్రేటెడ్ హాస్టల్ కాంప్లెక్స్‌ను మంజూరు చేయడం జరిగింది. ఈ నెల లోపలనే టెండర్స్‌ను పిలవడానికి మేము ప్రయత్నం చేస్తున్నాము. అయితే నా దగ్గర ఇన్‌ఫర్‌మేషన్ లేదు గాని

ఈ సంవత్సరము 120 ఇంటిగ్రేటెడ్ హాస్టల్ కాంప్లెక్స్‌లకు మంజూరు చేశాము. అదే విధంగా 2007-08లో 240 ఇంటిగ్రేటెడ్ హాస్టల్ కాంప్లెక్స్‌లను ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. దానికి కావలసినటువంటి ప్రాసెస్ నడుస్తుంది. అందుకోసం నేను రాములు గారికి ప్రత్యేకంగా మనవి చేస్తున్నాను. తప్పకుండా 2007-08లో మెట్‌పల్లిలో ఇంటిగ్రేటెడ్ హాస్టల్ కాంప్లెక్స్‌ను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేస్తున్నాను. రాములు గారికి ఒక్కరికే కాదు, ప్రతి నియోజక వర్గములో కూడా ఒక ఇంటిగ్రేటెడ్ హాస్టల్‌ను ఇచ్చే విధంగా 2007-08లో తప్పనిసరిగా ఇస్తామని చెప్పి గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. అదే విధంగా ప్లెయిన్ ఏరియాలలో వుండే ట్రైబ్స్, హామ్‌లెట్స్‌కి, వారి గూడేలకు, తండాలకు రోడ్లు లేవనే విషయం చాలా మంది సభ్యులు గతంలో కూడా చెప్పారు. వాటికి కూడా వచ్చే సంవత్సరము ప్లెయిన్ ఏరియాలలో వుండే తండాలకు సంబంధించి ప్రత్యేకంగా వివిధ జిల్లాల నుండి ఇన్‌ఫర్‌మేషన్‌ను తెప్పించుకొని నాబార్డ్‌కు ప్రపోజ్ చేయాలనే ఒక ఆలోచన కూడా వుంది. దానిలో తప్పనిసరిగా రాములుగారి ఏరియాలో ఏదైనా ఒక పెద్ద తండా వుంటే, బాగా డిస్టెన్స్ వున్నవి తీసుకొని ఇవ్వడానికి ప్రయత్నం చేస్తున్నానని చెప్పి వారికి తెలియజేస్తున్నాను. మూడవది మమతా మెడికల్ కాలేజీ గురించి అడిగారు. పర్టిక్యులర్‌గా అది రాసివ్వండి, నేను తప్పనిసరిగా మెడికల్ అండ్ హెల్త్ సెక్రటరీ గారితో మాట్లాడి, అవసరమయితే పిలిపించి ఈ విధంగా ఏమైనా పొరపాటు జరిగిందా అని పరిశీలించి, అటువంటిది ఏమైనా వుంటే, కరెక్ట్ చేయడానికి ప్రయత్నం చేస్తామని చెప్పి చెబుతున్నాను. అదే విధంగా అచ్చన్నాయుడు గారు చెప్పారు.ఐటిడిఏ.,లకు నిధులు ఏమీ ఇవ్వడం లేదని వారు చెబుతున్నారు. మీరు చెప్పింది వాస్తవం కాదు. ఇప్పటికే ఎనిమిది ఐటిడిఏ.,లకు 151.97 లక్షల రూపాయలను రిలీజ్ చేసి, వారికి ఇవ్వడం జరిగింది. ఇందులో పోస్ట్ మెట్రిక్ స్కేల్ గాని, ప్రీ మెట్రిక్ స్కేల్ గాని, హాస్టల్స్‌కు సంబంధించి గాని, ఇవి కాకుండా వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు ఇవ్వడం జరిగిందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. అదే విధంగా అంకెల గారడీ అని మాత్రమే మీరు చెబుతున్నారు, ఖర్చు చేయడం లేదని అన్నారు. అది కరెక్ట్ కాదు. ఇప్పటికే మేము జనవరి లాస్ట్ వరకు 475 కోట్ల రూపాయలను రిలీజ్ చేయడం జరిగింది. కావలసిన వాటికి అవి ఖర్చు చేయడం జరుగుతుంది. మిగతాది ఈ నెల లోపల రిలీజ్ చేయడానికి తప్పనిసరిగా ప్రయత్నం చేస్తున్నాము. రిలీజ్ చేయడం జరుగుతుందని వారికి తెలియజేస్తున్నాను. గోవింద నాయక్ గారు మాట్లాడుతూ టియస్‌పి., ఫండ్స్ విషయంలో వారి అభిప్రాయం వెలిబుచ్చారు. షార్ట్ నోటీసు క్వొశ్చన్ వుంది, అప్పుడు మీరు అడగండి, నేను వివరాలను తెలియజేస్తాను.

మిస్టర్ స్పీకర్ : రాములు గారి ప్రశ్న వలన మొత్తం శాసనసభ్యులందరికీ ఇంటిగ్రేటెడ్ హాస్టల్స్ ఇస్తామని చెప్పారు. Your question has been very lucky for every one.

## కృష్ణా డెల్టా ప్రాంతమంతటికీ నీటిపారుదల సదుపాయం

ప్రశ్న నెం.153(6913)

శ్రీ ఎస్. ఉదయభాను (జగ్గయ్యపేట) - గౌరవనీయులైన భారీ, మధ్యతరహా సాగు నీటి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) ప్రకాశం, గుంటూరు, కృష్ణా జిల్లాలలో విస్తరించి వున్న ప్రధాన కృష్ణా డెల్టాకు పూర్తిగా సాగునీరు అందించని విషయం వాస్తవమేనా:

(ఆ) అయితే, శాశ్విత ప్రాతిపదికపై పూర్తిగా కృష్ణా డెల్టాకు సాగునీటి సౌకర్యం కల్పించేందుకు ప్రతిపాదించిన చర్యలు ఏమిటి?

(ఇ) కృష్ణా డెల్టా ప్రస్తుత దశను అధ్యయనం చేసేందుకు ఒక నిపుణుల కమిటీని నియమించాలని ప్రభుత్వం ఉద్దేశించిన విషయం కూడా వాస్తవమేనా?

**భారీ, మధ్యతరహా,సాగునీటి శాఖ మంత్రి గారు ( శ్రీ పొన్నాల లక్ష్మయ్య ):**

(అ) లేదండి.

(ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

(ఇ) అవునండి. కృష్ణా డెల్టా, మురుగుపారుదల వ్యవస్థ ప్రస్తుత స్థితిని అధ్యయనం చేసేందుకు 20.11.2006 తేదీ సాగునీరు,ఆయకట్టు ప్రాంతాభివృద్ధి (పిడబ్ల్యు – భారీ సాగునీరు – VII) శాఖ ఆర్‌టి.నెం.784 జి.ఓ. ద్వారా ప్రభుత్వం ఒక నిపుణుల కమిటీని నియమించింది.

శ్రీ యస్. ఉదయభాను : అధ్యక్షా, కృష్ణా డెల్టా వలన కృష్ణా జిల్లా, గుంటూరు జిల్లా, ప్రకాశం జిల్లాలకు నాగార్జున సాగర్ నుండి ప్రతి సంవత్సరమూ చివరి భూములదాకా నీరు అందించలేం. అయితే కృష్ణా డెల్టాకు సరైన డ్రెయినేజీ సౌకర్యాలు, పంట కాలువలు కోసం ఆనాడు నాగార్జునసాగర్ కట్టి 50 సంవత్సరములు పూర్తి అయ్యి, ఆనాడు కట్టిన కాలువలు, డ్రెయినేజీలు ఇప్పటి వరకు కూడా వున్నాయి. అయితే ఈ మధ్య 20 సంవత్సరముల క్రితం చెన్నారెడ్డి ముఖ్యమంత్రిగా వున్న సమయంలో కొన్ని డ్రెయినేజీలు వెడల్పు చేయడం జరిగింది. తరువాత ఈ మధ్య 2006, నవంబరులో కురిసిన భారీ వర్షాల వల్ల డ్రెయినేజీలు సరిగా సరిపోక, పంట కాలువలు కూడా సామర్థ్యం లేక ఏ మాత్రం వర్షాలు అధికంగా కురిసినా, వచ్చే వర్షాల కన్నా 20 శాతం వర్షం అధికంగా కురిసింది. పంట కాలువ వెడల్పు సరిపోక అక్కడ వున్న పంటలన్నీ కూడా, అక్కడున్న ప్రాంతం అంతా కూడా అతలాకుతలం కావడం, తుపాను వల్ల ఎంతో భారీ నష్టం జరిగి ఎంతో అపారమైన పంట నష్టం, ప్రాణ నష్టం జరుగుతుంది. దీనిని, ఈ కృష్ణా డెల్టా ప్రాంతాన్ని ఆధునీకరించడం కోసం ఒక నిపుణుల కమిటీని వేస్తామని ముఖ్యమంత్రి గారు తెలియజేశారు. మొన్న నవంబరులొ కురిసిన భారీ వర్షాల వల్ల కొన్ని వేల కోట్ల రూపాయల పంటనష్టం జరిగిన విషయం మనందరికీ తెలుసు. ప్రతి రెండు, మూడు సంవత్సరములకు ఒకసారి డెల్టా ప్రాంతము అంతా అధ్వాన్నమై డ్రెయినేజీ సౌకర్యాలు సరిగా లేవు. డ్రెయినేజీ కాలువల పొడవు ఎంత వుండాలంటే పంట కాలువల కన్నా డ్రెయినేజీ కాలువల పొడువు ఎక్కువగా వుంది. పంట కాలువ 1500 కిలోమీటర్లు వుంటే డ్రెయినేజీ కాలువ 3000 కిలోమీటర్ల పొడవుంది. దానిని సమర్థంగా నడిపించాలి. తిరిగి దీనికి మోడ్రనైజేషన్ చేయాలంటే నిపుణుల కమిటీని ఎప్పుడు వేస్తారని మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను. 2,250 కోట్ల రూపాయల అమౌంట్‌తో వేస్తామని చెప్పారు. అయితే 2007, నవంబరు నాటికి దీని పనులు ప్రారంభిస్తామని చెప్పారు. డెల్టా ఆధునీకరణ పనులు 2010కల్లా పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి గారు తెలియజేశారు. డెల్టా ఆధునీకరణ పనులలో డ్రెయిన్ ఎంత వెడల్పు చేయాలి, ఏ డ్రెయిన్‌ను కృష్ణా నదిలో కలపాలి, దేనిని సముద్రంలో కలిపే విధంగా రూపొందించాలి. ఎంత సామర్థ్యముతో నిర్మించాలి? బకింగ్‌హాం కాలువ పునరుద్ధరణ కోసం కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు తీసుకురావలసిన అవసరముంది. దీనికి మెయిన్ కెనాల్స్ గాని, బ్రాంచ్ కెనాల్స్ గాని, డిస్ట్రిబ్యూట్ కెనాల్స్ గాని లైనింగ్ పనులు కూడా జరిపించాలి. బుడమేరు పనులు త్వరితగతిన జరిపించాలి. బుడమేరు డెల్టా ప్రాంతం అంతా

మునిగిపోయే ప్రమాదం వుంది. కాబట్టి బుడమేరు పనులు, అదే విధంగా కృష్ణా నది కరకట్ట పనులు కూడా త్వరితగతిన జరిపించాలి. వీటన్నింటికీ కలిపి సుమారు మూడు వేల రూపాయలతో పనులు చేస్తామని చెప్పి ఇరిగేషన్ మంత్రిగారు తెలియజేశారు. ఈ పనులు ఎప్పటిలోగా పూర్తి చేస్తారని, నిపుణుల కమిటీ ఎప్పుడు వేస్తారు, ఈ పనులు ఎప్పటిలోగా మొదలుపెడతారనేది మీ ద్వారా మంత్రిగారిని నేను కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, డెల్టా ఆధునికీకరణ కోసం గతంలో ఎప్పుడో Technical Advisory Committee for Central Commission 1996లోనే చేయమని కోరింది. అయినప్పటికీ ఇది అంతా ఇప్పటికీ పెండింగ్‌లో వుంది. గౌరవ ముఖ్యమంత్రి గారు ఈ సంవత్సరము చేపట్టాలనే ఉద్దేశ్యముతో ఈ ఆధునికీకరణ కోసం పూర్తి స్థాయి ప్రాజెక్టు రిపోర్టు కోసం ఆదేశించడం, ఎస్కీ సంస్థకి ఈ ప్రాజెక్టు రిపోర్టు తయారుచేసే బాధ్యతలు అప్పగించడం జరిగింది. గత డిశెంబరు చివరి నాటికి ఈ ప్రాజెక్టు రిపోర్టు సబ్‌మిట్ చేయడం, JBIC వారికి అందజేయడం, సుమారు 1500 కోట్ల రూపాయల ఆర్థిక సహాయంతో ఈ కార్యక్రమం చేపట్టడానికి ప్రభుత్వం సిద్ధంగా వుందని అనడానికి ఈ చర్యలు నిదర్శనం. అదే విధంగా గత సంవత్సరం 2006లో కురిసిన అధిక వర్షాల వల్ల అత్యంత పెద్ద స్థాయిలో వర్షాలు కురవడం వల్ల, గతంలో వున్న ఈ సిస్టం ఏదైతే వుందో, 375 మిల్లీమీటర్ల వర్షపాతానికి మూడు రోజులలో ఇంత పెద్ద వర్షపాతం వచ్చినట్లయితే, తట్టుకొనే విధంగా నిర్మించబడిన ఈ వ్యవస్థను గత సంవత్సరము సుమారు 950 మిల్లీమీటర్ల కంటే అదనంగా మూడు రోజులలో వచ్చిన వర్షాల వల్ల కలిగిన ఇబ్బందులను గుర్తించడానికి, గుర్తించిన తరువాత నివారణ చేయడానికి ఈ చర్యలు చేపట్టే విధంగా గౌరవ ముఖ్యమంత్రి గారు వెంటనే ఒక ఎక్స్‌పర్ట్ కమిటీని అధ్యయనం కొరకు నియమించారు. ఈ ఎక్స్‌పర్ట్ కమిటీని గత నవంబరు 20వ తేదీన ఏర్పాటు చేయడం జరిగింది. దీని యొక్క ముఖ్యమైన ఉద్దేశ్యాలు వున్నాయి.

1. To study the existing delta system and to how it is responding to the severe cyclonic storms and floods which occurred in the recent past and to come up with the suggestions for permanent solutions and to suggest modernization systems.
2. To study the innovative ideas proposed by the farmers about linking of Budameru and other drains in Krishna river wherever feasible.
3. To explore and identify the need for more straight cut drains in Prakasam district.

ఈ ఉద్దేశాలతో ఈ కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కమిటీ ఇప్పటికే డిశెంబరు 7, 10న సమావేశాలు ఏర్పాటు చేసుకున్నారు. తరువాత ఈ కమిటీ యొక్క రిపోర్టులు ఏప్రిల్ మాసాంతానికి రావాల్సిందిగా మేము కోరాము. వారి కోరిక మేరకు మొదట మార్చిలో ఇవ్వమని కోరితే సాధ్యం కాదని ఏప్రిల్ వరకూ అన్నారు. ఈ ఏప్రిల్‌లో ఈ కమిటీ రిపోర్టు వచ్చిన తరువాత దీని పూర్తి అధ్యయనంతో, ఈ సంవత్సరము ఒకవైపు కాలువల ఆధునికీకరణతోబాటు డ్రెయిన్స్ యొక్క పరిస్థితులను, అదే విధంగా కాలువల నిర్మాణానికి సంబంధించి పూర్తి విషయాలను ఈ రిపోర్టులు వచ్చిన తరువాత ప్రభుత్వం చెబుతుంది అని మేము ప్రకటిస్తున్నాము.

ఉ.9-20

శ్రీ కరణం బలరామకృష్ణమూర్తి (అద్దంకి): అధ్యక్షా, మంత్రిగారు ఇచ్చిన సమాధానం అధికారులిచ్చిన సమాచారం చదివినట్లుగా ఉంది. ఆ ప్రాంతానికి నీటిపారుదల సౌకర్యం లేని మాట వాస్తవమా? కాదా? అని సభ్యులు దీనిమీద చాలా స్పష్టంగా అడిగారు. మంత్రిగారేమో నీటిపారుదల బ్రహ్మాండంగా జరుగుతుందని

చెబుతున్నారు. కృష్ణా పశ్చిమ డెల్టాకు వచ్చేసరికి నల్లమడ డ్రెయిన్ కింద సుమారు 78 వేల ఎకరాలు సాగులోకి రావలసిఉంది. దీనిలో భాగంగా మేజర్ ఇరిగేషన్ కింద కొన్ని లిఫ్టు ఇరిగేషన్ స్కీమ్స్ కూడా ఉన్నాయి. మంత్రిగారికి ఆ సమాచారముందో లేదో నాకు తెలియదు. కృష్ణా పశ్చిమ డెల్టాలో ఆర్థిక మంత్రి శ్రీ రోశయ్యగారి నియోజకవర్గంలోని తోటవారిపాలెం పంపింగ్ స్కీం కూడా ఉంది అదే విధంగా ఎమిలేరు పంపింగ్ స్కీం కింద మా గ్రామం కూడా ఉంది. ప్రస్తుత పరిస్థితి ఏమంటే ఎమిలేరు పంపింగ్ స్కీం కింద ఒక్క ఎకరంలో కూడా ఈ సంవత్సరం నాట్లు వేయలేదు. నాట్లు వేసిన తరువాత వచ్చిన వరదలలో నాట్లు దెబ్బతినడం జరిగింది. కానీ నీరు బ్రహ్మాండంగా పారుతున్నాయని మంత్రిగారు సమాధానంలో చెబుతున్నారు. అదే విధంగా గత సెప్టెంబర్‌లో వరదలు వచ్చి మురుగు కాలువలన్నీ దెబ్బతిన్నాయి. దాని కారణంగా కెనాల్స్ అన్నీ డిస్టర్బ్ అయిపోయాయి. ఆ కెనాల్‌మీద దాదాపు 220 గండ్లు పడ్డాయి. ఆ వరదల సమయంలో ముఖ్యమంత్రిగారు వచ్చి చూడడం జరిగింది. అప్పుడు ముఖ్యమంత్రిగారు నిధులకు కొరత లేదు, ఆకాశమే హద్దు అన్నారు. ఈరోజు పరిస్థితి చూస్తే చేసిన పనులకు అనగా 2006లో చేసిన పనులకు ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదు. 2005వ సంవత్సరంలో పనులకు చెల్లింపు విషయంలో ముఖ్యమంత్రిగారు, ఆర్థిక మంత్రిగారి దృష్టికి కూడా తీసుకరావడం జరిగింది. నేను కాళ్లు అరిగేలా తిరిగాను. ఒక నెల క్రితం 2005 సంవత్సరంలో చేసిన పనులకు చెల్లింపులు చేయడం జరిగింది.

ప్రకాశం జిల్లాలోని కొమ్మమూరు కెనాలు లిఫ్ట్ ఇరిగేషన్‌కు 7 గంటలే విద్యుత్ సరఫరా చేస్తున్నారు. వాస్తవంగా ఆ లిఫ్ట్ ఇరిగేషన్‌ను పద్దెనిమిది గంటల విద్యుత్ సరఫరా కు తగిన విధంగా మొదట్లో డిజైన్ చేశారు. కానీ ఇప్పుడు ప్రభుత్వం 7 గంటల విద్యుత్ సరఫరా మాత్రమే ఇస్తున్నారు. దానివలన లిఫ్ట్స్ డిఫంక్ట్ అయిపోయినందువలన రైతులు ఆయిల్ ఇంజన్లు పెట్టి, కరెంటు మోటార్లకు జనరేటర్లు పెట్టి నీరు పెట్టుకుంటున్నారు. వరి వేయవలసిన మాగాణి భూముల్లో మెట్ట పంటలు వేస్తున్నారు.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ః వ్యవసాయానికి ఎక్కువ సమయం విద్యుత్ కావాలని అంటున్నారా?

శ్రీ కరణం బలరామకృష్ణమూర్తిః అధ్యక్షా, ఈ స్కీములన్నీ మేజర్ ఇరిగేషన్ శాఖ కిందనే ఉన్నాయి. గత వరదల సమయంలో ముఖ్యమంత్రిగారు ఆ ప్రాంతాన్ని సందర్శించిన తరువాత ఆ స్కీములన్నీ ఏపీఐడీసీకి అప్పగించడం జరిగింది. వారు ఆ స్కీముల మెయింటెనెన్స్‌కు డబ్బులు అడుగుతున్నారు. వారు ఆ విషయమై ప్రభుత్వానికి లేఖలు కూడా రాశారు. కానీ ఈరోజు వరకు ప్రభుత్వం ఏపీఐడీసీకి ఒక్క పైసా కూడా ఇవ్వలేదు.

శ్రీ ఎం.హనుమంతరావు (మంగళగిరి)ః అధ్యక్షా, కృష్ణా డెల్టాను ఆధునీకరించవలసిన అవసరముంది. ప్రతి సంవత్సరం ఒక మోస్తరు వర్షాలు ఎక్కువైనా మురుగునీటి కాలువలు సక్రమంగా లేనందువలన పొంగి పంట పొలాలు నీటమునిగి రైతులు నష్టపోవడం జరుగుతోంది. దానికి తోడు రెండు , మూడు సంవత్సరాల క్రితం వచ్చిన వరదలు వచ్చినప్పుడు రైతాంగం బాగా నష్టపోయారు. కావున కరకట్టలు పటిష్టపరచవలసిన ఇఅవసరముంది. మురుగునీటి కాలువలన్నీ పూర్తిగా పూడిపోయి ఉన్నాయి. పంట కాలువలు కూడా సక్రమంగా లేనటువంటి పరిస్థితి ఉంది. కావున పంట కాలువలు కూడా ఆధునీకరించకపోయినట్లయితే రైతులు చాలా తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఉంది. దీనిగురించి ప్రభుత్వం కమిటీ కూడా వేసినప్పటికీ ఇక

ఎంతమాత్రం ఆలస్యం చేయకుండా త్వరలోనే దీనిమీద చర్యలు తీసుకొనకపోయినట్లయితే రైతాంగం నష్టపోయే పరిస్థితి ఉంది. కాబట్టి వెంటనే చర్యలు తీసుకోవలసిన అవసరమే కాకుండా.........

(అంతరాయం)

అసెంబ్లీ జరుగుతున్న సమయంలోనే కృష్ణా వెస్టర్న్ డెల్టా ప్రాంత శాసనసభ్యులందరిని సమావేశపరచి ఒక నిర్ణయం తీసుకొన్నట్లయితే రైతులందరూ సంతోషిస్తారు. పని కూడా తొందరలో మొదలుపెట్టే అవకాశం ఉంది కాబట్టి దీనిమీద చర్యలు తీసుకోవాలని మంత్రిగారికి మనవి చేస్తున్నాను.

శ్రీ గాదె వెంకటరెడ్డి (బాపట్ల): స్పీకర్ సర్, కృష్ణా పశ్చిమ డెల్టా సుమారు 150 సంవత్సరాల క్రితం కాటన్ దొర గారు క్షామపీడిత ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి గోదావరి డెల్టాను గానీ, కృష్ణా డెల్టాను గానీ ఆయా ప్రాంత సాగునీటి సరఫరాకోసం బ్యారేజ్‌లు కట్టడం జరిగింది. గత సంవత్సరం కృష్ణా డెల్టాకు వరదలు వచ్చినప్పుడు ముఖ్యమంత్రిగారు ఒక ప్రకటన చేశారు. కృష్ణా డెల్టాను, గోదావరి డెల్టాను ఆధునీకరిస్తామని, కాలువలను, డ్రెయిన్‌లను కూడా ఆధునీకరిస్తామని, సక్రమంగా నీరు వచ్చే విధంగా వరదలకు దెబ్బతినకుండా చేసే విధంగా మూడు, నాలుగు వేల కోట్ల రూపాయలతో ఈ పనులు చేయించడం జరుగుతుందని, అందుకోసం కమిటీ వేయడం జరుగుతుందని ముఖ్యమంత్రిగారు ప్రకటన చేశారు. ముఖ్యమంత్రిగారు కమిటీని కూడా వేయడం జరిగింది. ఆ పనులను 2007 డిసెంబర్‌లో మొదలై 2010 చివరకు పూర్తి చేస్తామని వాగ్దానం చేశారు. దీనికి ప్రభుత్వం కట్టుబడి ఉందా? లేక ఆల్టరేషన్ ఏమైనా ఉందా? ఆ కమిటీ నివేదిక ఏ స్థితిలో ఉంది అనే విషయాలు మంత్రిగారు సభ్యులకు తెలియజేస్తే బాగుంటుంది. ఈ విషయమై మంత్రిగారు వెంటనే స్పందించి వెంటనే తగిన చర్య తీసుకోవలసిందిగా మీద్వారా కోరుతున్నాను.

(కాంగ్రెస్ సభ్యులు శ్రీ దేవినేని రాజశేఖర్ ( నెహ్రూ) మాట్లాడడానికి అవకాశమివ్వాలని అడిగారు)

MR.SPEAKER: I will come back to you. డిమాండ్స్‌లో మీరు మాట్లాడే అవకాశం ఉంది. ఒక్క నిమిషం కూర్చోండి. మంత్రిగారిని పూర్తి చేయనివ్వండి.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: అధ్యక్షా, డెల్టా ప్రాంతానికి సంబంధించిన చాలామంది సభ్యులు ప్రశ్నలు అడిగే అవకాశముంది. ఈ సభా సమయంలోపు సభ్యులు స్పెసిఫిక్‌గా అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పే అవకాశముంటుందని సభ్యులు గ్రహించాలని కోరుతున్నాను. ముఖ్యంగా గౌరవ సభ్యులు బలరామకృష్ణమూర్తిగారు కొమ్మమూరు ఆయకట్టుకు అసలే సాగడంలేదని చెప్పారు. నావద్ద ఉన్న సమాచారం మేరకు 1979 నుంచి 2007 వరకు డేటా నావద్ద ఉంది. ఎప్పుడైనా ఏమైనా సమస్య ఉంటే ప్రభుత్వం తప్పనిసరిగా పరిష్కారం చేయడానికి ప్రభుత్వం ముందు ఉంటుందని మనవిచేస్తున్నాను. డేటా చూసినట్లయితే వాటర్ మేనేజ్‌మెంట్ first four highest irrigated years in the last 27 yearsలో నాలుగు సంవత్సరాలు 1982, 2004, 2005, 2006. మిగతా సంవత్సరాలలో పూర్తి ఆయకట్టుకు నీరు అందలేదని గణాంకాలు చెబుతున్నాయి. ఈ మూడు సంవత్సరాలలో నీటి యాజమాన్య పద్ధతులు సరిగా మానిటర్ చేయడంవల్ల సుమారు పదమూడు లక్షల ఎనిమిది వేల ఎకరాల ఆయకట్టుకు కృష్ణా డెల్టాలో ఆక్రమణలకు పోగా నీరిచ్చిన వాస్తవ పరిస్థితి ఇక్కడ రికార్డు అయింది. ఇందులో అనుమానాలకు గానీ, ఆరోపణలకు గానీ ఆస్కారం

లేకుండా ఉంటే బాగుంటుంది. అదే విధంగా లిఫ్ట్ ఇరిగేషన్ విషయంలో పూర్తి స్థాయి రాలేదని సభ్యులన్నారు. కొమ్మమూరు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాంతంలో మొత్తం ఆయకట్టుకు నీరు ఇవ్వడం జరిగింది. కొమ్మమూరు కాలువకు పడిన గండ్లను తాత్కాలికంగా రిపేర్లు చేయించడం జరిగింది. పర్మనెంట్ రిపేర్స్ మాత్రం నీటి విడుదల ఆపిన తరువాత చేస్తామని గౌరవ సభ్యులు హనుమంతరావుగారికి తెలియజేస్తున్నాను. ఇతర సభ్యులందరూ మాట్లాడారు. గౌరవ మిత్రులు వెంకటరెడ్డిగారు నిపుణుల నివేదిక గురించి అడిగారు. నేను నా సమాధానం మొదటలోనే చెప్పాను. ఈ కమిటీని నవంబర్‌లో నియమించడం జరిగింది. ఇప్పటికే రెండు పర్యాయాలు సమావేశం జరపడం జరిగింది. ఈ కమిటీ రిపోర్టు ఏప్రిల్ చివరి వరకు కావాలని మేం కోరాం. వారు కూడా అంగీకరించారు. ఆ నివేదిక వచ్చిన తరువాత గౌరవ సభ్యులందరికి ఈ నివేదిక ఇస్తాం . 2007 లో పనులు ప్రారంభించి 2010లోపు చెప్పిన ప్రకారం పనులు పూర్తి చేస్తాం. ఈ మాట ఇప్పుడే కాదు పనులు పూర్తిచేసే రోజు కూడా అలాగే ఉంటుందని మనవి చేస్తున్నాను.

## ఓడరేవును మచిలీపట్నం నుండి భీమవరానికి మార్చుట

ప్రశ్న నంబరు **154 (7303)**

సర్వశ్రీ **దేవినేని ఉమామహేశ్వరరావు, కె.వెంకటేశ్వరరావు (గుడివాడ), డి.నరేంద్రకుమార్ (పొన్నూరు), వి.నరేందర్ రెడ్డి (మహబూబాబాద్), కె.బలరామకృష్ణమూర్తి** –గౌరవనీయులైన రోడ్లు, భవనాలు, ఓడరేవుల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) పోర్టును మచిలీపట్నంనుంచి భీమవరానికి మార్చాలని ప్రభుత్వం నిర్ణయించిందా?
ఆ) ఈ నిర్ణయం వెనక గోగిలేరు వద్ద కొత్త నిర్మాణాలను చేపట్టాలన్న ఉద్దేశం ఉందా?
ఇ) రాష్ట్రానికి ఇఅదనంగా కొత్త పోర్టులను మంజూరు చేయాలని ప్రభుత్వం ఉద్దేశిస్తున్నదా?

**ఓడరేవుల శాఖ మంత్రి తరపున సహకార మరియు రవాణా శాఖ మంత్రి (శ్రీ కన్నా లక్ష్మీనారాయణ):**

అ) లేదండీ.
ఆ) 26.9.2005 తేదీన వార్తా పత్రికలలో ప్రచురితమైన ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఇంట్రస్ట్‌ననుసరించి, పోర్టు కార్యకలాపాల సాంకేతిక, ఆర్థిక స్వావలంబన అంశాలను దృష్టిలో వుంచుకొని, ప్రాజెక్టుకు మొత్తం ఆర్థిక వనరులను సమకూర్చే డెవలెపర్‌కు అనువైన స్థలాన్ని ఎన్నుకొనే స్వేచ్ఛను ఇవ్వడమయింది.
ఇ) లేదండీ.

ఉ.9.30

శ్రీ దేవినేని ఉమా మహేశ్వరరావు : అధ్యక్షా, మచిలీపట్నం పోర్టును గిలకలదిండిలో నిర్మించాలని 89 రోజులుగా రిలే నిరాహార దీక్షలు బందరు పట్టణంలో జరుగుతున్నాయి. 15వ శతాబ్దంలోనే బ్రిటీష్, డచ్, పోర్చుగీసు దేశస్థులు వర్తక, వాణిజ్య వ్యాపారాల్ని బందరు పోర్టు నుండి సాగించారు. గతంలో రామారావుగారి హయాంలో గాని, చంద్రబాబునాయుడుగారి హయాంలో గాని బందరు పోర్టు డెవలప్‌మెంట్ కోసం కొన్ని కార్యక్రమాలు చేపట్టారు. దాని తర్వాత, మొన్నటి ఎన్నికల ప్రచారంలో సోనియా గాంధీగారు, రాజశేఖర్‌రెడ్డిగారు కూడా కృష్ణా జిల్లా పర్యటన సందర్భంగా మచిలీపట్నం పోర్టును గిలకలదిండి దగ్గర ఏర్పాటు చేస్తామని స్పష్టంగా వాగ్దానం ఇవ్వడమయింది. కాని ఈ రోజు జారీ చేసిన Letter of Intent లో గోగిలేరు వద్ద

పోర్టు నిర్మాణం చేయాలని చెప్పిన మాట వాస్తవమా కాదా? మంత్రిగారు చెప్పాలి. ఆ Letter of Intent లో ఎంత మంది బిడ్డర్స్ పోటీపడ్డారు? ఎంత మంది షార్ట్‌లిస్టు అయ్యారు? వాళ్లల్లో ఎంత మంది ఫైనల్‌గా బిడ్ అప్లయ్ చేశారు? అదే విధంగా ప్రభుత్వం, Letter of Intent ఎవరికి ఇచ్చింది? ఆ Letter of Intent ఇచ్చేటప్పుడు, Request for Proposal లో ప్రభుత్వం ఇచ్చిన concessions ఏమిటి? ఎందుకంటే, జిల్లాకు చెందిన ఒక శాసనసభ్యుడిగా ఆ Letter of Intent కాపీ ఇవ్వమని Right to Information Act కింద

జనవరి 28వ తేదీన రూ. 8140 లు ప్రభుత్వానికి డబ్బులు చెల్లిస్తే, ఇప్పటి వరకు నాకు ఇవ్వలేదు. బందరు,కాకినాడ, హైదరాబాదుల్లో ఉన్న ఆర్ అండ్ బి డిపార్టుమెంట్ వాళ్లు నాకు ఇవ్వలేదు. ఛీఫ్ సెక్రటరీగారు చాలా స్పష్టంగా సంబంధిత శాసనసభ్యుడికి నోట్ ఫైల్ ఇవ్వమని చెప్పడం జరిగింది. అయినప్పటికీ నిన్న మళ్లీ ఆర్ అండ్ బి డిపార్టుమెంట్ వాళ్లు పర్మిషన్ కోసం ముఖ్యమంత్రిగారి కార్యాలయానికి నోట్ ఫైల్‌ను పంపించారు. బందరులో గిలకలదిండి దగ్గర నిర్మాణం జరగాలని అక్కడి ప్రజల ఆకాంక్ష. దాని గురించి బందరులో పెద్ద ఎత్తున బంద్ కూడా జరిగింది. అన్ని వర్గాలు, అన్ని కులాలు, అన్ని మతాలు, అన్ని పార్టీల వాళ్లు ఈ ఉద్యమానికి మద్ధతు ఇస్తున్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన వాళ్లు కూడా 56వ రోజు నుండి ధర్నాలో కూర్చొన్నారు. నేను ఒకటే అడుగుతున్నాను. గిలకలదిండి దగ్గర మచిలీపట్నం పోర్టును ఎప్పుడు ఫైనలైజ్ చేస్తారు? ఎప్పటిలోగా పనులు మొదలుపెడతారో చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కన్నా లక్ష్మి నారాయణ : 2000వ సం.లో అప్పటి ప్రభుత్వం ఈ రాష్ట్రంలో డీప్ వాటర్ పోర్టుల్ని ప్రయివేట్ సెక్టార్‌లో తీసుకోవాలని ఒక నిర్ణయం తీసుకుని రైట్స్ కంపెనీకి ఫీజిబిలిటీ సర్వే చేయమని అప్పజెప్పడం జరిగింది. అందులో మచిలీపట్నం పోర్టు గురించి కూడా చెప్పడం జరిగింది. మచిలీపట్నంలో కనుక డీప్ వాటర్ పోర్టు పెడితే, కాస్ట్ ఎక్కువ అవుతుంది, వయబిలిటీ ఉండదు, అందుకని దానికి 33 కి.మీ. దూరంలో గోగిలేరు వద్ద అయితే దగ్గర దగ్గర రూ.200 కోట్లు కాస్ట్ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ కింద తక్కువ అవుతుందని 2001, సెప్టెంబరులో రైట్స్ కంపెనీ ప్రభుత్వానికి ఒక నివేదిక సమర్పించింది. అప్పుడు ఏమనుకున్నారో, ఏమో నాకైతే తెలియదు, వాళ్ల నాయకుడే సమాధానం చెప్పాలి. అప్పుడు ఉన్న పరిస్థితుల్లో మచిలీపట్నం పోర్టు వయబుల్ కాదు. కాని ఇప్పుడు గౌ.సభ్యులు మాట్లాడుతూ రామారావుగారు, చంద్రబాబునాయుడుగారు దాని గురించి కొన్ని కార్యక్రమాలు చేశారని చెప్పారు. కాని అప్పుడు మచిలీపట్నం ప్రపోజల్‌ను పక్కన పెట్టి , కాకినాడ, కృష్ణపట్నం, వడ్డేరు, గంగవరం పోర్టుల్ని మొదట టేకప్ చేయాలని అప్పటి ముఖ్యమంత్రి, ఇప్పుడు ప్రతిపక్ష నాయకుడుగా ఉన్న చంద్రబాబునాయుడే ఆ రోజున నిర్ణయం తీసుకున్నారు.....

(తెలుగుదేశం పార్టీ నుండి అంతరాయం)

కాదని చెప్పమనండి. వాళ్ల నాయకుడు అక్కడే ఉన్నారు. ..

(అంతరాయం)

అధ్యక్షా, ఆయన వేసిన రైట్స్ కంపెనీ ఇచ్చిన రిపోర్టునే నేను చదువుతాను. మచిలీపట్నంలో అయితే రూ 1110 కోట్లు అవుతుంది నిర్మాణం ఖర్చు కాని, మేయిన్‌టెనెన్స్ ఖర్చు కింద కాని, అదే గోగిలేరులో అయితే రూ. 920 కోట్ల రూ.లు అవుతుందని 2001లో ఆ ప్రభుత్వం వేసిన ఎక్స్‌పర్ట్స్ కంపెనీ రిపోర్టు ఇచ్చింది. అది వాస్తవం. కాదని చెప్పమనండి. 14-9-2004వ తేదీన స్థానిక శాసనసభ్యులు, పార్లమెంట్ సభ్యులు ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డిగారిని కలిసి, మచిలీపట్నం పోర్టు వయబుల్‌గా ఉంటుంది, కాని గోగిలేరులో పెట్టాలని రైట్స్

కంపెనీ ఏ విధంగా రిపోర్టు ఇచ్చిందో మాకు తెలియదు, కాబట్టి మచిలీపట్నంలోనే పోర్టు నిర్మాణం చేయాలని ఇద్దరూ కలిసి ఒక రిప్రజెంటేషన్ ఇచ్చారు. Basing on that representation, సి.ఎం.గారు మళ్లీ వయబిలిటీ స్టడీ చేయమని ఎల్ అండ్ టి కంపెనీ వారికి అప్పజెప్పడమయింది. స్థానికంగా ఆందోళనలు జరుగుతున్న మాట వాస్తవం. మచిలీపట్నంలో డీప్ వాటర్ పోర్టు నిర్మించాలంటే, బ్యాక్‌వాటర్ నుండి దగ్గర దగ్గరగా 9.6 కి.మీ. దూరం వెళ్లాలి, అదే గోగిలేరు అయితే 3.1 కి.మీ. వెళ్లితే సరిపోతుందని రైట్స్ కంపెనీ రిపోర్టు ఇచ్చింది. అయితే తరువాత సర్వే చేసిన ఎల్ అండ్ టి కంపెనీ కూడా రైట్స్ కంపెనీ ఇచ్చిన రిపోర్టునే సమర్థించింది. ఈ రిపోర్టును చూసిన ముఖ్యమంత్రిగారు, మంత్రిగారు స్థానికంగా ఉన్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని, పోనీ in between ఎక్కడైనా ఫీజిబిలిటీ ఉంటుందోమో మరొకసారి చూడమని చెప్పడం జరిగింది. కాబట్టి మచిలీపట్నం దగ్గర ఫీజిబిలిటీ ఉంటుంది అంటే, అక్కడ పెట్టడానికి ప్రభుత్వానికి ఏ మాత్రం వ్యతిరేకం కాదు. డీప్ వాటర్ పోర్టును ప్రయివేట్ కంపెనీ వాళ్లకు ఇవ్వడమయింది. ఇందులో ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా పెట్టదు. వయబిలిటీ లేని చోట వేయి కోట్ల రూ.లు పెట్టుబడులు పెట్టి, ధర్మానికి ఏ ఒక్క కంపెనీ కూడా ఈ రాష్ట్రంలో ప్రాజక్టులు పెట్టడానికి ముందుకు రాదు. ఆనాటి ప్రభుత్వ హయాంలోనే రైట్స్ కంపెనీ రిపోర్టు ఇచ్చింది. మచిలీపట్నం దగ్గర ఫీజిబిలిటీ లేదు కాబట్టి, ప్రస్తుతానికి దాన్ని పక్కన పెడదామని అప్పటి ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది, కాబట్టే, మా ప్రభుత్వం వచ్చిన తర్వాత, స్థానిక ఎం.పి., ఎమ్.ఎల్.ఏ.లు మచిలీపట్నం పోర్టు కావాలని డిమాండ్ చేస్తూ ముఖ్యమంత్రిగారికి రిప్రజెంటేషన్ ఇచ్చిన మీదట, తిరిగి సర్వేకు ఆదేశించడమయింది. సర్వే జరుగుతున్నది. ఆ సర్వేలో ఫీజిబిలిటీ ఉందని వస్తే, పెట్టడానికి ఏ విధమైన అభ్యంతరం లేదు.

ఉ.9.40

శ్రీ డి. నరేంద్ర కుమార్ : అధ్యక్షా, మంత్రిగారి సమాధానం ఎట్లా ఉందంటే, ముక్కు ఏదని అడిగితే చుట్టూ చేయి తిప్పి చూపించినట్లుగా ఉంది. ఏ ప్రాజక్టు కొరకు అయినా సర్వేలు చేయించడం ప్రభుత్వాల బాధ్యత. మా ప్రభుత్వం ఉన్నప్పుడు రైట్స్ కంపెనీ ద్వారా సర్వే చేయించారని, ఆ కంపెనీ ఏదో రిపోర్టు ఇచ్చిందని మంత్రిగారు చెపుతున్నారు. దాని గురించి మాకైతే తెలియదు. వారు చెప్పింది నిజమే అనుకుందాము. అనుకున్నప్పుడు, మా ప్రభుత్వం మచిలీపట్నంలో గిలకలదిండి దగ్గర పోర్టు నిర్మాణం చేయాలని చెప్పి EOI లు పిలవడం జరిగిందా? కాని ఆ రోజున మొదటి ఫేజ్ కింద కొన్ని ప్రాజక్టులు తీసుకోవాలనే ఉద్దేశ్యంతో మచిలీపట్నం కాకుండా, మిగతా పోర్టులు తీసుకున్నారు. ప్రభుత్వ స్థాయిలోకి వచ్చేటప్పటికీ ఎక్కడ పెట్టాలి అనే విషయంలో అప్పటి ప్రభుత్వం ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. ఈవేళ మంత్రిగారి సమాధానం చూడండి. పోర్టును మచిలీపట్నం నుంచి భీమవరాకి మార్చాలని ప్రభుత్వం నిర్ణయించిందా అని అడిగిన దానికి, ఆయన ఏమన్నారంటే, లేదండీ అన్నారు. రెండవ ప్రశ్నకు సమాధానంగా, EOI లో డెవలపర్‌కు అనువైన స్థలాన్ని ఎన్నుకొనే స్వేచ్ఛను ఇచ్చారంట. సార్, మనం ఏదైనా ప్రాజక్టుకు టెండర్లు పిలిచినపుడు, ఏ పర్టిక్యులర్ ప్రాజక్టుకు పిలుస్తామో,ఆ ప్రాజక్టు పూర్తి వివరాలు తెలుపుతాము. ఇప్పుడు విజయవాడ వాణిజ్యపరంగా ఆర్థికంగా అభివృద్ధి చెందింది. కాని కృష్ణా జిల్లా హెడ్‌క్వార్టర్స్ బందరులో ఎందుకు ఉంది? అది ప్రజల యొక్క సెంటిమెంట్ . 15వ శతాబ్దం నుండే బందరులో గల పోర్టు నుండి రాకపోకలు జరిగాయి. ఇది జిల్లా ప్రజల సెంటిమెంట్‌కు సంబంధించిన సమస్య. మంత్రిగారు తమ సమాధానంలో ఏమి చెపుతున్నారంటే, మచిలీపట్నంలో పెడితే రూ. 1100 కోట్ల రూ.లు అవుతుందంట, అదే గోగిలేరులో అయితే 200 కోట్ల రూ.లు తక్కువ అవుతుందంట. జిల్లా ప్రజానీకం

యొక్క అభిప్రాయాల్ని, సెంటిమెంటును, ఆకాంక్షల్ని దృష్టిలో పెట్టుకుని అవసరమయితే అదనంగా అయ్యే ఆ అదనపు భారాన్ని ప్రభుత్వమే మోసి, బందరులోనే పోర్టు నిర్మాణం చేపట్టాలని మేము కోరుతున్నాము.

(తెలుగుదేశం పక్షం నుండి హర్షధ్వనాలు )

శ్రీ పి. రామయ్య (నిడుమోలు) : అధ్యక్షా, ఇది ఇప్పటి సమస్య కాదు. చాలా దీర్ఘకాలంగా ఉంది. బందరు, పరిసర ప్రాంతాల ప్రజల ఆకాంక్ష ఇది. ఎప్పటికైనా బందరులో పోర్టు వస్తుందని అక్కడి ప్రజలు ఎంతో కోరికతో ఎదురుచూస్తున్నారు. కాని ఇప్పుడు మంత్రిగారు చెప్పిన దాంట్లో, ఏ ప్రశ్నకు ఒక సమాధానం, బి ప్రశ్నకు మరొక సమాధానం, ఆ రకంగా పొంతన లేకుండా ఉంది. దాని జోలికి నేను పోను. 2007, జనవరి 20వ తేదీన మైటాస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రయివేట్ లిమిటెడ్‌కు LOI ఇచ్చిన మాట వాస్తవమా కాదా? అయితే ఆ తర్వాత ఎక్కడో గోగిలేరు వద్ద నిర్మాణం చేపట్టబోతున్న సమాచారం బయటకు వచ్చి, తీవ్ర ఆందోళనలు జరుగుతున్నాయి. ఒక పార్టీ అని కాదు, అన్ని పార్టీలు వివిధ రూపాల్లో ఆందోళనలు చేస్తున్నాయి. ఆ ఆందోళనను దృష్టిలో పెట్టుకుని, అఖిలపక్షం 2007, ఫిబ్రవరి 4వ తేదీన ఏలూరులో ముఖ్యమంత్రిని కలిసిన తర్వాత, ముఖ్యమంత్రిగారు ఒక మాట చెప్పినట్లుగా పేపర్లో వచ్చింది. గోగిలేరు వద్ద పోర్టు నిర్మాణం చేసే ఉద్దేశ్యం ప్రభుత్వానికి లేదని చెప్పినట్లుగా వచ్చింది. సాధ్యమైనంత త్వరలో మైటాస్ సంస్థ సాంకేతికంగా సర్వే చేసి, రిపోర్టు ఇచ్చిన తర్వాత, ఆ రిపోర్టును అధ్యయనం చేయడానికి ఒక అఖిల పక్షం కమిటీ, ప్రభుత్వ అధికారులు అందరూ కలిసి కూర్చొని నిర్ణయం తీసుకోండి, ఒకవేళ బందరులో వీలు కాదంటూ రిపోర్టు వస్తే, అప్పుడు మళ్లీ ఆలోచించి, ఒక నిర్ణయం తీసుకొందామని గౌ.ముఖ్యమంత్రి చెప్పినట్లుగా వచ్చింది. ఇప్పుడు ఆ అఖిల పక్ష కమిటీ సమావేశమయిందో , లేదో తెలియదు. కాబట్టి ఈ విషయాన్ని నాన్చే పరిస్థితి కాకుండా, వీలైనంతవరకు సాంకేతిక సర్వేను త్వరగా పూర్తి చేయించి, తొందరగా నిర్ణయం తీసుకుని, బందరులోనే పోర్టును నిర్మించేందుకు పూనుకోవలసిందిగా కోరుతున్నాను. అక్కడ పరిస్థితులు చాలా ఆందోళనకరంగా ఉన్నాయి.

శ్రీ పేర్ని వెంకట్రామయ్య (బందరు) : అధ్యక్షా, బందరు పట్టణ చరిత్ర గురించి, బందరు మీద ఇంత మంది పెద్దలు ప్రేమ, వాత్సల్యం చూపిస్తున్నందుకు వారందరికీ బందరు శాసనసభ్యుడిగా వారికి ఋణపడి ఉంటాను. మీ అందరికీ ధన్యవాదాలు. 1995లో మచిలీపట్నం పోర్టు కోసం టెండర్లు పిలిస్తే, Seaways Shipping Limited కంపెనీ టెండర్లు దాఖలు చేస్తే, కేవలం రాజకీయ కారణాలతో, అప్పటి విజయవాడ పార్లమెంటు సభ్యులు ఉపేంద్రగారి కొడుకుకు చెందిన కంపెనీ అది అని ప్రక్కన పెట్టి, ఆ కంపెనీ టెండరును రద్దుపరిచిన మాట వాస్తవమా కాదా అని మీ ద్వారా వారిని ప్రశ్నిస్తున్నాను.....

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

అయ్యా, దయాకర్‌రావుగారు, మీ రాజకీయాల్ని కాస్త ప్రక్కన పెట్టి, మా ఊరు డెవలప్ అయ్యేటట్లు చూడండి.

అధ్యక్షా, 1995 తర్వాత, మళ్లీ ఈ ప్రభుత్వం వచ్చే దాకా, పోర్టు నిర్మాణం కోసం ఆనాటి ప్రభుత్వం సానుకూల నిర్ణయాలు ఏమైనా తీసుకున్నదా? అలాగే, ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిగారు, ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు ఇచ్చిన మేరకు 2004 లోనే సాంకేతిక మరియు ట్రాఫిక్ ఫీజిబిలిటీ అంశాల గురించి స్టడీ చేయమని ఎల్ అండ్ టి కంపెనికీ, ఎన్.ఎస్.ఆర్.టి.సి.లకు అప్పజెప్పిన మాట వాస్తవమా కాదా అని మీ ద్వారా అడుగుతున్నాను.

శ్రీ కన్నా లక్ష్మి నారాయణ : అధ్యక్షా, నరేంద్రకుమార్‌గారు మాట్లాడుతూ, ఏ ప్రశ్నకు సమాధానంగా నేను లేదండీ అన్నాను అని చెప్పారు. అదే విధంగా బి ప్రశ్నకు సమాధానంగా, డెవలపర్‌కు స్వేచ్ఛను ఇచ్చారని చెప్పారు. అధ్యక్షా, ఏ ప్రశ్నకు సమాధానం లేదండీ అని చెప్పకపోతే ఏమి చెపుతాము? మచిలీపట్నం నుండి పోర్టును భీమవరానికి మార్చాలని ప్రభుత్వం నిర్ణయించిందా అంటే లేదు అన్నాను. అసలు భీమవరంలో సముద్రమే లేకపోతే, పోర్టు ఎట్లా ఉంటుందని చెపుతాను? అట్లాగే, 1995లో మా ప్రభుత్వం టెండర్లు పిలిచిన మాట వాస్తవమేనా అన్నారు. ఏ విధమైన టెండర్లు పిలవలేదు అన్నది నా దగ్గర ఉన్నటువంటి సమాచారం. ఒకవేళ పిలిచామని చెప్పగలిగితే, చంద్రబాబునాయుడుగారిని చెప్పమనండి. నేను ఈ రోజు చాలా **categorically** గా చెప్పాను. పాత ప్రభుత్వం గైడ్‌లైన్స్‌ను రూపొందించడం కాని, దాని మీద నిర్ణయం తీసుకున్నది పాత ప్రభుత్వం . అయితే ఇప్పుడు గౌ.సభ్యులు మాట్లాడుతూ, రూ.1100 కోట్లు అని మంత్రిగారు చెపుతున్నారు, అది అవునో కాదో నాకు తెలియదు అని అనడం చూశారే, అది పూర్తిగా తప్పు. ప్రజలకు తప్పుడు సమాచారం ఇచ్చి, తప్పుడు మాటలు మాట్లాడి, మంత్రుల నుండి సమాధానాన్ని రాబట్టుకోవాలంటే కాదు. రైట్స్ కంపెనీ ఇచ్చిన రిపోర్టు మేరకే రూ. 1110 కోట్లు అవుతుంది మచిలీపట్నంలో నిర్మాణం చేపట్టినట్లయితే. అక్కడ డీప్ వాటర్ పోర్టు కావాలంటే, 9.6 కి.మీ. పోవాలి. అదే గోగిలేరు అయితే 3.1 కి.మీ. పోవాలి. ఆ విధంగా వాళ్లు రిపోర్టు ఇచ్చారు. అయితే ఈ విధంగా రైట్స్ కంపెనీ అటువంటి రిపోర్టు ఇవ్వడానికి, వారి వెనక ఎవరు ఉన్నారో వాళ్లే చెప్పాలి. వాళ్ల నాయకుడు సమాధానం చెప్పాలి. నేను కాదు.

ఉ.9.50

రెండవది, రాజశేఖరరెడ్డిగారు ఎన్నికలలో అప్పుడు అక్కడ ప్రజలు అడిగిన దానికి వాగ్దానాలు చేశారు. ఇప్పుడు మచిలీపట్టణంకానీ, చిలకలదిండిగానీ, గోగిలేరు ఈ మూడు కూడా కృష్ణా జిల్లాకి సంబంధించినవి. వేరే జిల్లాకు సంబంధించింది కాదు. క్వాలిఫైడ్ అయింది. ఈ మూడు ప్రాంతాలు కూడా కృష్ణా జిల్లాకు సంబంధించిన ప్రాంతాలు. ఇంకో జిల్లాకు సంబంధించింది కాదు. ఆ జిల్లా వాసుల మనోభావాలు దెబ్బతినడానికి అవకాశం నిజంగా లేదు. మూడింటి గురించి చాలా క్యాటగారికల్‌గా చెప్పాను. ఈ ప్రభుత్వానికి మచిలిపట్టణంలో పెట్టకూడదనే ఉద్దేశ్యం లేదు. మళ్లీ ముఖ్యమంత్రిగారు శాసనసభ్యులు, పార్లమెంట్ సభ్యులు ఇచ్చిన రిప్రజెంటేషన్స్ మేరకు మళ్లీ ఎల్ అండ్ టికి ఫీజిబిలిటి రిపోర్ట్ ఇవ్వమన్నారు. మొన్ననే 2005లో లెటర్ ఆఫ్ ఇండెంట్ మెహతా కంపెనీకి ఇచ్చారు. దీనిలో 9 మంది పార్టిసిపేట్ చేశారు. ఐదుగురు మాత్రమే క్వాలిఫైడ్ బిడ్డర్స్. అందులోనూ ఒక్కరూ మాత్రమే రెస్పాండ్ అయ్యారు. 2001లో వారి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు సమావేశం ఏర్పాటుచేస్తే ఈ మచిలీపట్టణం పోర్ట్ వయబిలిటి కాదు, ఎవరూ రెస్పాండ్ కాదు, మచిలీపట్టణం పక్కన పెట్టాలని నాకు ఇచ్చిన సమాచారం. ఈ రోజు 9 మంది అప్లికెంట్స్‌ని తీసుకుంటే ఐదుగురు మాత్రమే క్వాలిఫైడ్ అయితే ఒక్కరు మాత్రమే రెస్పాండ్‌అయ్యారని వారు నాకు ఇచ్చిన సమాచారం. ప్రభుత్వానికి వేరే ఉద్దేశ్యం లేదు. క్యాటగారికల్‌గా ప్రభుత్వానికి మరో ఉద్దేశ్యం ఎక్కడా పెట్టివలసిందిగా లేదు. ఫీజిబిలిటి రిపోర్ట్ ప్రకారంగా, సాధ్యమైనంతవరకూ అవకాశం ఉంటే మచిలీపట్టణంలో అక్కడ ఫీజిబిలిటి కాదు, వయబిలిటి కాదంటే దగ్గరలో పెట్టాలని ముఖ్యమంత్రిగారు చెప్పిన రిపోర్ట్ కావాలి. రామయ్యగారు అన్నట్లు ముఖ్యమంత్రిగారు ఆల్ పార్టీ మీటింగ్ పెట్టడం వాస్తవం. ఇప్పుడు ఇంత మొసలి కన్నీరు కారుస్తున్నారు. అప్పుడు మీటింగ్‌కి ఎవరు వచ్చారు? మాజీ మున్సిపల్ ఛైర్మన్ మాత్రమే వచ్చారు. ఊరికే రాజకీయంగా మొసలి కన్నీరు కారుస్తుంటే కుదరదు.

( గౌరవ తెలుగుదేశం  పార్టీ సభ్యులు కొందరు లేచి మాట్లాడసాగారు )

మైక్ చేతికి వస్తే మాట్లాడడమేనా?  ఒక మాజీ మున్సిపల్ ఛైర్మన్ మాత్రమే మీటింగ్‌కి వచ్చారు.  ఆల్  పార్టీ మీటింగ్ పెడితే ఇంకా రిపోర్ట్ రాలేదు.  రిపోర్ట్ రావడంతోనే  తగు నిర్ణయం ముఖ్యమంత్రిగారు తీసుకుంటారు. ఇంకా ఆ రిపోర్ట్ రాలేదని తమ ద్వారా సభకు తెలియచేస్తున్నాను.  ఇందులో ఆంబిగ్విటి లేదు.  ప్రభుత్వానికి ఆ ఉద్ధేశ్యం లేదు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు (కుప్పం) ః  ప్రభుత్వం  ఏదైనా, పాత ప్రభుత్వమయినా,  ఏదైనాకానీ కంటిన్యూయేషన్ ఉంటుంది.  రిపోర్ట్స్‌ని తయారుచేస్తుంటారు. ఎక్స్‌పర్ట్స్ కమిటీని కాన్‌స్టిట్యూట్ చేస్తూ ఉంటాము.  వారు ఇచ్చే గైడ్‌లైన్స్, రిపోర్ట్‌ని తీసుకొని

( అంతరాయం )

చేయడం జరుగుతుంది.  దాని ప్రకారంగా చేస్తాము.  తమ ద్వారా మంత్రిగారిని  కోరేదేమంటే, అందరూ చూస్తున్నారు.  ఆ మంత్రిగారు లేస్తే ,  ఎందుకు  శివాలు వచ్చినట్లు ఎగురుతున్నాడు?  కొంచెం కంట్రోల్ చేసుకుంటే మంచిది.

SRI KANNA LAKSHMINARAYANA:  He is giving warnings to me.....

( అంతరాయం )

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడుః  హౌజ్‌లో నిన్న, ఈ రోజు చూశారు.  రోశయ్యగారికి ఇవన్నీ కనబడవు. ఆర్.టి.సిలో నా ప్రమేయం ఎందుకు?  మూడు సంవత్సరాలు అయింది.  వారు ఏమి చేశారో చేతనయింది ప్రజలకు చెప్పమనండి.  పాత విషయాలు మాట్లాడతారు.  కావాలని రెచ్చగొట్టే విధంగా మాట్లాడడం మంచిది కాదు.  ఈ రోజు సమస్య ఏమంటే, ఒక రిపోర్ట్ ఇచ్చారు.  ఇది వాస్తవం, ఇంకొకటి కాదు.  అబ్జక్షన్ లేదు. ఆయనకు  అడగండి, వారు చెబుతున్నది, ఏ విధంగా మాట్లాడుతున్నారంటే సభా సాంప్రదాయం, ఒక హుందాతనం  లేదు.  బజారులో మాట్లాడినట్లు మాట్లాడితే కాదు.  దానికి ప్రొటెస్ట్ చేస్తున్నాను.  సభకు వచ్చినప్పుడు మచిలీపట్టణం గురించి  పుస్తకాల్లో చూసి ఉండాలి.  ముఖ్యమైన పోర్ట్‌లలో మచిలీపట్టణం పోర్ట్ ఒకటి.  అక్కడ బ్రిటిష్ పిరియడ్ నుండి వ్యాపారం చేశారు.  అక్కడి నుండే లావాదేవీలు చేశారు.  పోర్ట్‌లలో ముఖ్యమైనది.  విశాఖపట్టణం, గంగవరం, కృష్ణపట్టణం ఇవన్నీ రివైవ్ చేయడానికి ప్రయత్నం చేశాము. ఇప్పుడు మచిలీపట్టణం వయబిలిటి లేదనే పరిస్థితి.  దాదాపు రు.40 కోట్లు ఖర్చు పెట్టి  అక్కడ డెవలప్‌మెంట్ చేయడం జరిగింది.  మచిలీపట్టణానికి ఎప్పటికయినా ఆ పోర్ట్ వస్తే తప్ప  వేరే విధంగా భవిష్యత్తు లేదు.  ఆ విధంగా పోర్ట్ రావలసిన అవసరం ఉంది.  అది రావడానికి  సిన్సియర్‌గా  ప్రయత్నం చేయమనండి.  అక్కడ ఆజిటేషన్ జరుగుతోంది.  అన్ని పార్టీలను పిలవమంటున్నాను.  అందరిని కూర్చోబెట్టమనండి.  అవసరమయితే ఎక్స్‌ట్రా  సబ్సిడీ ఇచ్చి  కావాలన్నదే పెట్టమనండి.  దానిని అంగీకరించి దయచేసి స్పష్టంగా చెప్పమనండి. మచిలీపట్టణంలో దీనికి సంబంధించి ఆందోళన ఉంది.  ప్రజలందరూ ఆందోళన చేస్తున్నారు.  అన్ని రాజకీయ పార్టీలు మద్దతు తెలుపుతూ ఆందోళన చేస్తున్నాయి.  అవన్నీ దృష్టిలో పెట్టుకొని, మచిలీపట్టణాన్ని దృష్టిలో పెట్టుకొని  ఆ పోర్ట్ అక్కడ పెడతారా, లేదా ఏమి చేయబోతున్నారో చెప్పమనండి?

శ్రీ కన్నా లక్ష్మీనారాయణః అధ్యక్షా, ఇది ఎలా ఉందంటే, మేము గుడ్డ కాల్చి మీ నెత్తిన వేస్తాము, మేము చేసిన తప్పులకు మిమ్ములను ఈరోజు నిలదీస్తాము అన్నట్లు ఉంది. నేను చాలా క్లియర్‌గా చెప్పాను. ఆర్.టి.సి., విషయంలో కూడా చెప్పాను.

( అంతరాయం )

సిపియం., నుండి కానీ, సిపిఐ., నుండి కానీ చెప్పారు. గౌరవ ప్రతిపక్ష నాయకులు ప్రొటెస్ట్ చెప్పారు. నా ఆటిట్యూడ్ మీద చెప్పిన తరువాత, దానికి నేను సమాధానం చెప్పుకోవలసిన బాధ్యత లేదంటే కష్టము. నిన్న నోముల నర్సింహయ్యగారు, వెంకటరెడ్డిగారు, మిగతా సభ్యులు ఎవరు అడిగినా వారికి సక్రమంగా క్వశ్చన్ టు ఆన్సర్ చెప్పాను. కానీ వారు ఒక వ్యవస్థను తగులబెట్టారు. ఇనీషియల్‌గా క్వశ్చన్ చేస్తూ ఉంటే, మీరు ఎలా తగులబెట్టారని అంటూ ఉంటే ఎలా?

( అంతరాయం )

వారి ప్రభుత్వ పాలనలో అనుభవం ఉంది. వారు ఏమి చేశారో, చెప్పవలసిన అవసరం ఉంది. వారు ఎలా తగులబెట్టారో చెబుతూ ఉంటే...

( అంతరాయం )

మేము ఎలా డెవలప్ చేశామో చెప్పవలసిన అవసరం ఉంది. Yes. We can proudly sayమేము దానిని డెవలప్ చేశామని చెప్పుకోవలసిన అవసరం ఉంది. మచిలీపట్టణం గురించి వారు చాలా మాట్లాడారు. వారి సంతకం ఉంది. వయబిలిటి కాదని చెప్పిన ఫైల్ నోట్ అప్పటి ముఖ్యమంత్రిది హౌజ్‌కి చూపిస్తున్నాను.

( అంతరాయం )

ప్రతిపక్షనాయకుడు లేస్తే తప్పులు మాట్లాడుతూ, ★ * మాట్లాడుతూ చేస్తే ఎలా?

(Interruptions)

(At this juncture, most of the Hon'ble Members belonging to TDP rushed to the Podium)

MR. SPEAKER: You please go back to your seats. మీరు మీ సీట్లలోకి వెళ్లండి. ఒక్క నిమిషం, ఒక్క నిమిషం. Please go back. You first go back. Please go back. You please go back to your seats. You please go backd to your seats. Please go back to your seats. I will tell. I will set the records straight. You please go back to your seats. మీరు మీ సీట్లలోకి వెళ్లి కూర్చోండి. I will tell. Please go backs to your seats. I will set everything straight. మీరు మొదలు మీ సీట్లలోకి వెళ్లి కూర్చోండి You please go back to your seats. మీరు మీ సీట్లలోకి వెళ్లి కూర్చోండి. I will set it straight. I will set the record straight. You please go back to your seats. Please go back to your seats. Please go back to your seats. Please go back to your seats now.

(At this juncture, the Hon'ble Members belonging to TDP returned to their seats.)

ఉ.10.00

MR. SPEAKER: Yes. Diwakar Rao garu, please sit down. First let me set the records straight. You please sit down. మీరు కూర్చోండి. During the course of the reply

---

* Expung as ordered by the Chair

an issue has come up. The Government is a continuous body. ప్రభుత్వం అనేది continuous body, which all the Members are aware. Whenever a question comes - whether a decision taken earlier by the then Government or the present Government, it is the responsibility of the Government to place before the House the relevant facts. There is no dispute on that. ఇప్పుడు రిలెవెంట్ ఫ్యాక్ట్స్ ఏమి ఉన్నాయో, అది ఇప్పటి ప్రభుత్వమా, పోయిన ప్రభుత్వమా అనేది ప్రశ్నకు సంబంధించి, ఉప ప్రశ్నకు సంబంధించి ఆ సబ్జెక్టు మీద చెప్పవలసిన బాధ్యత గౌరవ మంత్రి గారి మీద ఉంటుంది. దీనిలో రెండవ అభిప్రాయానికి తావు లేదు.

రెండవ విషయం, ప్రశ్న, ఉప ప్రశ్న వచ్చిన సమయంలో కొన్ని సందర్భాలలో మెయిన్ ప్రశ్నకు రిలెవెంట్ లేని ప్రశ్న వచ్చినపుడు అటువంటి సమయంలో, నేను రిపీటెడ్‌గా చెబుతున్నాను, There is no need to give information because again, the subject will be deviated or if the Member insists on that then the Member can come in a different form. Here, the question came. The decision taken by the previous regime has come up. దానిలో మాట్లాడేటప్పుడు మీరు ఏదైతే ప్రశ్న లేవనెత్తారో దాని మీద మినిస్టరు గారు మాట్లాడుతూ, it is the earlier regime which has taken the decision అని చెప్పడానికి ప్రయత్నం చేశారు. That is fine. What I would like to tell the Hon'ble Member is that దానిలో కూడా అపోజిషన్ నుంచి కొంత ఆవేదన ఉంటుంది. అది తప్పదు. ఎట్లాగూ ఉంటుంది. Whenever the Minister replies try to be more restraint so that the House can function more smoothly. But, it does not mean that the Minister should not place the facts before the House. He is well entitled to place the facts before the House.

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ : నేను ఇందాకా మాట్లాడుతూ ★ అన్నాను. అది అన్‌పార్లమెంటరీ కనుక, I am sorry. సత్యదూరం అనాలి. రెండవది, సత్యదూరమైన మాటలు మాట్లాడుతున్నారు. Government is a continuous body. The Government is responsible, whichever it may be. ఎవరున్నప్పటికీ. కాని మా బాధ ఏమిటంటే, వాళ్లు తీసుకున్న నిర్ణయాలను, అవేవో మేము తీసుకున్నట్లు మా మీద రుద్దే ప్రయత్నం చేస్తున్నారు. అది మేము తీసుకున్నది కాదు వారు తీసుకున్న నిర్ణయం అని ప్రజలకు చెప్పుకోవలసిన బాధ్యత మాకుంది. అది కూడా తప్పా? అంటే ఆయనేదో నిజం చెబుతున్నాను, అది చెప్పడం తప్పు, నేను చెప్పేది అవాస్తవం అంటే నేను కూర్చోవాలీ అంటే మాకు బాధగా ఉంటుంది. బాధ రెండు వైపులా ఉంటుంది. అది ప్రీవియస్ గవర్నమెంటులో జరిగింది అంటే, మా మీద మోటివ్స్ అట్రిబ్యూట్ చేయడానికి ప్రయత్నం చేసినపుడు, వాస్తవాలు ప్రజలకు చెప్పవలసిన అవసరం లేదు అని మీరంటే మాకు అభ్యంతరం లేదు. కాని మీరు అన్నట్లు ప్రీవియస్ గవర్నమెంటు కాదు, పోనీ ఆ డేట్స్ అయినా చెప్పి, మేము చేయలేదు అని చెప్పాలిగా. మచిలీపట్నం బ్రిటిష్ వారి కాలం నుంచి చాలా ఇంపార్టెన్సు కలిగిందని చాలా చెప్పారు చంద్రబాబు నాయుడు గారు. మరి ఎందుకు తీసుకున్నారు ఆ నిర్ణయం నోట్‌లో సంతకం పెట్టి? Para 39 approved ఆయన తీసుకున్న నిర్ణయం అని చెప్పవద్దా? He, himself, only has taken the decision. ఆ వాస్తవాలు కూడా ప్రజలకు చెప్పవద్దా? ఆయన తీసుకున్న నిర్ణయంపై ఆయనే మమ్మల్ని క్వశ్చన్ చేస్తే, మేమేదో తప్పు చేశామని చెబితే, కాదండీ మీరు తీసుకున్న నిర్ణయమే అది అని చెప్పడం తప్పంటే ఎట్లా?

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : నోట్‌లో ఏముందో చదవమనండి. ఎక్కడ పెట్టమన్నారో చెప్పమనండి.

SRI KANNA LAKSHMINARAYANA: At present adequate potential for cargo is not available for making a new port at Machilipatnam viable it is necessary to consolidate Kakinada, Krishnapatnam and Vadarevu and develop Gangavaram before taking up Machilipatnam. This is the proposal. Para 39 approved. Further action plan may, please, be approved keeping in view the cargo in inter-land. పక్కన పెట్టమని ఆయన నిర్ణయం తీసుకున్నారు ఆ రోజు. మచిలీపట్నం అవసరం లేదని నిర్ణయం వారు తీసుకుని, ఈ రోజు బ్రిటిష్ వారి టైము నుంచి మంచి ప్రాధాన్యత కలిగినది అని ఈ హౌసులో చాలా చెప్పారు. నోట్‌లో ఏముందో చదవమన్నారు. ఇప్పుడు లేచి, చదవడం కూడా తప్పంటారు చూడండి. దానికి నేనేం చెప్పాలి?

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : చాలా స్పష్టంగా మంత్రే కమిటయ్యాడు. ఫైలులో ఏదో రాశారని చెప్పాడు. అందుకనే చదవమన్నాను. ఐదారు పోర్ట్సు ఉన్నపుడు ఆ ఐదారు పోర్ట్సులో ఫస్టులో అవి తీసుకోండి, అక్కడ వయబిలిటీ తక్కువ ఉంది. బిఫోర్ తీసుకోండి అని. ఇప్పుడు మీరేం చేశారు? మొత్తం మచిలీపట్నం పోర్టు కు అప్పటికే రూ.40 కోట్లు ఇన్వెస్టుమెంటు పెట్టాము. అదే మాదిరిగా సాగర్‌మాల కింద తీసుకోండని ఎన్‌డిఏ గవర్నమెంటుకు చెప్పాము. అది రావాలని ఎప్పుడూ కోరుకున్నాము. మీరు అక్కడ నుంచి వేరే కంపెనీతో లాలూచీ పడి, పోర్టును మార్చేసే పరిస్థితికి వచ్చారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాములో మచిలీపట్నం పోర్టును పక్కకు మారుస్తామని ఎప్పుడూ నిర్ణయం తీసుకోలేదు. మీరు తీసుకున్నారు నిర్ణయం. ఈ రోజు రైట్సు అంటున్నారు. ఇంకొకటి అంటున్నారు. రైట్సు వచ్చినపుడు ఆ రోజు ఆలోచించాము. రైట్సు రిపోర్టు వయబుల్‌గా లేకపోతే తర్వాత చూద్దాం, అవసరమైతే గవర్నమెంటు సబ్సిడీ ఇద్దామని అనుకున్నాం. ఆ ఉద్దేశ్యంతోనే అది కాబట్టి డిఫర్ చేశాము తప్ప, ఈ రోజు మీరు వచ్చేక ఆ పోర్టును మార్చాలని మారుస్తున్నారు. మార్చేదానిలో మా మీద బురద జల్లుతున్నారు. మచిలీపట్నం హిస్టారికల్ పోర్టు. దానిని డెవలప్ చేసి తీరాలి. Machilipatnam is a historical port. మీకు సిన్సియారిటీ ఉంటే అవసరమైన సబ్సిడీ ఇచ్చి, మచిలీపట్నంలో పెట్టండి. పెట్టకపోతే చెప్పండి. అంతేకాని కావాలని వేరే వారి మీద బ్లేం చేసే పరిస్థితి రావద్దండి. ఫైల్సు ఏ విధంగా మూవ్ అయ్యాయో అన్నీ మీ ముందు పెట్టమనండి. ఆ రోజు ఎట్లా ఉన్నాయి, ఈ రోజు ఎట్లా ఉన్నాయో తెలుస్తాయి. సిఎం ఎక్కడ సంతకం పెట్టాడు? ఎవరికి రికమెండ్ చేశాడు? ఇవన్నీ ఫ్లోర్ లీడర్సు ముందు పెట్టమనండి. వాస్తవాలు తెలుస్తాయి. అందరూ ఒక నిర్ణయం తీసుకోవచ్చు.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : ఎంత దురదృష్టకరం సార్. నేను చాలా క్లియర్‌గా చదివి వినిపించింది కూడా కాదనే దురదృష్టకరమైన సంఘటన నేను ఊహించలేదు. ఎనిమిదిన్నర సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేసిన వ్యక్తి. At present, adequate potential for cargo is not available for making a new port at Machilipatnam. Para 39 approved. This is Para 39. What is meant by Para 39? This is Para 39. ఆయన సంతకం, నారా చంద్రబాబు నాయుడు. ఈ రకమైన సత్యదూరమైన సమాచారం హౌస్‌కు చెబితే ఒక బాధ్యత కలిగిన ముఖ్యమంత్రిగా పని చేసిన ప్రతిపక్షనాయకుడుగా తాను సంతకం చేసిన దానిని చదివి వినిపిస్తే, రికార్డుల్లోకి వెళ్లింది. అది తప్పు అని చెప్పే ఇంత దురదృష్టకరమైన సంఘటన అసెంబ్లీలో వస్తుందని కలలో కూడా అనుకోలేదు. ఇప్పుడు కూడా క్లియర్‌గా చెబుతున్నాను. నేను చెప్పింది ఫైలే.
రైట్సు కంపెనీ అన్నారు. 2001వ సంవత్సరం సెప్టెంబరులో రైట్సు వాళ్లు రిపోర్టు ఇచ్చారు.
ఉ.10 . 10

తరువాత రు . 40 కోట్లు ఖర్చుపెట్టామని అన్నారు . అది కూడా నాకున్న సమాచారం ప్రకారం , అధికారులు ఇచ్చిన సమాచారం మేరకు రు . 40 కోట్లు ఖర్చుపెట్టారనే మాట వాస్తవం కాదు . ఫిషరీస్

డిపార్ట్‌మెంట్‌లో పెట్టారు తప్ప పోర్టుకు కాదు . ఫిషింగ్ బోట్స్ కోసం పెట్టారని నాకున్న సమాచారం . ఈ రకమైన తప్పుడు సమాచారం చెబుతూ, మమ్ములను ఒప్పుకోండి, అది మేము చెప్పింది మీరు ఒప్పుకోండి నేను సంతకం పెట్టింది, నువ్వు చదివి వినిపించింది తప్పు, తప్పు అని నేను చెబుతున్నాను, కాబట్టి నువ్వు ఒప్పుకోవాలి అని అంటే ఏమిటి ఈ రకమైన ప్రవర్తన ? ఎవరి ప్రవర్తన ఈ హౌస్‌లో బాగాలేదు ? వారు సత్యదూరమైన సమాచారం ఇస్తున్నారు . ప్రజలు చూస్తున్నారు . హౌస్ చూస్తున్నది . ఈ రకమైన తప్పుడు సమాచారం చెబుతూ, మంత్రిగారికి కంట్రోల్ చేయండి, మంత్రి గారిని ఇనిజం చెప్పవద్దని చెప్పండి . నేను చెప్పిన ఆవాస్తవాలు మంత్రిగారిని ఒప్పుకోమని చెప్పండి . చదివించమన్నారు . మళ్లీ కూడా చదివి వినిపించాను . పేరా 39 . వినిపించాను . పారా 39 అప్రూవ్డ్, ఫుల్‌స్టాప్ అంటే అక్కడే మ్యాటర్ ఎండ్ అయింది అని అర్థం కదా . అవసరం లేదని అర్థం . ఇంకేమిటి సార్, ఎనిమిదిన్నర సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేసినాయన పేరాలో వున్న మ్యాటర్‌ను , 39 అప్రూవ్డ్ అని ఫుల్‌స్టాప్ పెట్టకపోతే కంటిన్యుయస్ అనుకోవచ్చు . అప్రూవ్డ్ అని ఫుల్‌స్టాప్ పెట్టారు క్లియర్‌గా .

మిస్టర్ స్పీకర్ ః ప్రెజెంట్ స్టేటస్ చెప్పండి .

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ ః సార్, ఒకటి చదివి వినిపిస్తాను . Hence, M/s Rites have recommended that location of Gogileru Creek is more suitable location compared to Machilipatnan and less expensive also. M/s Rites have given details of cost estimates for both the places, which comes to Rs.900 crores in respect of Gogileru Creek, whereas the cost estimates enhanced by another Rs.200 crores in respect of Machilipatnam. This is the Rites Company report. It is approved by the then Chief Minister and the present Leader of Opposition, Mr. Nara Chandrababu Naidu. దానికి మేము చేయలేదు . ఏ నిర్ణయం తీసుకోలేదు . ఫైల్స్ పెట్టమనండి . ' రైడ్స్ ' ఏమి ఇచ్చిందో నాకు తెలియదు . నేన ఏమి సంతకం పెట్టానో నాకు తెలియదు. ఇవన్నీ ఏమిటి సార్ ? తప్పుసార్ . ముఖ్యమంత్రిగారు కాదు . మంత్రిగారు ఇందులో సంతకం పెట్టారు .

MR. SPEAKER: Do you have anything to add?

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ ః సార్ . ఇంకా ఏమీలేదు . నేను క్లియర్‌గా చెబుతున్నాను . ప్రభుత్వానికి మచిలీపట్టణంలో పెట్టకుడదనే ఇంటెన్షన్ లేదు . ముఖ్యమంత్రిగారు ఆల్‌పార్టీ మీటింగ్ పెట్టి మళ్లీ ఆలోచించి, ఒక రిపోర్టు తీసుకుని చెప్పమని అన్నారు . ఎల్ అండ్ టి కూడా లెటర్ ఆఫ్ ఇండెంట్, మెహతా కంపెనీకి కూడా మచిలీపట్టణం పోర్ట్ డెవలప్‌మెంట్ గురించి ఫీజిబిలిటీ చూడమని ఇచ్చి వున్నారు . ప్రభుత్వానికి వ్యతిరేకత ఏమీ లేదు . ఫీజిబిలిటీ రిపోర్టు రాగానే ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది . ఇది ఫైనల్ కాదు . రిపోర్టు గురించి వెయిట్ చేస్తున్నాము . అంతే సార్ .

MR. SPEAKER: The Government has given their version. ప్రభుత్వం వారి వెర్షన్‌గానీ, వివరణ గానీ ఇవ్వడం జరిగింది . Now, do you want to add anything on the subject?

డా . జి . విజయ రామారావు ః సార్ . ఒక్క నిముషం ఇవ్వండి .

MR. SPEAKER: We are closing the matter now.

డా . జి . విజయ రామారావు : సార్, ఇంతసేపు చర్చ జరిగిన తరువాత మాకు అవకాశం ఇవ్వరా? రెండు పార్టీలు .......

మిస్టర్ స్పీకర్ : చర్చ క్లోజ్ చేసే ప్రయత్నంలో ఉంటే ఇంకా కొనసాగాలని అంటే ఎట్లా ? I am trying to close the issue because this is question hour.

డా . జి . విజయ రామారావు : మాదగ్గరకు వచ్చేప్పటికి మాకు అవకాశం ఉండదు . ఎట్లా సార్ ?

మిస్టర్ స్పీకర్ : అరగంట చర్చ జరిగిన తరువాత ఇప్పుడు నిలబడి నేను అడుగుతాను అంటే ఎట్లా ? What is that you want to ask?

డా . జి విజయ రామారావు : సార్ . మంత్రిగారు చాలా స్పష్టంగా సమాధానం చెబుతున్నారు . వారి సమాధానంలో సభ్యులకు తెలిసింది ఏమిటంటే గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రకారమే ఈ ఓడరేవు నిర్మాణం కార్యక్రమం నడుస్తుందా ? మచిలీపట్నం ను ఆనాటి ప్రభుత్వం ఇగ్నోర్ చేసింది . వారు మచిలీపట్నం ఓడరేవు నిర్మాణం కొరకు నిర్ణయం తీసుకోలేదు కనుక మేము కూడా దానిని కంటిన్యూ చేస్తామని, అదే విధానం కొనసాగిస్తామని .......

( అంతరాయం )

అని చెప్పకపోతే ఏమిచెప్పారు సార్ ? గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని మీరు కొనసాగిస్తున్నారా ? ఒకవేళ ఆ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని మీరు కొనసాగించకపోతే , విబేదించితే, ప్రస్తుతం మీ నిర్ణయం ఏమిటి ? మీ నిర్ణయంలో స్పష్టత లేదు . ఇప్పుడు చేపట్టే కార్యక్రమం ఆ ఓడరేవు ఏమిచేస్తున్నారో స్పష్టమైన విధంగా చెప్పండి .

డా . వైఎస్ రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, టిపికల్ ఎగ్జాంపుల్, ఒక ఇస్యూలేని చోట అనవసరంగా ఇస్యూ క్రియేట్ చేసి , కాంట్రవర్సీ క్రియేట్ చేయడానికి ఇది ఒక టిపికల్ ఎగ్జాంపుల్ ఇది .

( ఈ దశలో గౌరవ ప్రతిపక్ష నాయకులు, సభ్యులు మైక్ లేకుండా పరస్పరం మాట్లాడుకున్నారు ) మీరేమన్నా మాట్లాడుతారా ? మాట్లాడండి సార్ . మీరు మాట్లాడండి సార్ . నేను మీరు మాట్లాడిన తరువాత మాట్లాడుతాను .

శ్రీ ఎన్ చంద్రబాబు నాయుడు : ముఖ్యమైన విషయం ఒకటే . అక్కడ ముఖ్యమంత్రి లేచినపుడు మావాళ్లు మాట్లాడుతుంటే కూర్చోండి . ముఖ్యమంత్రిని మాట్లాడనివ్వమని చెప్పాము . ఆయన జక్స్చర్ చూస్తుంటే ★ చేష్టలు ఒక హుందాతనం లేకుండా .........

( పాలకపక్షం నుండి తీవ్ర అంతరాయం )

మనిషి బిహేవియర్ చూస్తుంటే ఆ ఛైర్‌కే అవమానం . ఎందుకన్నానంటే, ప్రతి ఒక్కరం వాచ్ చేస్తున్నాము . నేను ఏమీ మాట్లాడకపోతే ఆయన కూర్చుని, లేయండి, లేయండి, మాట్లాడండి అంటే ప్రతిరోజూ ఏదో

రెచ్చగొట్టాలి . పబ్బం గడుపుకోవాలని అని తప్ప, మీరు చెప్పండి దానిపైన మేము ఆన్సర్ చేస్తాము . మా డౌట్లు అడుగుతాము . నేను అందుకే గమ్మున కూర్చున్నాను . కూర్చునపుడు లేచి లెయ్, లెయ్ ఏమిటి సార్ ఇవన్నీ, ఒక బాధ్యత లేకుండా .

( పాలకపక్షం నుండి మరల తీవ్ర అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : వన్ మినిట్, శ్రీనివాస్‌గారూ, యు ప్లీజ్ సిట్‌డౌన్ నౌ .

డా . వై ఎస్ రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, వాస్తవాలను అవాస్తవాలుగా చిత్రీకరించడానికి, పాపం ప్రతిపక్ష నాయకుడుగారు పడే పాట్లు చూసుంటే బాధ వేస్తుంది . ఇప్పుడు ఇంతమంది ముందు మొత్తం హౌస్ ముందు కనపడ్డది .

( తెలుగుదేశం పార్టీ గౌరవసభ్యుల నుండి తీవ్ర అభ్యంతరం )

డా . నాగం జనార్ధన రెడ్డి : కొండూరుకు వెళ్లి వాస్తవాలు చూచి వచ్చాము .

డా . వై . ఎస్ రాజశేఖర రెడ్డి : ఇప్పుడే ఈ హౌస్‌లో కనపడ్డది .

మిస్టర్ స్పీకర్ : నో రన్నింగ్ కామెంటరీస్ నౌ ప్లీజ్ . దట్స్ ఎనఫ్ .

డా . వై ఎస్ రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, ఇష్యూను క్లారిఫై చేద్దమని నేను లేస్తే మధ్యలో రన్నింగ్ కామెంటరీ చేసిన ★ ప్రతిపక్ష నాయకుడు అవునా కాదా ? ప్రతిపక్ష నాయకుడు రన్నింగ్ కామెంటరీ చేస్తే, అరే నువ్వు మాట్లాడవయ్యా అని నేను కూర్చున్న విషయం వాస్తవమా కాదా ?

శ్రీ ఎం . ఏ గఫూర్(కర్నూలు) : సార్, రెండు పక్షాలు కలిసి సభను ఇట్లా చేస్తే ఎట్లా సార్ ? ఈయన ★ చేష్టలు, ఆయన ★ అనే పదం వాడారు . ఏమిటి ? మనం ఎక్కడ వున్నాము .

MR. SPEAKER: I will set the records straight now.

( అంతరాయం )

నిన్న కూడా చెప్పాను . ఏమన్నా మాట్లాడే సమయం, ఇదే సందర్భంలో నాలుక జారితే వెంటనే రెక్టిఫై చేసుకోడానికి స్కోప్ ఉంది . It can happen. ఇందులో పెద్ద ఆవేదన చెందాల్సిన అవసరం లేదు . ప్రతిపక్షం నుండి ఇక్కడవాళ్లు నోరుజారినా , ఈ రోజు ముఖ్యమంత్రిగారు నోరుజారినా -- yesterday he has expressed his regrets. ఈ రోజు ముఖ్యమంత్రిగారు - in the course of his debate, if he has said anything then he will express himself.

( తెలుగదేశం పార్టీ గౌరవసభ్యులు తమస్థానాలనుండి లేచి నిలబడి క్షమాపణ చెప్పాలి అని నినాదాలు చేయసాగారు)

ఉ.10.20

( తెలుగుదేశం సభ్యుల నుంచి అంతరాయం )

డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, ఐ ఫెయిల్ టు అండర్‌స్టాండ్. దయచేసి కూర్చోండమ్మా. అధ్యక్షా, నేను అన్న తప్పు ఏమిటో వారిని ముందర చెప్పమనండి. నేను తరువాత జవాబు చెబుతాను. I request you to please give mike to them. నేను ఏమి తప్పు మాట్లాడానో చెప్పమనండి, నేను తరువాత దానికి జవాబు చెబుతాను.

శ్రీ వై.రామకృష్ణుడు (తుని) : అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు అన్‌పార్లమెంటరీగా అనడమే కాకుండా, ప్రతిపక్ష నాయకుడిని పట్టుకుని చాలా అసభ్యంగా మాట్లాడిన మాటలను చెప్పమనడం ....

( ట్రెజరీ బెంచెస్ నుంచి అంతరాయం )

ప్రతిపక్ష నాయకుడిని చెప్పమనండి అని చెప్పడం సమంజసంగా లేదు. చెయిర్ మాట్లాడుతూ కరెక్ట్‌గా చెప్పారు. ప్రతిపక్ష నాయకుడు నిన్న మాట్లాడినా ఈ రోజు ముఖ్యమంత్రి గారు అన్‌పార్లమెంటరీగా మాట్లాడినా అన్నారు. అంటే ముఖ్యమంత్రి గారు అన్ పార్లమెంటరీగా మాట్లాడారని మీరే చెప్పారు. You are convinced that he has spoken unparliamentary language. He should apologise to the House. అంతే కాని, మరలా ఆయన తప్పించుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారు. నిన్న ఇంత డిస్కషన్ జరిగిన తరువాత ఈ రోజు ముఖ్యమంత్రి గారు నోటికి వచ్చినట్లు మాట్లాడితే అది కరెక్ట్ కాదు. అన్‌పార్లమెంటరీగా మాట్లాడారు. ఈ రోజు తప్పించుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. ఈ రోజు మీరు కన్విన్స్ అయ్యారు. రికార్డులను చూడండి. రికార్డులను చూసి ముఖ్యమంత్రి గారు అన్‌పార్లమెంటరీగా మాట్లాడితే, ముఖ్యమంత్రి గారు అపాలజీ చెప్పాల్సిందే, చెప్పిన తరువాత ఈ హౌజ్ నడుస్తుంది.

డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, రికార్డులను చూడండి. ఒకవేళ అన్‌పార్లమెంటరీగా వుంటే నాకు పంపించండి, నేను చదువుకుంటాను.

( తెలుగుదేశం సభ్యులచే తీవ్ర అంతరాయం )

MR. SPEAKER: I will set it straight now. Ramakrishnudu Garu, the question before the House is that if any Member has expressed anything unparliamentary, definitely the Members are willing to withdraw it. Whether it is yesterday or at any point of time during the course of the debate if there is any error or slip of tongue and any unparliamentary language has been expressed then the Member concerned will withdraw it. అటూ, ఇటూ మాట్లాడే సమయంలో బాగా అల్లరి జరిగేటపుడు - some words which are expressed could not be heard also. At that point of time also we can set the record straight. There is no ambiguity on this. If at all anything is expressed, definitely the Member concerned will withdraw it. There is no difference of opinion.

SRI D. SRINIVAS: I would like to bring it to your kind notice. ముఖ్యమంత్రి గారు మాట్లాడారు. ఆయన మాట్లాడినపుడు అందరమూ విన్నాము. వారు మళ్లీ లేచి నేను ఏమైనా మాట్లాడిన దాంట్లో తప్పు మాట్లాడి వుంటే – మాట్లాడింది ఏమిటో వారికి తెలుసు – దయచేసి అది చెప్పండి, చెబితే నేను దాని మీద స్పందిస్తానని క్లియర్‌గా చెప్పారు. చెప్పిన తరువాత మళ్లీ దానిని డైవర్ట్ చేసి అన్ పార్లమెంటరీ

అన్నారని, దానిని మీరు ఆమోదించారని, ఈ డిస్కషన్స్ అన్నీ ఎందుకు ? సి.ఎం. గారు ఏమన్నారో ఆ మాటను చెప్పమనండి. అనవసరంగా వారు ఏదో అనేసారు, వారి గౌరవం పోతుందని అన్నారు. మనం గంటల తరబడి మాట్లాడుతూ వుంటాము. Some times, we will slip our tongue. అంత జనరస్‌గా వారు ఏమన్నారో చెబితే, దాని మీద స్పందిస్తానని చెప్పిన తరువాత అనవసరమైన డిస్కషన్ ఎందుకు ?

( తెలుగుదేశం సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

శ్రీ వై.రామకృష్ణుడు : నిన్న ఈ ఇస్యూ వచ్చినపుడు ముఖ్యమంత్రి గారు సత్య హరిశ్చంద్రుడులాగా చాలా బ్రహ్మాండమైన స్పీచ్ ఇచ్చారు. ఈ రోజు ఆయన దగ్గరకు వచ్చేసరికి నేను అన లేదని వారు వెనుకకు వెళ్లిపోతున్నారు. మా డిమాండ్ ఏమిటంటే, మీరు కన్విన్స్ అయ్యారు, ఆయన స్లిప్ ఆఫ్ ది టంగ్ అని వుండవచ్చునని మంత్రి గారు కూడా ఇప్పుడు అంటున్నారు. మీరు ఆ రికార్డులను హౌజ్‌కు చదివి వినిపించండి. ముఖ్య మంత్రి గారు మాట్లాడిన మాటలను హౌజ్‌కు వినిపించిన తరువాత ఆయనను జవాబు చెప్పమనండి.

శ్రీ కె.రోశయ్య : అధ్యక్షా, ఇందులో ముఖ్యమంత్రి గారు కాని, నేను కాని, మరొకరు కాని, లేనిపోని ప్రతిష్ట కోసం పాకులాడాల్సిన అవసరం లేదు. వారు ఒక మాట అన్నారు. ముఖ్యమంత్రి గారు అన్‌పార్లమెంటరీ పదం వాడారని పెద్దలు రామకృష్ణుడు గారు అన్నారు. నిన్ననే 24 గంటల క్రితం, చంద్రబాబు నాయుడు గారు ఈ మాట అన్నారు, అది గౌరవ ప్రదంగా వుండదు, మీరు మమ్మల్ని అన్నా, మేము మిమ్మల్ని అన్నా చెల్లుబాటు అవుతుంది కాని, చెయిర్‌ను ఉద్దేశించి అన్న మాటలు సవ్యంగా లేవని చెప్పినపుడు మీరేమన్నారు, '' మళ్లీ ఆ మాటలను చెప్పాలని '' అన్నారా లేదా ? నేను చెప్పాను. అట్లాగే ఈవాళ ముఖ్యమంత్రి గారు ఏమన్నారు, నేను మాట్లాడిన దాంట్లో ఏమైనా అన్‌పార్లమెంటరీగా వుంటే అది చూచి స్పందిస్తానని అన్నారు. దానిని వదిలిపెట్టి ఈవాళ చెప్పక్కర లేదు, నిన్న మాత్రమే చెప్పాలి అంటే ఇదేమి ధర్మమండీ ?

( తెలుగుదేశం సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

ఉ . 10.30

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, మేము చెబుతాము.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా,

మిస్టర్ స్పీకర్: నర్సింహయ్య గారూ, రామకృష్ణుడు గారూ, వన్ మినిట్. Please sit down. We will close the issue. At the initial stage itself, I have made it clear. ముఖ్యమంత్రిగారు కానీయండి, యింకా ఎవరైనా కానీయండి if at all anything unparliamentary language has been expressed then the Member concerned will be given an opportunity ..

(INTERRUPTIONS)

పట్టింపులు ఏమీ లేవు కదా. నోరు జారితే ఎవరి తప్పు లేదు.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, చిన్న సజెషన్.

శ్రీ ఎం . ఎ. గఫూర్: అధ్యక్షా,

MR. SPEAKER: If he feels that his expression, which he did not intend or probably he feels that it was not said then the records are available. There is no problem The question here is that ...

(INTERRUPTIONS)

అందుకే చెప్పాను. Let us not get too much into it. Nobody is disputing this. Let us not be too technical. We will leave it here because the House has to move on. That is what I am saying.

శ్రీ ఎం . ఎ. గఫూర్: అధ్యక్షా, అసలు విషయం పక్కకు పెట్టి ఇదంతా ఏమిటి?

డాక్టర్ వై.యస్. రాజశేఖర రెడ్డి: అధ్యక్షా, నేనైతే ప్రతిపక్ష నాయకుడు గారిని గురించి ఏ ఒక్క అన్‌పార్లమెంటరీ మాట నాకు తెలిసి అనలేదు. ఒకవేళ ఏదయినా మాటల ఫ్లోలో దొర్లి వుండి వుంటే - దయచేసి మీరు రికార్డు చూపించండి - I will withdraw it unconditionally. అందులో ఎంతమాత్రం అనుమానం లేదు. దయచేసి గమనించండి. ఎప్పుడైనా ఏదైనా కోపమో, బాగా ఆవేశమో వచ్చినప్పుడు పొరబాటుగా మాట దొర్లి వుంటే అనుకోవచ్చు. కానీ అధ్యక్షా, నేను క్లారిఫై చేసే విషయంలో లేచేను. అప్పుడే క్లారిఫై చేసే ప్రయత్నం మొదలుపెట్టేను. ప్రతిపక్ష నాయకుడు గారిని గురించి ' ఆయన అడ్డుపడ్డాడు ' అంటే ఆయన ఏమి అంటారు దానికి? నేను ★ చేష్టలు చేస్తున్నానా? అది పార్లమెంటరీనా?

( కోతి చేష్టలు అని టిడిపి సభ్యుల నుండి కామెంట్స్ )

వారిని చెప్పమని చెప్పండి. ఆయన అన్న పదం పార్లమెంటరీ పదం అవునా, కాదా అనేది చెప్పమనండి.

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా,

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, అనవసరమైన డిస్కషన్ ఏమిటి అధ్యక్షా?

MR. SPEAKER: Let him take a decision on it. I will take a decision.

( శ్రీ నోముల నర్సింహయ్య, శ్రీ చాడా వెంకటరెడ్డి మాట్లాడడానికి అవకాశం కోరుతూ లేచి నిలబడ్డారు )

SRI AKBARUDDIN OWAISI: What is this, sir? They are wasting the time of the House.

MR. SPEAKER: Anything said from this side or that side, I will get it examined and if anything unparliamentary is there then it will be expunged from the records.

( హౌస్ ఎడ్జర్న్ చేసి రికార్డులు తెప్పించండి అంటూ టిడిపి సభ్యుల నుండి కామెంట్స్ )

( ఈ దశలో టిడిపి సభ్యులు పోడియం ముందుకు వెళ్లారు )

శ్రీ పి. కేశవ్ (ఉరవకొండ): నిన్న కూడా ఎక్స్‌పంజ్ చేసి వుండవచ్చు కదా.

MR. SPEAKER: Please go back to your seats.

(టిడిపి సభ్యులు వెల్‌లో కూర్చున్నారు )

The matter is very clear. The Leader of the House had made it very clear that if at all any unparliamentary word has been expressed then he will definitely withdraw it. The matter is very clear. I request the Members to go back to their seats.

( ' నిన్న మీకు పెద్ద మనసులేదా ? గంటన్నర సమయం ఎందుకు వృధా చేశారు?'అంటూ శ్రీ పి. కేశవ్ నుండి కామెంట్స్ )

మిస్టర్ స్పీకర్: విత్‌డ్రా చేసుకుంటానని చెప్పారు. Please go back to your seats.

( ముఖ్యమంత్రికి ఒక రూల్, ప్రతిపక్ష నాయకుడికి మరొక రూల్ వుండకూడదు. సమానత్వం వుండాలి. నిన్న ప్రతిపక్షనాయకుడి మీద మాట్లాడడానికి అందరినీ ప్రోత్సహించారు. సియం అయితే వొదిలివేయమంటున్నారు. అంత ఉదారమైన మనసా మీది? అంటూ పోడియం ముందు నుండి శ్రీ పి. కేశవ్ నుండి కామెంట్స్ )

శ్రీ ఎం . ఎ. గఫూర్: అధ్యక్షా మా సలహాలైనా తీసుకోండి. లేదా హౌస్‌ను ఎడ్జర్న్ చేసి రికార్డ్స్ అన్నా చూడండి.

MR. SPEAKER: Please sit down. I am trying to restore the order in the House then I will allow Nomula Narasimhaiah Garu to speak. I request the Members to kindly go back to their seats. If there is anything unparliamentary, he said that he is willing to withdraw it. We will leave the matter here. Please go back to your seats.

( శ్రీ యన్. దివాకర రావు నుండి యింటరప్షన్స్ )

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, నేను తమను కోరేది ఏమంటే , ఉదయం రాగానే మేము వాయిదా తీర్మానాలతో గొడవ చేస్తున్నట్లు తాము పదేపదే చెబుతున్నారు. మేము అనేది ఏమంటే సభలో అధికార పక్షానికి సభ మీద గౌరవం వున్నా, ప్రతిపక్షాలకు గౌరవం వున్నా వాస్తవాలు మాట్లాడాలి సర్. ఇప్పుడు సభ ఆర్డర్‌లో లేదని తమరే చెప్పారు. ఇది ఆర్డరా? మనం మాట్లాడవలసిన అంశాలు, డిమాండ్స్ చాలా వున్నాయి.

( శ్రీ యన్. దివాకరరావు నుండి యింటరప్షన్స్ )

ఇవన్నీ మాట్లాడిస్తామని చెప్పారు. పోర్ట్ యిస్యూకి సంబంధించి గొడవ జరుగుతున్న సందర్భంలో ఒకరికే అవకాశం యిస్తామని అన్నారు. తరువాత అది ప్రొలాంగ్ అయి షార్ట్ డిస్కషన్ అయింది. ఈ క్రమంలో ముఖ్యమంత్రి లేచి మాట్లాడుతున్నప్పుడు ఇక్కడి నుండి ( ప్రతిపక్షాల నుండి ) డిస్టర్బెన్స్ వచ్చిందని

కూర్చున్నారు. మరలా లేచి మాట్లాడుతూ ' నేను మాట్లాడుతూ వుంటే అడ్డుకున్న వాడు ప్రతిపక్ష నాయకుడు అవునా, కాదా, అనే మాట అన్నారు. అడ్డుకున్న వారు బదులు అడ్డుకున్న ★ అని వచ్చింది. ఆ పదాన్ని ముఖ్యమంత్రిగారిని విత్‌డ్రా చేసుకోమనండి. ★ ' చేష్టలు ' అంటూ ముఖ్యమంత్రిని అనడం సరియైనది కాదని మేము ముందే చెప్పాము.

( శ్రీ ఎం . ఎ . గఫూర్, శ్రీ యన్. దివాకర రెడ్డి నుండి యింటరప్షన్స్ )

మేము యిప్పుడైనా, ఎప్పుడైనా ఒకటే చెబుతున్నాము. వారైనా, వీరైనా, ఎవరైనా సరే గౌరవం యివ్వాలి, గౌరవం తీసుకోవాలి. గౌరవం యివ్వకపోయినా, గౌరవం తీసుకోకపోయినా సరికాదు. గౌరవం యిచ్చి పుచ్చుకోవడం మంచిది. పేరు పెట్టి పిలవడం కూడా సరి అయింది కాదు. మన జనరేషన్ వచ్చాక వచ్చింది తప్ప అంతకు ముందు పేరు పెట్టి పిలుస్తే ఏకవచన ప్రయోగం అనేవారు. అధ్యక్షా, తమకు కూడా తెలుసు. ఎక్కడికి పోతున్నావు అంటే ' ఏరా ఏమిటి ఏకవచన ప్రయోగం ' అనేవారు. ఇందులో భేషజాలకు పోవలసిన పని లేదు. సభాసమయం వృధా చేయవలసిన పని లేదు. ముఖ్యమంత్రిగారు ఆ మాట స్లిప్ అయినారు, వెనక్కుతీసుకోమనండి. ★ 'చేష్ట ' అనేది అన్‌పార్లమెంటరీ అవునా, కాదా? ఆ పదాన్ని వారిని వెనక్కి తీసుకోమనండి. సభ నడిపించండి. నిన్న చెప్పాము. మరలా అదే జరుగుతే ఎలా సర్?

( అధికార పార్టీ సభ్యుల నుండి యింటరప్షన్స్ )

శ్రీ చాడా వెంకటరెడ్డి: అధ్యక్షా, గత వారంలో ఒక సామెత చెప్పాను. ఆవులు, ఆవులు పొట్లాడుకుంటూ వుంటే మధ్యలో లేగలు నలిగాయి ' అని. ఆంబోతులు అని సరిచేశారు ముఖ్యమంత్రిగారు. ఆంబోతుల మధ్య లేగలు నలుగుతున్న పరిస్థితి వుంది. సభ ఎటువైపు నడుస్తున్నది అనే దాని మీద విస్తారంగా చర్చ జరుగుతోంది. మచిలీపట్నం ఓడరేవుకు సంబంధించి గత ప్రభుత్వం చేసిందా, ఈ ప్రభుత్వం చేస్తుందా అనే దానికి స్పెసిఫిక్ ఆన్సర్ రావలసింది పోయి వ్యక్తిగత ఆరోపణలు, ప్రత్యారోపణలు వచ్చాయి. వ్యక్తిగత ఆరోపణలు, ప్రత్యారోపణలవల్ల సభాసమయం వృధా కావడమే కాకుండా ప్రజా సమస్యలు చర్చించబడడం లేదు. ప్రజలు ఏవగించుకునే పరిస్థితి వస్తూ వుంది. సభ హుందాతనాన్ని కోల్పోతున్న పరిస్థితి వుంది. ఇది ఆవేదన కలిగిస్తున్న పరిస్థితి. మేము పదేపదే చెబుతున్నాము. కాకపోతే అది అరణ్య రోదనగా మిగిలిపోతున్నది. ఈ సందర్భంగా ఈ సన్నివేశానికి సంబంధించి మా అభిప్రాయం ఏమంటే ప్రధాన ప్రతిపక్ష నాయకుడు ★ ' చేష్టలు చేస్తున్నారు ముఖ్యమంత్రి ' అనే పదం వాడారు. అది అన్‌పార్లమెంటరీ అవునా, కాదా అనే దానిపైన తమరు రూలింగ్ యివ్వండి. అది ఒక భాగం . ముఖ్యమంత్రిగారు ' ప్రధాన ప్రతిపక్షనాయకుడు, ★ అడ్డుకున్నాడు' అనే పదం వాడారు. తప్పకుండా వాపస్ తీసుకుంటే హుందాతనంగా వుంటుందని తెలియజేస్తున్నాను.

MR. SPEAKER: I will examine the records and set the records straight. The House is adjourned for ten minutes.

(Then the House was adjourned at 10.38 a.m., for ten minutes)

(The House was re-assembled at 11.30 AM with the Hon'ble Speaker in the Chair)

........

శ్రీ నాయిని నర్శింహారెడ్డి :- మా పార్టీ అభిప్రాయాన్ని మీరు తీసుకోవాలి కదా.

మిస్టర్ స్పీకర్ :- చెపుతాను. I have taken some time on this matter because I had to go through the entire recorded version. జరిగిన వివరాలన్నీ టేప్‌లో వినడం జరిగింది. జరిగిన ప్రొసీడింగ్స్ వివరాల ప్రింట్ అవుట్ వెర్బాటం వర్షన్ కూడా ఇవ్వడం జరిగింది. So, I would like to just enlighten the House the gist of it. ఆ ఇన్‌సిడెంట్, దేనివల్లైతే సభలో అల్లరికి దారితీసిందో, ఆ ఇష్యూ అంతా బ్రీఫ్‌గా I will request the Minister for External Affairs to read out that copy. ఆ ప్రింటెడ్ వర్షన్ కూడా మీకు పంపించమని చెప్పాను.

(అంతరాయం)

శ్రీ నోముల నర్శింహయ్య :- అధ్యక్షా, మీరు ఎక్స్‌టర్నల్ అఫైర్స్ మినిస్టర్ అంటున్నారు.

మిస్టర్ స్పీకర్ :- మినిస్టర్‌ఫర్ లెజిస్లేటీవ్ అఫైర్స్ అన్నాను. If I said 'External Affairs', I will take it back.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :- అధ్యక్షా, ఈ సభలో ఇలా జరగడం మొదటి పర్యాయం కాదు. చాలా సార్లు ఇలానే జరిగింది. కాలయాపన జరుగుతోంది. ఇంతకు ముందు మీరు సభ వాయినా వేసి వెళ్లిన తరువాత, తిరిగి సమావేశం కావడానికి చాలా సమయం పట్టింది. మేము ప్రెస్ చేయడం లేదు. ప్రజల కోసం తిట్టించుకోడానికి కూడా సిద్ధంగా ఉన్నాము. నేను ఏమి ప్రెస్ చేయడం లేదు. మేము సభని కొనసాగించాల్సిందిగా కోరుతున్నాము. మిమ్మల్ని నెక్స్ట్ ఎజండా తీసుకోవాల్సిందిగా కోరుతున్నాను. అన్ని ఇష్యూల్లో ప్రతి రోజు తిట్టడం, మమ్మల్నే అపాలజీ చెప్పమనడం, ఇది ఒక ఆనవాయితీగా అయింది. ఎన్ని తిట్టినా భరించడానికి మేము సిద్ధంగా ఉన్నాను. ఈ విషయాన్ని వారి విజ్ఞతకే వదిలిపెడుతున్నాము. ఇది మొదటి సారి కాదు. ఇప్పుడు కూడా మేము దేనికి ప్రెస్ చేయడం లేదు.

(అంతరాయం)

శ్రీ నాయిని నర్శింహారెడ్డి :- వారు, వీరు ఇద్దరూ తిట్టుకొంటే మేము ఒప్పుకోము.

మిస్టర్ స్పీకర్ :- ఇంతకు ముందు నేను రికార్డు చూస్తాను అన్నాను, కాబట్టి, I have got the entire record. జరిగిన ప్రతి ఒక్క విషయాన్ని రికార్డు ఏమైందో చేసి నాకు పంపారు. ఇంత జరిగిన

తరువాత we will close the matter after the Legislative Affairs Minister is heard because we have to set the records once and for all.

శ్రీ కె. రోశయ్య :- అధ్యక్షా, సభలో ఒక సంఘటన జరిగి టీ బ్రేక్ పేరుతో అడ్జర్న్ అయిన తరువాత 'what has exactly happened' అనేది హౌజ్‌లో ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి. నర్సింహారెడ్డి గారు, మేము తిట్టుకోడానికి మాత్రం ప్రయత్నం చేయము. దయచేసి మిమ్మల్ని అసలు అనము. జరిగిందేదో వారు అక్కరలేదు అంటున్నారు. వారు ఉదారంగా చెప్పారు. వారికి నా ధన్యవాదాలు. కానీ వాస్తవాలు నేను చెప్పిన తరువాత ఆ మాట చెపితే, వదిలిపెట్టేదామని చెపితే బాగుంటుంది. వాస్తవాలని చెప్పకుండా ఉండడం బాధ్యత కాదు. తమ అనుమతితో.....

MR.SPEAKER: Just a gist part of it so that the House is enlightened and after that we will have to leave it there.

(ఒక గౌరవ సభ్యుడు మీరు ఆజ్యం పోయవద్దు అని అన్నారు.)

శ్రీ కె. రోశయ్య :-అధ్యక్షా, డబ్బా పట్టుకొని, ఆజ్యం పోయడమే పనిగా పెట్టుకొని కొంత మంది ఉంటారు. వారి బుద్ధిని ఎవరు మార్చగల్గుతారండి. తమరి అనుమతితో బ్రీఫ్‌గా as it is గా చదివి వినిపిస్తాను.

డా . వైఎస్ రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, టిపికల్ ఎగ్జాంపుల్, ఒక ఇష్యూలేని చోట అనవసరంగా ఇష్యూ క్రియేట్ చేసి, కాంట్రవర్సీ క్రియేట్ చేయడానికి ఇది ఒక టిపికల్ ఎగ్జాంపుల్ ఇది .

( ఈ దశలో గౌరవ ప్రతిపక్ష నాయకులు, సభ్యులు మైక్ లేకుండా పరస్పరం మాట్లాడుకున్నారు )

మీరేమన్నా మాట్లాడుతారా ? మాట్లాడండి సార్ . మీరు మాట్లాడండి సార్ . నేను మీరు మాట్లాడిన తరువాత మాట్లాడుతాను .

శ్రీ ఎన్ చంద్రబాబు నాయుడు : ముఖ్యమైన విషయం ఒకటే . అక్కడ ముఖ్యమంత్రి లేచినపుడు మావాళ్లు మాట్లాడుతుంటే కూర్చోండి . ముఖ్యమంత్రిని మాట్లాడనివ్వమని చెప్పాము . ఆయన గెశ్చర్ చూస్తుంటే ★ చేష్టలు ఒక హుందాతనం లేకుండా .........

( పాలకపక్షం నుండి తీవ్ర అంతరాయం )

మనిషి బిహేవియర్ చూస్తుంటే ఆ ఛైర్‌కే అవమానం . ఎందుకన్నానంటే, ప్రతి ఒక్కరం వాచ్ చేస్తున్నాము . నేను ఏమీ మాట్లాడకపోతే ఆయన కూర్చుని, లేయండి, లేయండి, మాట్లాడండి అంటే ప్రతిరోజూ ఏదో రెచ్చగొట్టాలి . పబ్బం గడుపుకోవాలి అని తప్ప, మీరు చెప్పండి దానిపైన మేము ఆన్సర్ చేస్తాము . మా డౌట్లు అడుగుతాము . నేను అందుకే గమ్మున కూర్చున్నాను . కూర్చునపుడు లేచి లెయ్, లెయ్ ఏమిటి సార్ ఇవన్నీ, ఒక బాధ్యత లేకుండా .

( పాలకపక్షం నుండి మరల తీవ్ర అంతరాయం )

మిస్టర్ స్పీకర్ ః వన్ మినిట్, శ్రీనివాస్‌గారూ, యు ప్లీజ్ సిట్‌డౌన్ నౌ .

డా . వై ఎస్ రాజశేఖర రెడ్డి ః అధ్యక్షా, వాస్తవాలను అవాస్తవాలుగా చిత్రీకరించడానికి, పాపం ప్రతిపక్ష నాయకుడుగారు పడే పాట్లు చూసుంటే బాధ వేస్తుంది . ఇప్పుడు ఇంతమంది ముందు మొత్తం హౌస్ ముందు కనపడ్డది .

( తెలుగుదేశం పార్టీ గౌరవసభ్యుల నుండి తీవ్ర అభ్యంతరం )

డా . నాగం జనార్ధన రెడ్డి (నాగర్ కర్నూలు)ః కొండూరుకు వెళ్లి వాస్తవాలు చూచి వచ్చాము .

డా . వై . ఎస్ రాజశేఖర రెడ్డి ః ఇప్పుడే ~~ఈ~~ హౌస్‌లో కనపడ్డది .

మిస్టర్ స్పీకర్ ః నో రన్నింగ్ కామెంటరీస్ నౌ ప్లీజ్ . దట్స్ ఎనఫ్ .

డా . వై ఎస్ రాజశేఖర రెడ్డి ః అధ్యక్షా, ఇష్యూను క్లారిఫై చేద్దామని నేను లేస్తే మధ్యలో రన్నింగ్ కామెంటరీ చేసినవాడు ప్రతిపక్ష నాయకుడు అవునా కాదా ? ప్రతిపక్ష నాయకుడు రన్నింగ్ కామెంటరీ చేస్తే, అరే నువ్వు మాట్లాడవయ్యా అని నేను కూర్చున్న విషయం వాస్తవమా కాదా ?

తరువాత, కొంత చర్చ జరిగిన తరువాత మరలా ముఖ్యమంత్రి గారు లేచి 'అన్ పార్లమెంటరీగా గానీ, తప్పుగా గానీ మాట్లాడి ఉంటే నేను విత్‌డ్రా చేసుకొంటాను' అనే మాట కూడా చెప్పారు. So, Unconditional గా అని కూడా చెప్పారు. అందువల్ల నేను మనని చేసేదేమంటే, ఇరుపక్షాల వారు కానీ, ప్రతిపక్ష సభ్యులు కూడా సభని హుందాగా నడుపుకోడానికి ప్రయత్నం చేయాలి. బాధ్యత మాకు లేకుండా ఎవడి నెత్తినో నెట్టి, మీరు మాత్రమే సభని సగౌరవంగా నడపాలి, మేము పాలకపక్షంగా సభలో మా ఇష్టం వచ్చినట్లు బిహేవ్ చేసే విధంగా ఎప్పుడూ ప్రయత్నం చేయలేదు. ఒక మాట మనవి చేస్తున్నాను. ఒక మాట అభ్యంతరం గా వారికి కనిపించవచ్చు. ప్రతిపక్షనాయకుడు ఔనా, కాదా.

ఉ.11.40

మామూలుగా మనం వాడుకలో కాదు, జనరల్‌గా కూడా ప్రతిపక్ష నాయకులు మేల్ అయినపుడు ప్రతిపక్ష నాయకుడు అంటాము. ఒక వేళ లేడీ అయితే .................

(అంతరాయం )

ఓకే ఓకే. సార్. అంతకంటే ముందు, దానికంటే ముందు చేసిన ★ అంతే కదా? దానికే ముఖ్యమంత్రి గారు చెప్పారు. అలాంటిది ఏదైనా ఉంటే నేను చూసిన తర్వాత నేను విత్‌డ్రా చేసుకుంటాను, అన్ కండీషనల్‌గా అని చెప్పిన తర్వాత దాని మీద చర్చ కొనసాగింది. నేను మనవి చేసేది ఒకటే , ఎవరు మాట్లాడినా

(అంతరాయం )

సార్, నా మనవి ఒక్కటే , ముఖ్యమంత్రి గారు, మాజీ ముఖ్యమంత్రి గారు ప్రతిపక్ష నాయకులు, వారు కూడా అనుభవం కలిగినటువంటి వారు. వారు కూడా హుందాగా ఉండేలా ప్రయత్నం చేయాలి. ఒక ముఖ్యమంత్రిని ఆ కుర్చీకే అవమానం అని గానీ, లేదూ ★ చేష్టలనీ ఒక్కసారి కాదు, ఇదివరలో కూడా అన్నారు. సో ఇక అభ్యంతరం తీసుకోవడం మొదలు పెడితే, ప్రతి మాటకూ, ప్రతిదానికీ అభ్యంతరాలు వస్తాయి. అందువల్ల మీరు ఆదేశించినట్లుగా జరిగింది ఏదో చదివి వినిపించాను. మీరు నిర్ణయం తీసుకుని కార్యక్రమాలను సజావుగా నడిపించడానికి ప్రయత్నం చేయాలని కోరుతున్నాను.

(అంతరాయం )

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, మిగతావి చదివి వినిపిస్తాను.

( గౌ. టిడిపి సభ్యులు డా. ఎన్. జనార్దన రెడ్డి నుంచి అంతరాయం)

అక్కర్లేదా? వద్దా ? వద్దు అంటే ఆపి వేస్తాను. రామకృష్ణుడు గారు నమస్కారం పెట్టి చెప్పక్కర్లేదు. ఇంతవరకూ చదివి ఆపి వేస్తున్నాను. చాలు జరిగింది. అంటే రామకృష్ణుడు గారి పట్ల గౌరవం ఉంది. వారు చేతులెత్తి నమస్కరించి ఇక వద్దు అండీ అన్నారు.

MR. SPEAKER: So, the entire sequence of events which happened have been brought to the notice of the House. The House has been informed about it. The whole script has been read out by the Legislative Affairs Minister and a copy of it will be given to the Opposition Leader and also rest of the Floor Leaders. In that, if there is any un-parliamentary, it will be expunged from the record. I would advise the entire House that in future, either from Ruling side or from Opposition side, when a Member is speaking, running commentary business has to be stopped. When a Member is speaking he is entitled for the mike as per the direction of the Speaker. If there is anything objectionable, you kindly raise it through 'No objection' or through 'Point of Order', but don't make running commentary. Running commentary has been the main cause of concern for these interruptions. I am not saying - this side or that side whichever side - especially when the Leader of the House is speaking or when the Leader of Opposition is speaking, and for that matter, even other Members, if running commentary is made, the flow is affected and there will be a lot of pandemonium and the expression of the Member at times could get disturbed and leads to such situations. I appeal to all the Hon'ble Members. Kindly leave it. We will also try to be restraint whenever we speak so that ultimately the dignity of the House and the responsibility of all of us will be upheld. Let us try to ensure that the House conducts itself in the way it is supposed to be. Now, rest of the ......

( అంతరాయం )

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి: అధ్యక్షా, దురదృష్టకరం, ఏదైనా సమయాన్ని మనం పాటించడం అనేది చాలా అవసరం . ( తెలుగు దేశం పార్టీని ఉద్దేశించి ) ప్రతి చోటా దయచేసి ఆ రన్నింగ్ కామెంటరీలు ఇప్పటికి అయినా ఆపండయ్యా. మొదలు పెడుతూనే రన్నింగ్ కామెంటరీలు తప్ప మరొకటి ఉండవు.

( అంతరాయం )

MR. SPEAKER: I said, it applies to everyone - from the Congress side or from the TDP side and all sides.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి : స్పీకర్ గారూ నేను మాట్లాడక ముందు నా వెనుక నుంచి మాట్లాడిన ఆయన ఏమి కామెంట్ చేశారో, ఆయనకు మైకు ఇవ్వండి. ఆయన మాట్లాడతారు.

SRI N. KIRANKUMAR REDDY: My humble submission is, మాట్లాడేటప్పుడు లెట్ హిం కంట్రోల్ హిజ్ టంగ్ అని చెప్పాను. It is not un-parliamentary. It is not against the rules. ఇప్పుడు రెచ్చగొట్టేది లీడర్ ఆఫ్ ది అపోజిషన్ అని చెప్పడానికి 'Let him control his tongue' అని చెప్పాను. It is not un-parliamentary.

SRI AKBARUDDIN OWAISI: Speaker Sir, the Hon'ble Legislative Affairs Minister has read out what has happened and who has spoken what. Was any word which was used un-parliamentary or not? If it was, is it going to be expunged or not. The question is not that. Whether they keep quiet and they want the House to go. The question is whether the word that was used is un-parliamentary or not. What does the rule book say. The rule book is very clear - Subash C Kashyap. Chapter No. 24 deals with withdrawal of the un-parliamentary word. When the Chair holds that a particular word or expression is un-parliamentary, it should immediately be withdrawn without allowing any debate on it. But we have already a debate - Fine. If a Member refuses to withdraw a particular word or expression held to be objectionable by the Chair, he may be asked to withdraw from the House or a motion for suspension from the service of the House is moved. This is very clear from this Book. If the word used was held to be un-parliamentary, it is the responsibility of the Member to withdraw that word. The House should not proceed ahead without attending to such un-parliamentary word. This is a very bad precedent. I have a strong objection for this as far as my Party is concerned because firstly I am the Member of this House. Being a Member of this House, it is the responsibility of each Member to hold the dignity of this House. When somebody is not holding dignity, the other side says, 'No Sir. It is very sad.' I feel that both the Congress and the Opposition are playing for gallery. Their expression and their views are for the gallery and not for this House and not for dignity of this House. I don't want anybody's reply Sir. Was there any un-parliamentary word or not? If it was there, is the Member going to withdraw it or not?

MR. SPEAKER: Mr. Owaisi, you have made your point very clear. You have also quoted from the book of Mr. Subash C Kashyap who has been a very experienced Secretary General with a lot of Parliamentary practices. Through the best of his wisdom he has written this Book which we normally quote here and it is a good example to be emulated. Now, in this particular incident whatever has been termed as un-parliamentary would be expunged. Now, the question is what are the words which have been termed as un-parliamentary. Now, these have to be expunged and the Member has to be given an opportunity to express as to what he wanted to say. Going through the entire debate and going through the expressions from both sides where it has been agreed that there have been certain deviations and certain words which have come out, that matter will definitely be examined and expunged. The Hon'ble Members made it very clear that they have no intention to use any un-parliamentary words, and if ever they have used - they have expressed themselves in a way which I treat as withdrawn.
ఉ.11.50

But, nevertheless to set the records of the Assembly proceedings straight, I need time to go through the entire proceedings relating to particularly this issue and to find the expressions of un-parliamentary in the whole debate. In accordance with the reference books made available from the Lok Sabha, which would give us guidance, I will examine the same and if any words were found to be un-parliamentary, the same would be

expunged from the records. We will now leave the matter here. The whole spirit of this august House is to ensure that such incidents do not take place in future which lead to a situation where we all tend to loose the valuable time of the House. We will try to ensure that this House functions in that direction with all your cooperation. At the same time, I did not mean to say that I totally agree with you.

SRI AKBARUDDIN OWAISI: Mr. Speaker, Sir, according to this important book, any Hon'ble Member while speaking on the Floor of the House should avoid expression of cheap words and it is the responsibility of every Hon'ble Member to protect the dignity of this august House. I want to go on record that as far as my Party is concerned, we feel that if any un-parliamentary words were found used by anybody, either from the Treasury Benches or from the side of the Opposition Parties, need to be withdrawn un-conditionally. The entire House desires to know from the Hon'ble Chair as to whether any un-parliamentary words were used or not because your kind selves did take a very right decision by adjourning the House for nearly forty five minutes. But, I would like to know from the Chair that during the course of the period of the adjournment of the House, as to whether any un-parliamentary words were found or not because the Hon'ble Chief Minister has stated that "Yes", if any un-parliamentary words are used, I have no objection to withdraw the same un-conditionally". The question arises here is that is there any un-parliamentary word or not. It is for your kind selves to give a direction in this regard, because the Hon'ble Chief Minister has stated "if he has used any un-parliamentary word, he would withdraw it un-conditionally". If any un-parliamentary words were used during the course of their speeches, both the sides, they should be withdrawn. There ends the matter. It is quite simple.

MR.SPEAKER: Yes, Mr. Owaisi garu, I have taken your point in a very right way and also appreciate your concern that the expressions to be used in the House should be strictly adhered to the normal parliamentary practices and if there are any deviations, as the Speaker, it is my bounden duty to ensure that such deviations (un-parliamentary expressions) do not form part of the proceedings of the House and that the delinquent Members who indulges in such act will be given an opportunity to correct himself. Now the question here is that the identification of un-parliamentary expressions by the both the sides. I am in the process, which I said just now, and assure the House that definitely the records will be set right and whatever the un-parliamentary expressions were found, would be expunged from the records.

SRI AKBARUDDIN OWAISI: Mr. Speaker, Sir, this side they said something and kept quiet and that side they said something and kept quiet and that they want that the proceedings of the House should continue. Sir, it is very sad. It is the responsibility of everyone who sat here to protect the dignity of the House.

MR.SPEAKER: Yes as you said just now, the proceedings of the House cannot be continued in that way. As I said earlier, definitely, the un-parliamentary words would be expunged from the records.

SRI AKBARUDDIN OWAISI: Mr. Speaker, Sir, it is neither the Hon'ble Chief Minister nor the Hon'ble Leader of the Opposition, but it is the honour of the Chair which is questioned here. Un-parliamentary words are used in this House and they need to be withdrawn.

MR.SPEAKER: Mr. Owaisi, I do appreciate your assistance. However, I have made it abundantly clear that in order to find the expressions of un-parliamentary, by going through the reference books, I will inform the House and whatever the un-parliamentary words are found in the entire debate, would be expunged from the records.

SRI K. ROSAIAH: Mr. Speaker, Sir, I share the concern of Mr. Akbaruddin Owaisi. అధ్యక్షా, హౌస్ ఎడ్జర్న్ కాబోయే ముందు, గఫూర్‌గారు మాట్లాడిన తరువాత వారు ఏమన్నారంటే, 'అధ్యక్షా, అసలు విషయం ప్రక్కనపెట్టి ఇదంతా ఏమిటి' అని వారు అడిగారు. డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి, 'అధ్యక్షా, నేనైతే ప్రతిపక్ష నాయకుడుగారినిగురించి ఏ ఒక్క అన్‌పార్లమెంటరి మాట నాకు తెలిసి అనలేదు. ఒకవేళ ఏదైనా మాటల ఫ్లోలో దొర్లి ఉండి ఉంటే దయచేసి మీ రికార్డ్స్ చూపించండి, I will withdraw unconditionally' అని అన్నారు. This is what he said. అందుకనే ఇప్పుడు నేనేమి అంటున్నానంటే ముఖ్యమంత్రిగారి వైపునుండి, సభానాయకుడి వైపునుండి మాట్లాడుతూ 'నాకు తెలిసి ఏమి అనలేదు, ఒకవేళ దొర్లి ఉంటే అది అన్‌పార్లమెంటరి అయితే రికార్డ్స్ చూపించండి, I will withdraw unconditionally' అనే మాట చెప్పారు. అదే సమయంలో ప్రతిపక్ష నాయకులు వాడిన మాటలు ఎంతవరకు సబబుగా ఉన్నాయనేది ఆలోచించాలి. వారు ముఖ్యమంత్రిగారిని, 'మీరు ఆ కుర్చీలో కూర్చోవటం గౌరవం కాదు' అని అన్నారు............

(తెలుగుదేశంపార్టీవైపునుండి అంతరాయం)

ఇప్పుడే తమరు ఎవరు మాట్లాడుతున్నప్పటికీ రన్నింగ్ కామెంట్రి చేయటం మంచిది కాదని చెప్పారు. అయినప్పటికీ రన్నింగ్ కామెంట్రీ ఆగదు. వారు కూడా ప్రాపర్‌గా రియాక్ట్ అయ్యి మేము చెప్పినట్లే చెప్పుకోవచ్చు. ఏదేమైనా ఈ విషయాన్ని తమ నిర్ణయానికే వదిలిపెడుతున్నాము. ముఖ్యమంత్రిగారి వైపునుండి అన్న మాటలను స్క్రిప్ట్ చదవటంద్వారా విన్పించాను. Before the adjourment of the House వారు ఈ మాట చెప్పటం జరిగింది.

SRI AKBARUDDIN OWAISI: Mr. Speaker, Sir, so as to protect the dignity of the august House, I request both the sides to withdraw the un-parliamentary words un-conditionally.

(Interruptions)

Both the sides, they are adamant.

MR.SPEAKER: The question of ego should not come at all in the picture.

శ్రీ నోముల నర్సింహయ్య: ఈ విషయాన్ని మీకు వదిలిపెడతాము, మీరు తరువాత చెప్పండి. ఇప్పుడు హౌస్ నడపండి.

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, సభా సమయం వృథా అవుతుందనే ఉద్దేశ్యంతో, నెక్ట్స్ ఎజెండాలోకి వెళ్లాలనే ఉద్దేశ్యంతోనే అయిన గొడవను అంతా ప్రక్కనపెట్టి వారి విజ్ఞతకే వదిలేస్తామని మా పార్టీ అధ్యక్షులవారు చెప్పటం జరిగింది. లెజిస్లేటివ్ ఎఫైర్స్ మినిస్టర్‌గారు జరిగినది అంతా చదివి విన్పించారు. అక్బరుద్దీన్‌గారు చెప్పిన దానిపైన తమరు కూడా చెప్పారు. దీనిని ఇంతటితో వదిలివేయటం మంచిది. కిరణ్‌కుమార్‌రెడ్డిగారు మరల రికార్డ్స్‌లోకెళ్లి control the tongue of the Opposition Leader అనటం ఏమి పద్ధతి అధ్యక్షా?

మీ విజ్ఞతకే వదిలేస్తామని చెప్పిన తరువాత ఆయన లెగవటం, ముఖ్యమంత్రిగారులేచి ఆయన ఏమి చెబుతారో వినండని చెప్పటం, వారు ఈవిధంగా మాట్లాడటం చూస్తుంటే టైమ్ వృథా చేయటం అనేది ఎవరి లక్ష్యంగా కన్పిస్తుందో ఒక్కసారి పరిగణనలోకి తీసుకోవాలి. ఇది మంచి పద్ధతి కాదు. మేము ఈ సబ్జెక్ట్‌ను క్లోజ్‌చేసి నెక్ట్స్ ఎజెండాకు వెళదామని అనుకున్నప్పుడు లెజిస్లేటివ్ ఎఫైర్స్ మినిస్టర్‌గారు చదివి విన్పించారు, దానిని కూడా అక్కడితో వదిలేయమన్నాము. నెక్ట్స్ ఎజెండాకు వెళదామంటే మరల ఆయన లేచి control the tongue of the Opposition Leader అంటున్నారంటే ఈ హౌస్ ఎక్కడకు పోతుంది? మీ నిర్ణయానికి వదిలేస్తున్నాము. మీరు నిర్ణయం తీసుకోండి. హౌస్ నడపండి, నెక్ట్స్ ఎజెండా టేకప్ చేయండి.

శ్రీ కె. రోశయ్య: ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ కొన్ని అన్‌పార్లమెంటరి మాటలు మాట్లాడారని అభ్యంతరాలు వచ్చి సభ కొంత ఆవేశకావేశాలకు లోనై సభను ఎడ్‌జర్న్ చేయటం జరిగింది. స్క్రిప్ట్ పూర్తిగా చదివి విన్పించాను. 'అలాంటి పదం వాడలేదు, వాడి ఉంటే రికార్డ్స్ చూపించండి నేను అన్‌కండిషనల్‌గా విత్‌డ్రా చేసుకుంటాను' అని చెప్పారు. అదే మాట, అటు వైపునుండి ప్రతిపక్ష నాయకులు వాడిన భాషలో దొర్లిన పదాలు ఏవైతే ఉన్నాయో వాటిని తాను కూడా రికార్డ్‌చూసి అన్‌కండిషనల్‌గా విత్‌డ్రా చేసుకుంటానని చెప్పి ఉంటే సమస్య పరిష్కారం అవుతుంది. రికార్డ్ చూడవలసిన పనిలేదు, మీరు లేచి నేను విత్‌డ్రా చేసుకుంటానంటే సరిపోతుంది.

MR.SPEAKER: Yes, I will close the issue here itself.

SRI AKBARUDDIN OWAISI: That is the reason why they are not withdrawing the un-parliamentary words that they had used.

(Interruptions)

Both the sides, they are playing with the dignity of the House. They are only playing for the sake of Gallery. How can the responsible Minister give a statement like this? It is very bad.

మ.12.00

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడుః ఈ హౌస్ హుందాతనాన్ని కాపాడాలి అధ్యక్షా. ఇప్పుడే రోశయ్య గారు అన్నీ మాట్లాడుతున్నారు. నేను అడుగుతున్నాను. మీరు రూలింగ్ ఇవ్వండి. పార్లమెంటరీ డెమోక్రసీలో ఏది అన్‌పార్లమెంటరీ అనేది క్లియర్‌గా ఉంది. మీరు రూలింగ్ ఇవ్వండి. రూలింగ్ ఇచ్చినప్పుడు నేను తప్పు చేసివుంటే విత్‌డ్రా చేసుకుంటాను. ముఖ్యమంత్రి తప్పు చేసివుంటే ముఖ్యమంత్రి విత్‌డ్రా చేసుకుంటారు. మీరు రూలింగ్ ఇవ్వండి. అప్పుడే హుందాతనంగా ఉంటుంది. నేను ఏమీ మాట్లాడకున్నా ఇక్కడ హౌస్ జరగడం లేదనే ఉద్దేశంతో ఉన్నప్పుడు కూడా మీకు బుద్ధి లేదంటే కూడా నేను గమ్మున కూర్చున్నాను. ఎందుకు కూర్చున్నానంటే ఇట్లా మాట్లాడుతూ కూర్చుంటే సమయం అంతా వేస్ట్ అవుతుందని. అపోజిషన్ పార్టీ లీడర్స్ ఇక్కడున్నారు ఈ హౌస్‌లో.... మీరు కూడా ఒకసారి వినాలి. ముఖ్యమంత్రి గారు చెప్పింది ఇదే హౌస్‌లో రాసే వాళ్లకి బుద్ధి లేదు..... రెఫర్ చేయడానికి మీకు బుద్ధి లేదంటే కూడా నేను గమ్మున కూర్చున్నాను. నేను ఎందుకు కూర్చున్నానంటే..... ఆ రోజు కూడా నేను అది ఇష్యూ చేస్తే ఈ హౌస్‌లో సమయమంతా వేస్ట్ అవుతుందనే ఉద్దేశంతో కూర్చున్నాను. ఇప్పుడు కూడా నేనేమి అడుగుతున్నాను? మీరు అన్నీ చదివి వినిపించారు. నేను, ఆయన మాట్లాడిన దానిని మీరు రికార్డులలో చూస్తే బాగుంటుంది. మీరు చూశారో

లేదో నాకు తెలియదు. ఒకసారి వీడియోలలో చూడండి. ఏవిధంగా నన్ను గురించి లెయ్యి" "లెయ్యి" అన్నప్పుడు అదే నేను రెఫర్ చేసి మీరు ఈ విధంగా చేశారని అడుగుతున్నప్పుడు ఇంతవరకు వచ్చింది కాబట్టి నేను స్పీకర్ గారిని అడిగితే...... అపోజిషన్ లీడర్స్..... ఫ్లోర్ లీడర్స్ చెప్పారు. కావాలంటే మీరు స్టడీ చేయండి. రూలింగ్ ఇవ్వండి. రూలింగ్ ఇచ్చినప్పుడు ఏది అన్‌పార్లమెంటరీ అనేది ప్రజలకు తెలుస్తుంది. ఎవరు తప్పు చేశారో ప్రజలకు తెలుస్తుంది. దానికి మేం అబైడ్ అవుతాము. అది కూడా మీరు అన్నీ చూసుకునే చెప్పండి. అంతేకాదు. కావాలని వన్‌సైడ్ పోతే నాకేమీ అబ్జెక్షన్ లేదు. ప్రజలందరూ గమనిస్తూ వుంటారు. నాకు అది కూడా అబ్జెక్షన్ లేదు. రోశయ్య గారు లేచి ప్రతి ఒకసారి చెబుతున్నారు. మీరు రూలింగ్ ఇవ్వండి. నాకేమీ అబ్జెక్షన్ లేదు. మీరు రేపు ఇస్తారా లేక ఎల్లుండి ఇస్తారా ఇవ్వండి. ఈ హౌస్‌ను మాత్రం రన్‌చేయండి. అదేమాదిరిగా ఇప్పుడు ప్రతిఒకరూ ఏమేమో మాట్లాడుతున్నారు. అది కూడా ఒకసారి స్టడీ చేసి అన్నింటిపైనా ఎవరికి ఏ విధంగా చెప్పాలో, హుందాతనాన్ని ఏ విధంగా పెంచుతారో ఆలోచించండి.

డా.జి.విజయరామారావుః సర్, సభలోముఖ్యమంత్రి, ప్రతిపక్షనాయకుల మధ్య జరిగిన వాగ్వివాదం, అందులో అన్‌పార్లమెంటరీ వర్డ్స్ వాడినట్లుగా చర్చ జరిగింది. వాదోపవాదాలు జరిగిన సందర్భంగా ఈ సభను వాయిదా వేశారు. సభను వాయిదా వేయటంలో మీ ఉద్దేశం ఏమిటంటే రికార్డులు పరిశీలించి ఒకవేళ అన్‌పార్లమెంటరీ వర్డ్స్ ఏమైనా వాడివుంటే అవి చూసి వస్తాను, రికార్డ్స్ పరిశీలించి సభ ముందుపెడతామని మీరు చెప్పారు. ఇప్పుడు తేలిందా? ఒకవేళ అన్‌పార్లమెంటరీ వర్డ్స్ ఎవరైనా ఉపయోగించినా.... ఈ పక్కన కాని..... ఆ పక్కన కాని రికార్డ్స్ చూశారు కదా? ఎందుకు నిర్ణయం చేయలేదు? Now, the Hon'ble Speaker has to decide. మీరు తాత్సారం చేయడమేమిటి సార్? అటుపక్కన వారు కాని ఇటు పక్కన వారు కాని అన్‌పార్లమెంటరీ వర్డ్స్ యూజ్ చేస్తే మీరు చెప్పండి సార్..... దానిని విత్‌డ్రా చేసుకోమని అడగండి. మీరు మళ్లీ ఇంకా పరిశీలించేదేమిటి సార్? రికార్డులు ఇంకా పరిశీలించిన తరువాత చెబుతాను, తరువాత పరిశీలిస్తాను అంటే ఎట్లా?

మిస్టర్ స్పీకర్ః విజయరామారావు గారూ, దీనిలో ఇస్యూ ఏమిటంటే, you please resume your seats. Ultimately, the Chair has to decide as to which is parliamentary and which is un-parliamentary. అన్నప్పుడు కొన్ని కొన్ని శబ్దాల ఎక్స్‌ప్రెషన్ ఏవిధంగా ఉంటుందంటే .It will be looked into. అందుకొరకు to tide over this issue ఈ పరిస్థితికి రాకుండా ఉండటానికి ఒక అవకాశంహౌస్ ముందు ఇచ్చాను. ఏమిటంటే if you feel that మీరు వాడిన శబ్దాల్లో ఏదైనా అన్‌పార్లమెంటరీ వర్డ్ ఉంటే నేను విత్‌డ్రా చేసుకుంటాను అని చెబితే the matter will be resolved. I will look into it. Whatever the un-parliamentary words are found during the course of the debate, as per the reference books which are available with us and which would guide us, I will expunge them from the records. But, as the examination of each and every word consumes a lot of time, I will look into the same and let you know the same. ఒకవేళ నేను చెప్పిన దానిలో ఏదైనా అన్‌పార్లమెంటరీ వర్డ్ ఉంటే నేను విత్‌డ్రా చేసుకుంటాను అంటే there is no problem. That is what I have told you just now.

డా. జి.విజయరామారావుః ముఖ్యమంత్రి గారు చెప్పారు .....

మిస్టర్ స్పీకర్ః ముఖ్యమంత్రి గారు చెప్పారు. ప్రతిపక్ష నాయకులు మీరు రికార్డులు చూసి రూలింగ్ ఇవ్వండి అని వారు చెప్పారు. Now all the questions......

డా.వై.ఎస్.రాజశేఖర రెడ్డిః అధ్యక్షా, మొత్తం మీద సమయం 12.05 అయ్యింది. అధ్యక్షా, ఇంతవరకు తెలని విషయం ఏమిటంటే ...... నేను మాట్లాడిన మాట ....... అధ్యక్షా, ఇష్యూను క్లారిఫై చేద్దామని నేను లేస్తే మధ్యలో రన్నింగ్ కామెంట్రీ చేసినవాడు ప్రతిపక్షనాయకుడు అవునా కాదా? అన్నాను. అది అన్‌పార్లమెంటరీగా వారు భావించి they raise objection on that. అంటే నాకు అర్థమైనంత మేరకు ఇష్యూను క్లారిఫై చేద్దామని నేను లేస్తే మధ్యలో రన్నింగ్ కామెంట్రీ చేసిన ★ ప్రతిపక్షనాయకుడు అవునా కాదా ..... "కామెంట్రీ చేసిన★ " అనేదానికి అబ్జెక్షన్ చేస్తున్నట్లుంది వాళ్లు ..... (అంతేసార్ అని వినిపించింది అధికార పక్షం వైపు నుంచి ....) అంతేకదా ..... అధ్యక్షా, నేను మళ్లీ ఒక మనవి చేస్తున్నాను. చేసినవాడు ప్రతిపక్ష నాయకుడు అవునా కాదా అన్నప్పుడు నాకు తెలిసి తెలుగు గ్రామర్ ప్రకారం నూటికి నూరుపాళ్లూ కరెక్టే. అయినా దానికి వారు అబ్జెక్షన్ తీసుకున్నప్పుడు నేను అన్‌కండిషనల్‌గా దానిని విత్‌డ్రా చేయటానికి నాకు ఏవిధమైన అభ్యంతరం లేదు. దానిని రెయిజ్ చేసి ..... అధ్యక్షా, ఇష్యూను నేను క్లారిఫై చేద్దామని నేను లేస్తే మధ్యలో రన్నింగ్ కామెంట్రీ చేసినవారు ప్రతిపక్షనాయకులు అవునా కాదా అని చదవమంటే నాకు ఏవిధమైన అభ్యంతరం లేదు. అదేవిధంగా యు టేకప్ ..... నాకు ఏమీ అబ్జెక్షన్ లేదు. అధ్యక్షా, ఇదే కాంటెక్స్ట్‌లో ప్రతిపక్షనాయకుడు నన్ను గూర్చి కామెంట్ చేస్తే నా జెష్చర్స్‌ను గురించి ★ లిచేష్టలు అన్నాడు. అది అన్‌పార్లమెంటరీ అవునా కాదా? మీరైనా డిసైడ్ చేయండి. లేకపోతే ఆయనకైనా విత్‌డ్రా చేసుకోమని చెప్పండి ..... అధ్యక్షా, అంతకంటే ముందు కూడా నేను మాట్లాడిన మాట ..... దయచేసి చర్విత చర్వణం అయినా కూడా చెప్పకతప్పదు. అంతకుముందు ఆయన గురించి మాట్లడుతూ మీరేమైనా మాట్లాడతారా మాట్లాడండి సార్ ....... మీరూ మాట్లాడండి సార్ ...... నేను మీరు మాట్లాడిన తరువాత మాట్లాడతాను అని చెప్పి అంటే ...... దానికి కూడా ఆయనకు ★ అయ్యింది. మీరు అంటే ★ అయ్యిందో ...... సార్ అంటే ★ అయ్యిందో నాకు తెలియదు కాని మీరు మాట్లాడండి సార్ అని చెయ్యి ఇట్లా అంటేకూడా అది ★ చేష్టగా కనపడ్డది. అది భాష కానట్లో, లేదా హుందాతనంకానట్లో అనిపించింది. దాని గురించి కొంత క్లారిఫై చేస్తే ..... బాగుంటుంది. అమాయకులమండీ ..... మేం పెద్దగా తెలిసినవాళ్లం కాదు ...... ఆయనను క్లారిఫై చేయమని చెప్పండి. ఆయన చేయకపోతే కనీసం మీరైనా చెప్పండి.

శ్రీ ఎమ్.ఎ.గఫూర్ః ఏమిటి సార్ ఇది? .... వాళ్ల మధ్యలో సభా సమయం వృథా అవుతున్నది. రెగ్యులర్ బిజినెస్ ఎప్పుడు జరగాలి సార్? ..... సభను రన్ చేయండి సార్ ....

మిస్టర్ స్పీకర్ః గఫూర్ సాబ్ we have reached to a stage wherein we need to close the issue. చంద్రబాబు నాయుడు గారూ the question here is ★ చేసినట్లుంది అనే వర్డ్ గురించి as per the parliamentary references, మనం ఏవైతే బుక్స్ రెఫర్ చేస్తామో దానిలో it is very clear దానిలో "it is called as ridiculous"

(శ్రీ డి. నరేంద్ర కుమార్ నుంచి అంతరాయం )

నేను మాట్లాడేటప్పుడు స్పీకర్ సర్, స్పీకర్ సర్ అని మధ్యలో డిస్టర్బ్ చేస్తారేమిటి? మీరు దయచేసి కూర్చోండి Now, I want to close the matter. దానిని ఇంగ్లీష్‌లో ట్రాన్స్‌లేట్ చేస్తే రిడిక్యులస్ అవుతుంది.

శ్రీ పి.కేశవ్ః ఎవరు ట్రాన్స్‌లేట్ చేశారు సార్? ...... ఎవరు చేయాలి? అన్ పార్లమెంటరీ ఎక్స్‌ప్రెషన్స్ అనే బుక్ ఉంది.

మ. 12.10

MR. SPEAKER: దాన్ని ఇంగ్లీష్‌లోకి ట్రాన్స్‌లేట్ చేస్తే 'ridiculous' అవుతుంది. అన్‌పార్లమెంటరీ ఎక్స్‌ప్రెషన్స్‌కు సంబంధించి ఒక బుక్ వుంది. I have a book on that. I have gone through it. అందుకే it is called ridiculous. Ridiculous అనే పదాన్ని మనం సాధారణంగా బయట ఉపయోగిస్తే, it is not termed as anything bad, but if the word is used in the House, it is termed as unparliamentary. And this is given in Unparliamentary Expressions - Lok Sabha Secretariat, 2004. అందుకే నేను చెప్పాను, these are the expressions which come at times where..... మనమందరమూ గౌరవ సభ్యులం, నాలుక జారడం అనేది అందరి విషయంలో జరుగుతుంది. అటువంటి సందర్భం వచ్చినపుడు మనమెవ్వరమూ ప్రిస్టేజీకి పోకుండా ......... ఎందుకంటే, the House is paramount. The House is supreme. అందుకే ఎప్పుడైనా హౌస్‌లో నాలుక జారినపుడు వెంటనే రెక్టిఫై చేసుకుని ముందుకు పోవడానికి ప్రయత్నం చేయాలి. అన్‌పార్లమెంటరీ పదాలను ఉపయోగించినపుడు వెంటనే విత్‌డ్రా చేసుకుంటే, the whole matter will be solved. Let us not get too technical. Let us just go by the spirit of it to ensure that parliamentary practices are in the highest esteem. ఈ ఎక్స్‌ప్రెషన్స్ ఏవైతే ఉన్నాయో , వాటికి సంబంధించి I request that the Hon'ble Members that in future ఇటువంటి సందర్భాలు వచ్చినపుడు I would appreciate if Members come forward and say అన్‌పార్లమెంటరీ పదాలను వాడినపడు I am willing to withdraw అని చెప్పడం వల్ల అది అక్కడికక్కడే సమసిపోతుంది. Unparliamentary expression ఏమిటన్నది నేను స్వయంగా నిర్ణయం చేయడం కాదు, I will be guided by text of books. ఆ ఎక్స్‌ప్రెషన్స్‌ను బుక్‌లో చూసి it will be deleted. నేను వాడిన పదం అన్‌పార్లమెంటరీ అయితే సదరు పదాన్ని రికార్డుల నుంచి తొలగించండనో, లేకపోతే విత్‌డ్రా చేసుకుంటున్నాననో ఒక మాట హౌస్‌లో చెబితే ఎవరి ప్రిస్టేజీ తగ్గేదీ లేదు. In fact, it will raise the prestige of the House. This is what I would like to say.

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, నేను డీటెయిల్డ్ లిటరేచర్‌లోకి వెళ్లడం లేదు. ఇదే హౌస్‌లో అక్బర్‌గారు రెయిజ్ చేసిన తర్వాత రెండు, మూడు రోజులు పడుతుందని మీరన్నారు. అయితే ముఖ్యమంత్రిగారు చెప్పిన తర్వాత మీరు రెండు నిముషాలలో డిసైడ్ చేశారు. చాలా సంతోషం . ఎందుకంటే, ఈ హౌస్‌లో ............

మిస్టర్ స్పీకర్ : చంద్రబాబు నాయుడుగారూ, మిమ్ములనో ఎవరినో నేను తప్పుబట్టడం లేదు. The only thing I said was you have to see the spirit. One minute. I will not stop you. You see, I made it very clear at the beginning itself that I will go through the entire text. There are certain words for which I have already found an answer. It will take time to go through the entire text అని చెప్పాను. So, in the larger interest, going by the spirit of it, I have said. Kindly, whoever feel that they have expressed anything unparliamentary, just they should withdraw it. We will just leave it here.

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు ః మావాళ్లు చెబుతున్నారు ఇదే హౌస్‌లో మీరు కూడా రిడిక్యులస్ అనే పదాన్ని వాడారని. రికార్డులు ఒకసారి చూస్తే తెలుస్తుంది మీరు కూడా ఆ పదాన్ని వాడుతున్నారని.

మిస్టర్ స్పీకర్ ః నేను ముందే చెప్పాను, పొరపాటు అన్నది అందరి విషయంలో జరుగుతుందని. నేను ఇక్కడ కూర్చున్నంత మాత్రాన నాలుక జారడం జరగదని నేను అనడం లేదు కదా . If at all anything happens, we all have to take it in the right spirit. We have to go only in the right spirit.

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు ః అధ్యక్షా, ఇక్కడ రెండు విషయాలున్నాయి. ఒకటి – ఏది అన్‌పార్లమెంటరీ, అసెంబ్లీలో అటువంటి gestures మనం ప్రదర్శించాలా లేదా అన్నది ముఖ్యమైన విషయం . నేను మిమ్ములను కోరేదేమంటే, ఆ సీక్వెన్సీ ఒకసారి చూసి, ముఖ్యమంత్రిగారు ఎలా ప్రవర్తించారు, నేనెలా ప్రవర్తించాను, ఏవిధంగా వర్డ్స్ వచ్చాయో చూసి దానిపై మీ రూలింగ్ ఇవ్వమని కోరుతున్నాను. ముఖ్యమంత్రిగారు చెప్పారు కాబట్టి మీరు వెంటనే చెప్పారు. రిడిక్యులస్ అనే పదాన్ని మీరు కూడా చాలా సార్లు వాడినపుడు మేమందరమూ విన్నాం, that is O.K. " చేసిన★ ప్రతిపక్ష నాయకుడు అవునా కాదా " – దీనిపై డిసైడ్ చేయడానికి మీకు సమయం పట్టింది, అదే ★ చేష్టలు అనే తెలుగు పదానికి ఇంగ్లీష్‌లో రిడిక్యులస్ అనే అర్థం వస్తుందని మీరు అన్నారో అది అన్‌పార్లమెంటరీ అన్నపుడు తప్పకుండా నేను బేషరతుగా విత్‌డ్రా చేసుకుంటాను, అందులో ఏమాత్రం అనుమానం అవసరం లేదు. ఒకసారి డిక్షనరీ చూసుకోండి, రిడిక్యులస్ అంటే ★ చేష్టలు కాదు, మా రాజేశ్వరరావుగారు చెప్పినట్లుగా హాస్యాస్పదం అని అర్థం వస్తుంది, వెరిఫై చేసుకోండి. అందుకు ఏమాత్రం సందేహం అక్కర్లేదు. ఈ హౌస్ యొక్క హుందాతనాన్ని పెంచే బాధ్యత మనందరి మీదా వుంది. ఈరోజు ఉదయం నుంచీ ముఖ్యమంత్రిగారి వెనకాల కూర్చుని ఎన్నిసార్లు ఏవిధంగా కామెంటు చేశారో మీరు చూశారు. హౌస్‌లో సమాధానం చెప్పేటపుడు, సమాధానం వదలిపెట్టి కావాలని వెనకాల నుంచి కామెంటు చేస్తున్నారు. ముఖ్యమంత్రిగారు మాట్లాడుతున్నపుడు ఆయన వెనకాల నుండి mind your tongue, Opposition Leader to mind your tongue అని Opposition Leader ను అంటే అది అన్‌పార్లమెంటరీ కాదు గానీ ★చేష్టలు అన్‌పార్లమెంటరీ అయింది. Mind your tongue, అన్నది అన్‌పార్లమెంటరీ కాలేదు. ఏదేమైనా హౌస్ జరగాలి. హౌస్‌ను కావాలని వాయిదా వే పరిస్థితి వస్తోంది. అందుకే మిమ్ములను కోరుతున్నాను, ఈ హౌస్‌ను నడిపించమని మరొకసారి కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

MR.SPEAKER : All the expressions, even 'control your tongue also' implying directly on the Leader of the Opposition , the expression and the tone will be examined and definitely, if unparliamentary, will be expunged. 100% it will be expunged. There is no doubt on that.

డా. వై.యస్. రాజశేఖర్ రెడ్డి ః అధ్యక్షా, ఇప్పుడు కూడా ఏదో తప్పుగా మాట్లాడినట్లు చిత్రీకరించడానికి ప్రయత్నం చేస్తున్నారు. Mind your tongue అని ఆయనను ఉద్దేశించి నా వెనకాల కూర్చున్న కిరణ్ కుమార్‌రెడ్డిగారు అన్నట్లుగా చెబుతున్నారు . కిరణ్‌కుమార్ రెడ్డి అన్నది control your tongue అని.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుంచి అభ్యంతరం )

అధ్యక్షా, మొత్తం మీద ఈనాటి ఇష్యూ మచిలీపట్నం పోర్టు . చాలా దురదృష్టకరమైన విషయమేమంటే, 2001 వ సంవత్సరంలో ఆనాడు అధికారంలో ఉన్న ప్రభుత్వం మచిలీపట్నం దగ్గర ఓడరేవు/ నౌకా కేంద్రం ప్రస్తుతానికి అవసరం లేదని కోల్డ్ స్టోరేజీలో పెట్టిన విషయాన్ని కన్నా లక్ష్మీనారాయణగారు చాలా విశదంగా చెప్పారు. ఆరోజు మిగిలిన నౌకా కేంద్రాలకు ప్రయారిటీ వుంది, దీన్ని వెంటనే తీసుకోవలసిన పని లేదని ఆరోజున్న ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. ఈ మధ్య కాలంలో, సంవత్సరం క్రితం అనుకుంటా, స్థానిక శాసనసభ్యుడు, స్థానిక పార్లమెంటు సభ్యుడు ఇద్దరూ కూడా మచిలీపట్నంలో నౌకాకేంద్రాన్ని నిర్మించే ఏర్పాటు చేయమని అడిగితే, దీనికి Expression of Interest పిలవడం జరిగింది. మచిలీపట్నం ప్రాంతంలో ఎక్కడైనా అనుకూలమైన ప్రదేశముంటే అక్కడ నౌకా కేంద్రాన్ని నిర్మించడానికి Expression of Interest పిలవడం జరిగింది. దాని ప్రకారం అల్టిమేట్‌గా ఒక small Consortium సెలెక్ట్ కాబడింది. వారు కొంత ప్రాథమిక పరిశీలన చేసిన తర్వాత గోగిలేరు దగ్గర నౌకా కేంద్రాన్ని నిర్మించే కార్యక్రమాన్ని చేస్తామని ముందుకు వచ్చారు. గోగిలేరు దగ్గర నౌకాకేంద్రం నిర్మిస్తే కనీసం రూ. 200 కోట్ల తక్కువ ఖర్చుతో అవుతుంది. మచిలీపట్నంతో పోల్చిచూసినపుడు గోగిలేరు దగ్గర నౌకాకేంద్రం నిర్మించడం వల్ల రూ. 200 కోట్ల వరకు తక్కువ ఖర్చు కావడమే గాకుండా నిర్వహణలో కూడా రూ. 10 కోట్ల ఖర్చు తక్కువ వుంటుంది. ఆవిధంగా నిర్మాణం, నిర్వహణలో తేడా వుంటుంది.

మ.12.20

కాని స్థానికంగా ఒక సెంటిమెంట్ ఉంది. మచిలీపట్నం పోర్టు కొన్ని శతాబ్దాలుగా ఉన్న చిన్న పోర్టు. దానిని పెద్దగా చేయాలని మచిలీపట్నవాసులకు చాలా గట్టి కోరిక ఉంది. ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఇంట్రెస్ట్‌లో ఎవరినైనా ఒకరిని ఫైనల్‌గా సెలక్ట్ చేయడం జరుగుతుంది. గోగిలేరు కాకుండా మచిలీపట్నానికి దగ్గరలో సెలెక్ట్ చేయడానికి ప్రయత్నం చేయమని కోరాము. వారు దీనికి సంబంధించిన పరిశీలన చేసే కార్యక్రమంలో ఉన్నారు. ఒకటి, రెండు నెలల క్రితం నేను ఏలూరు వెళ్లాను. అప్పుడు సిపిఐ, సిపిఎమ్, కాంగ్రెసు పార్టీ వారు, తెలుగుదేశం పార్టీ మున్సిపల్ ఛైర్మన్ నన్ను కలిసి మచిలీపట్నం అంటే సెంటిమెంట్ ఉందని, పోర్టు అక్కడే ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది. మా శాసనసభ్యుడైతే చాలా గట్టిగా 20సార్లు చెప్పారు. దీనికి సంబంధించి టెక్నికల్ ఎవాల్యుయేషన్ చేయమని చెప్పాను. గోగిలేరు కాకుండా పెద్దపట్నం దగ్గర పోర్టు నిర్మించడానికి అవకాశం ఉందని అన్నారు. అక్కడ కూడా చూడమని చెప్పాను. సాంకేతికంగా ఏది మంచిదో చూడాలి. ఇష్యూ కాని దానిని ఏవిధంగా ఇష్యూ చేస్తారో ఒక మాట చెప్పదలచుకున్నాను. గోగిలేరులో నిర్మించాలనేది 2001లో టెక్నికల్ రైట్స్ అనే గవర్నమెంట్ ఆఫ్ ఇండియా సంస్థద్వారా ఎవాల్యుయేట్ చేస్తే, దీనికి సంబంధించిన టెండరర్ గోగిలేరులో బాగుంటుందని అన్నారు. వెంటనే కొన్ని పార్టీల వారు ఏదో విధంగా ప్రభుత్వం పైన, మా పైన బురద చల్లే కార్యక్రమం చేస్తున్నారు. గోగిలేరు దగ్గర నా కుమారుడు, విజయవాడ ఎమ్.పి. రాజగోపాల్‌కు భూములున్నాయని రకరకాలుగా బురద చల్లే కార్యక్రమం చేస్తున్నారు. మంచిపని చేస్తుంటే అభినందించనక్కరలేదు కాని ప్రతి చోట ఏదో విధంగా బురద చల్లే కార్యక్రమం చేస్తున్నారు. అటువంటి పరిస్థితి వస్తే సాంకేతిక పరమైన నిర్ణయం తీసుకోవలసి వస్తుంది కాని మేము భూములు కొన్నామని మా మీద అన్యాయం మాట్లాడడం ఏమైనా పద్ధతా? అంటే సిపిఐ, సిపిఎమ్ పార్టీల వారు మేము ఆ విధంగా మాట్లాడలేదని అన్నారు. వేరే వారు అన్నారు. సాంకేతిక పరంగా మచిలీపట్నంలో, గోగిలేరు వీలు కాకపోతే పెద్ద పట్టణంలో వీలు అవుతుందని అంటే దాని ప్రకారం చేస్తాము. మీరు టెండరర్, అఖిలపక్షం అందరూ కలిసి కూర్చుని ఒక ఆలోచనకు వచ్చి ఎక్కడ నిర్మించాలంటే అక్కడ పోర్టు నిర్మిస్తాము. మచిలీ పట్నం అంటే ఎక్కువ ప్రేమ, గోగిలేరు అంటే తక్కువ ప్రేమ లేదు. అన్ని పార్టీల వారు వద్దు అంటే పోర్టు ఆపడానికి ప్రయత్నం

చేస్తాము.  నాన్ ఇష్యూను ఇష్యూ చేయవద్దు.  కాంట్రవర్సీ లేని చోట కాంట్రవర్సీ చేయవద్దు.  మీరు, మేము, అందరం కలిసి ఏదైనా ఒక ప్రాంతాన్ని అభివృద్ధిపథంలో కొత్తగా నిర్మించే కార్యక్రమం ఉంటే చేద్దాము . మచిలీపట్నంలో నిర్మించండి, లేకపోతే వద్దంటే అది కూడా ఆలోచన చేస్తాము.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు , మంత్రిగారు చెప్పిన దానిలో , ఆ రోజు కూడా కార్గో ఎక్కువగా లేదని  మచిలీపట్నంలో పెట్టాలని అన్నారు.  అదే ముఖ్యమంత్రిగారు కూడా చెప్పారు. మంత్రిగారు దానిని వక్రీకరించడానికి ప్రయత్నం చేశారు.  సిఎమ్‌గారు ఏదో ఫైల్‌లో అన్యాయం చేశామని మాట్లాడారు.  ముందు ఏమి మాట్లాడారో చూసుకోండి.  స్పీకర్‌గారికి మొత్తం తెలుసు.  మరల కాంట్రవర్సీలోకి పోదలచుకోలేదు.  89 రోజుల నుండి మచిలీపట్నంలో ఆందోళన జరుగుతుంది.  ప్రాజెక్టు రావాలి, పోర్టు రావాలి .  కొంత డిస్టెన్సు కూడా ఉంది.  ట్రెయిన్, నేషనల్ హైవే, మచిలీపట్నానికి ఉన్నాయి.  వారు చెప్పినట్లు గోగిలేరుకు అయితే 33 కి. మీ. ఉంది.   రైట్స్ సంస్థ ఒక రిపోర్టు ఇచ్చారని అంటున్నారు.  అడిషినల్ ఇన్‌వెస్ట్‌మెంట్, అడిషినల్ ఇన్‌కమ్ వస్తుందని చెప్పారు.  ఆల్ పార్టీ మీటింగ్‌కు పిలిచి సెంటిమెంట్‌తో ఉండే ఇష్యూ, మచిలీపట్నం డెవలప్‌మెంట్‌కు సంబంధించిన ఇష్యూ ఉంది.  ఇంపార్షియల్‌గా అందరినీ కూర్చోపెట్టి అవసరమైతే సబ్సిడీ ఇవ్వండి.   అందరితో మాట్లాడి చేయండి.  మేము కూడా పూర్తిగా సహకరిస్తాము.  ఆ విధంగా  సెంటిమెంట్‌ను దృష్టిలో పెట్టుకొని ముందుకు వెళ్లమని గవర్నమెంట్‌కు విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణః  అధ్యక్షా, సమస్యను జటిలం చేయవద్దని అంటూనే, మరల ఒక మాట అని కూర్చుంటే ఎలా?  మంత్రిగారు వక్రీకరించారని అన్నారు.  ప్రతిపక్ష నాయకుడుగారు మాట్లాడుతూ ఏముందో చదివి వినిపించమన్నారు.   చదివి వినిపించాను.   చదివిన దానిని వక్రీకరించడానికి ఈ హౌస్‌లో క్లియర్‌గా రిటెన్‌గా ఉన్న దానిని మంత్రిగారు చదివిన దానిలో ఏమి లేదు అన్నారు.  ఎవరు వక్రీకరించారు?  నేనా, ప్రతిపక్ష నాయకుడుగారా?  ఆయన ఒక పెద్ద మనిషి తరహాగా మాట్లాడితే ఈ సమస్య రాదు.   మంత్రిగారు వక్రీకరించారని అన్నారు.  ఏమి వక్రీకరించానో చెప్పమనండి.  నేను మాట్లాడుతున్న రికార్డు చూడండి.  నేను వక్రీకరించానా? లేకపోతే  ఫైల్‌లో క్లియర్‌గా వ్రాసిన దానిని కా దు అది అవాస్తవము ఆయన  సంతకం  పెట్టింది అని  అది చదివి వినిపిస్తే అది అవాస్తవమని చెబితే అది వక్రీకరించడమా?

మ. 12.30

ఆయన భాషలో, ఆయన అర్థంలో వక్రీకరించడం అంటే ఏమిటో ఒకసారి చెప్పాలని మీ ద్వారా ఆయనను కోరుతున్నాను. ఊరికే మాట్లాడకుండా కూర్చుంటే ఎట్లా?  ఆయన భాషలో నేను వక్రీకరించింది ఏమిటో ఒకసారి చెప్పమనండి. అక్కడ రాసింది నేను చాలా క్లియర్‌గా చదివాను.  మళ్లీ చదివి సభ మొత్తానికి వినిపిస్తాను.  నేను ఏమి చదివానో, నేను చదివిన తరువాత ఆయన ఏమి చెప్పాడో మీరు ఒకసారి రికార్డు చూడండి.

మిస్టర్ స్పీకర్: మినిస్టర్ గారు! ఆ ఫైల్‌లో ఉన్న నోటింగ్స్ అన్ని కూడా చదివి వినిపించారు. ఇప్పుడు ఫర్థర్‌గా ఆల్ పార్టీ మీటింగ్ గురించి అడిగారు.

శ్రీ కన్నా లక్ష్మినారాయణ:  సార్, ఆల్‌పార్టీ డెలిగేషన్ ముఖ్యమంత్రి గారిని కలిసారు.  ఆల్ పార్టీ మీటింగ్ పెట్టడానికి  మాకు అభ్యంతరం లేదు.  మీరందరూ కలిసి ఆలోచించి చెప్పండని ముఖ్యమంత్రి గారు

చెప్పారు. ఇందులో వక్రీకరించడానికి ఏమీ లేదు. మేము చాలా ఓపెన్‌గా చెప్పాము. ఇందులో ప్రభుత్వానికి ఏమి ఇంట్రస్ట్ లేదు, ఎక్కడ ఫీజిబిలిటీ ఉంటే అక్కడ, దగ్గరగా చూడమని చెప్పింది ఈ ప్రభుత్వం. దానిని రాజకీయం చెయ్యడానికి ఇంత సేపు ప్రయత్నం చెయ్యడం ఏమిటి?

MR. SPEAKER: We will have all party meeting.

శ్రీ కన్నాలక్ష్మీనారాయణ: వద్దు అన్నది వాళ్లు. కావాలని ప్రయత్నం చేసింది మేము.

MR. SPEAKER: Now we will leave it here. We will have all party meeting on this.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు (అనుబంధము -1)

` Rest of the Questions are deemed to have been answered except the Questions requested for postponement.

Both the SNQs are postponed. Now we will take up 74.

## 74వ నియమము క్రింద ప్రభుత్వము దృష్టికి తేబడిన
## అత్యవసర ప్రజాప్రాముఖ్యము గల అంశము
## “ ఏజెన్సీ ప్రాంతాలను అనుసూచిత ప్రాంతాలుగా మార్పుచేయుట ” ను గురించి

*శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్: ఏజెన్సీ ప్రాంతాలను అనుసూచిత ప్రాంతాలుగా మార్పు చేయడానికి ఎటువంటి ప్రతిపాదన లేదని సమర్పించడమయింది.

అనుసూచిత ప్రాంతాలు అంటే భారత రాజ్యాంగంలోని 5వ అనుసూచి, 6వ పేరా క్రింద రాష్ట్రపతి ఉత్తరువు ద్వారా అనుసూచిత ప్రాంతాలుగా ఉంటాయని ప్రకటించినట్టి ప్రాంతాలు అని అర్థం. " ఏజెన్సీ ప్రాంతాలు " అనే పదం స్వాతంత్ర్యం రాకమునుపు వాడుకలో ఉంది. ఇది ప్రస్తుతం వాడుకలో ఉన్న " అనుసూచిత ప్రాంతాలు " అనే పదానికి సూచాయిగా సమానమైన పదం. తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, విశాఖపట్నం లోని మునుపటి ఏజెన్సీ ప్రాంతాలను 1950, అనుసూచిత ప్రాంతాల (పార్ట్.ఏ రాష్ట్రాలు) ఉత్తరువు క్రింద అనుసూచిత ప్రాంతాలుగా ప్రకటించగా, మహబూబ్‌నగర్, వరంగల్, అదిలాబాదు జిల్లాలలోని కొన్ని ప్రాంతాలను 1950, అనుసూచిత ప్రాంతాల (పార్ట్.బి రాష్ట్రాలు) ఉత్తరువు క్రింద అనుసూచిత ప్రాంతాలుగా ప్రకటించడం జరిగింది.

ప్రస్తుతం విజయనగరం, శ్రీకాకుళం, విశాఖపట్నం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఖమ్మం, వరంగల్, మహబూబ్‌నగర్, అదిలాబాదు జిల్లాలలోని కొన్ని ప్రాంతాలు అనుసూచిత ప్రాంతాల క్రిందకు వస్తున్నాయి.

ఆంధ్రప్రదేశ్‌లోని 9 జిల్లాలలోని 107 మండలాలలో విస్తరించి ఉన్న మొత్తం 5948 గ్రామాలను అనుసూచిత ప్రాంతాలుగా ప్రకటించడమయింది. అవి ఈ విధంగా ఉన్నాయి:

* An asterisk before the indicates confirmation by the Member.

| వరుస సంఖ్య | జిల్లా | ప్రస్తుతమున్న అనుసూచిత ప్రాంతాలు | |
|---|---|---|---|
| | | మండలాల సంఖ్య | గ్రామాల సంఖ్య |
| 1. | శ్రీకాకుళం | 1 | 108 |
| 2. | విజయనగరం | 7 | 302 |
| 3. | విశాఖపట్నం | 12 | 3373 |
| 4. | తూర్పుగోదావరి | 7 | 559 |
| 5. | పశ్చిమగోదావరి | 3 | 102 |
| 6. | ఖమ్మం | 31 | 891 |
| 7. | వరంగల్ | 11 | 178 |
| 8. | అదిలాబాదు | 32 | 412 |
| 9. | మహబూబ్‌నగర్ | 3 | 23 |
| | మొత్తం | 107 | 5948 |

నెం. 58/76 గల మంత్రిమండలి తీర్మానం ఆధారంగా, సుమారు 800 గిరిజన ఉప ప్రణాళిక (టి.ఎస్.పి) గ్రామాలను అనుసూచిత ప్రాంతాలలో చేర్చడానికి సంబంధించిన ఒక ప్రతిపాదనను 11.2.1980 తేదీన కేంద్రప్రభుత్వానికి సమర్పించడం జరిగింది. ఈ గ్రామాలు ప్రస్తుతం ఉన్న అనుసూచిత ప్రాంతాలకు ఆనుకొని ఉన్నాయి. అనుసూచిత ప్రాంతాలకు వర్తించిన అన్ని ప్రయోజనాలను ఈ గిరిజన ఉప ప్రణాళిక గ్రామాలకు విస్తరింప చేయాలనే ఉద్దేశ్యంతో ఈ ప్రతిపాదనను ప్రతిపాదించడమవుతున్నది. మరొకసారి ఈ ప్రతిపాదనను ధృడపరచవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కేంద్రప్రభుత్వం కోరింది. ఈ ప్రతిపాదనలో చేర్చిన జిల్లా వారీ గ్రామాల వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి:

| వరుస సంఖ్య | జిల్లా | చేర్చడానికి ప్రతిపాదించినవి | |
|---|---|---|---|
| | | మండలాల సంఖ్య | గ్రామాల సంఖ్య |
| 1. | శ్రీకాకుళం | 13 | 240 |
| 2. | విజయనగరం | 14 | 181 |
| 3. | విశాఖపట్నం | 8 | 91 |

| | | | |
|---|---|---|---|
| 4. | తూర్పుగోదావరి | 3 | 40 |
| 5. | పశ్చిమగోదావరి | 1 | 1 |
| 6. | ఖమ్మం | 2 | 3 |
| 7. | వరంగల్ | 7 | 76 |
| 8. | అదిలాబాదు | 27 | 164 |
| 9. | మహబూబ్‌నగర్ | 2 | 4 |
| | మొత్తం | 77 | 800 |

---

ఈ అంశాన్ని దృడపర్చి, లాంఛన ప్రాయమయిన ప్రకటన కోసం కేంద్ర ప్రభుత్వానికి సమర్పించే ప్రతిపాదనను ప్రభుత్వం చురుకుగా పరిశీలిస్తున్నది.

శ్రీ కె. అచ్చన్నాయుడు: అధ్యక్షా, ఇది చాలా ప్రాధాన్యత కలిగిన అంశం. ఎందుకంటే, కొన్ని ప్రత్యేకమైన ప్రాజెక్టులు కేంద్రప్రభుత్వం నుండి కొన్ని సంస్థల నుండి ఐ.టి.డి.ఎకి చాలా నిధులు వస్తున్నాయి. ఆ నిధులు ఖర్చు చేసేటప్పుడు షెడ్యూల్డ్ ఏరియాస్‌కి సంబంధించి ఏవైతే గ్రామాలు ఐ.టి.డి.ఎ పరిధిలో ఉన్నాయో, ఆ గ్రామాలలోనే గ్రాంట్స్ అన్నీ ఖర్చుపెట్టడం జరుగుతుంది. ఏవైతే నాన్ షెడ్యూల్డ్ ఏరియాస్ ఉన్నాయో, స్పెషల్‌గా వచ్చిన ప్రాజెక్టులు గాని రాష్ట్రప్రభుత్వం కేటాయించిన నిధులు కాని అక్కడ ఖర్చు చేయడానికి వీలు లేనటువంటి పరిస్థితి ఉంది. కాబట్టి ఇప్పటికే చాలా సందర్భాలలో ఐ.టి.డి.ఎలన్నీ కూడా రాజకీయాలకు అతీతంగా, పార్టీలకు అతీతంగా ఏవైతే ఈ గ్రామాలు నాన్ షెడ్యూల్డ్ ఏరియాలలో ఉన్నాయో వాటిని కూడా షెడ్యూల్డ్ ఏరియాలలో చేర్చాలని, ఏదైతే షెడ్యూల్డ్ ఏరియాలో జరుగుతున్న అభివృద్ధిని కూడా విస్తరింపచెయ్యాలని ఎన్నో సందర్భాలలో రాజకీయలకు అతీతంగా మనం రిజల్యూషన్స్ చేసి పంపించడం జరిగింది. ఏ ఏ జిల్లాలలో ఎన్ని గ్రామాలు నాన్ షెడ్యూల్డ్ ఏరియాస్‌లో ఉన్నాయని మంత్రి గారు జిల్లా వారీగా చెప్పారు. అయితే మండలం వారీగా ఏ ఏ మండలాలలో ఈ గ్రామాలున్నాయో ఇస్తే కొంతవరకూ మీరిచ్చినవి ఉన్నాయో లేదో తెలుస్తుంది. దీనిపైన ప్రత్యేకమైన దృష్టి పెట్టాలి. ఎక్కడైతే జిల్లాల నుండి ఐ.టి.డి.ఎ నుండి రిజల్యూషన్స్ చేసి కేంద్రప్రభుత్వానికి పంపించాము. రొటీన్‌గా ఏదో ఐ.టి.డి.ఎ నుండి వచ్చాయి కాబట్టి మనం కేంద్రానికి పంపించి ఊరుకుందామని ఊరుకుంటున్నారు. దీనిపైన ప్రత్యేక దృష్టి పెట్టాలి. అందుకే ఇన్ని గ్రామాలు అభివృద్ధికి నోచుకోలేదు. గిరిజనులు చాలా ఇబ్బంది పడుతున్నారు. కొన్ని వర్గాల నుండి వచ్చిన ఒత్తిళ్లకు లోనయి ఈ కార్యక్రమాన్ని చెయ్యలేదు. ఇప్పటికైనా సరే గిరిజనుల పైన శ్రద్ధ ఉంటే, నాన్ షెడ్యూల్డ్ ఏరియాస్ ఉన్నటువంటి ప్రాంతాలను అభివృద్ధి పరచాలనే ఆలోచన ఉంటే, కేంద్రం పైన ఒత్తిడి తేవాలని కోరుతున్నాను. ముఖ్యమంత్రి గారు, మంత్రులు డిల్లీ వెళ్తున్నారు కాని ప్రజల సమస్య పైన దృష్టి పెట్టడం లేదని అనడానికి ఇది ఒక ఉదాహరణగా చెబుతున్నాను.

మ.12.40

(శ్రీ బి. వేదవ్యాస్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

మీరు కేంద్రానికి పంపించి ఎన్ని రోజులు అయినది? దీనిపై ఇప్పటివరకు ఎందుకు కేంద్ర అనుమతి పొందలేదు? మీకు చిత్తశుద్ధి ఉంటే, గిరిజనులను అభివృద్ధి చేయాలనే ఉద్దేశ్యం మీకు ఉంటే మీరు ఎప్పటిలోగా కేంద్రంనుండి ఈ 800 గ్రామాలను షెడ్యూల్డ్ ఏరియాలోకి తీసుకువస్తారో స్పష్టంగా చెప్పాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పి. రామయ్య: అధ్యక్షా, సభముందుకు ఈ సమస్య ఇప్పుడే రాలేదు. నాన్‌షెడ్యూల్డ్ ఏరియాల్లో ఈ గ్రామాలన్నీ ఉన్నాయి. షెడ్యూల్డ్ ఏరియాస్‌గా గుర్తించబడిన గ్రామాలకు ప్రక్కనే ఉన్న గ్రామం కూడా నాన్‌షెడ్యూల్డ్ ఏరియా అయిపోయింది. ఇటువంటి గ్రామాలు 800 అని చెబుతున్నారు. రాష్ట్రప్రభుత్వాల నిర్లక్ష్యంవలన, ఇప్పటి ప్రభుత్వంగాని, అప్పటి ప్రభుత్వంగాని, ఈ ఏజన్సీ ఏరియాలో ఉన్నటువంటి షెడ్యూల్డ్ గ్రామాల్లో కలపవలసిన గ్రామాలు ఇప్పటికీ కలపకుండా ఉన్నాయి. దీనివలన అక్కడ ఉన్నటువంటి గిరిజనులు ప్రభుత్వపరంగా పొందవలసిన అనేక సౌలభ్యాలు, సౌకర్యాలు పొందలేకపోతున్నారు. వారి రైట్స్ వారు కోల్పోతున్నారు. అందువలననే ఈ ప్రతిపాదన కేంద్రప్రభుత్వం ముందుకు వెళ్లిందని, మేము పంపించామని రాష్ట్రప్రభుత్వం చెబుతోంది. దీనికి ఒక టైమ్ లిమిట్ పెట్టుకుని, పర్స్యుయేషన్ ఎక్కువగా పెట్టి ఫలాన తేదీ, ఫలాన టైమ్ లోపల సాధించి తీసుకువస్తామని రాష్ట్రప్రభుత్వం చెప్పాలి. ఇన్ని గ్రామాలు ఉన్నాయి, ఇది చేశాము, కేంద్రప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించామంటూ ఊరుకుంటే ఉపయోగం లేదు. ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుని వీటికి అనుమతులు తీసుకోవటానికి ప్రయత్నం చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఆర్. రవీంద్రకుమార్ (దేవరకొండ): అధ్యక్షా, గిరిజనులకు సంబంధించిన దాదాపు 800 గ్రామాలు షెడ్యూల్డ్ ఏరియాలోకి చేర్చాలనే ఆలోచనతో రాష్ట్రప్రభుత్వంనుండి కేంద్రప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని చెబుతున్నారు. పంపిన ప్రతిపాదనలు కేంద్రప్రభుత్వంవద్ద ఎందుకు పెండింగ్‌లో ఉన్నాయి? తొందరగా అనుమతులు రావటానికి రాష్ట్రప్రభుత్వం తరపున మంత్రిగారు ఏమైనా చొరవ తీసుకుంటారా? మైదాన ప్రాంతాలలో ఉన్న గిరిజనులకు ఎటువంటి బెనిఫిట్స్ లేవు. ట్రైబల్ వెల్ఫేర్‌నుండి వచ్చే నిధులు ప్రత్యేకంగా ఐ.టి.డి.ఎ.లకు మాత్రమే ఖర్చుచేస్తున్నారు. మైదాన ప్రాంతాలలో ఉన్న గిరిజనులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. నల్గొండ జిల్లాలో ఉన్నటువంటి గిరిజన తండాలలో గత ఆరేడు సంవత్సరాలుగా ఆడశిశువుల అమ్మకం విపరీతంగా సాగుతోంది. దీనిపై విచారణ చేయటానికి గతంలో హౌస్ కమిటి నల్గొండ జిల్లాలోని దేవరకొండ నియోజకవర్గంలో పర్యటన చేసింది. దీనికి సంబంధించి అక్కడ ఉన్న జిల్లా కలెక్టర్ రూ.26.50 కోట్లతో వివిధ డిపార్ట్‌మెంట్‌లద్వారా ఒక ప్రత్యేకమైన ప్యాకేజ్ ఏర్పాటుచేయాలని మూడు, నాలుగు సంవత్సరాల క్రితమే రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించారు. దీనికి సంబంధించిన డబ్బు రిలీజ్ కాలేదు. ఆ ప్రపోజల్ ఎక్కడ ఉందో కూడా అర్థంకావటంలేదు. కనుక గిరిజనులు నివసిస్తున్న మైదాన ప్రాంతాలను కూడా షెడ్యూల్డ్ ప్రాంతాలుగా గుర్తించాలి. ఐ.టి.డి.ఎ. ప్రాంతాలకు ఏవిధంగా అయితే నిధులు ఇస్తున్నారో అదేవిధంగా ఈ మైదాన ప్రాంతాలకు కూడా నిధులు మంజూరుచేయాలి. మైదాన ప్రాంతాలలో లంబాడీలు ఎక్కువగా ఉన్నటువంటి తండాలలో ఆడశిశువులను అమ్ముకుంటున్నారు. రాయలసీమవంటి ప్రాంతాల్లో వ్యభిచార గృహాలకు అమ్మాయిలను అమ్ముతున్నారు. కనుక మైదాన ప్రాంతాలలో ఉంటున్న గిరిజనులను దృష్టిలో పెట్టుకుని వారికి కావలసిన నిధులు, అవకాశాలు కల్పించాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ వి. నరేందర్‌రెడ్డి: అధ్యక్షా, ఐ.టి.డి.ఎ. ఏజన్సీ ప్రాంతాలలో టి.ఎస్.పి. విలేజెస్ 800 కలపాలనే ప్రపోజల్ చాలా రోజులనుండి పెండింగ్‌లో ఉంది. ఏజన్సీ ఏరియాలని, టి.ఎస్.పి. విలేజెస్ అని విభజించారు. 100% ఎస్.టి. పాప్యులేషన్ ఉన్న ఊర్లు వీటిల్లోకి రాలేదు. 100% ఎస్.టి.లు ఉన్న ఊర్ల పేర్లు ఈ ప్రపోజల్స్‌లో లేవు. మంత్రిగారికి కూడా తెలుసు. వారి కాన్‌స్టిట్యుయెన్సీ, నా కాన్‌స్టిట్యుయెన్సీ వరంగల్ జిల్లాలోనే ఉన్నాయి. పంపిన ప్రపోజల్స్‌లో 100% ఎస్.టి. పాప్యులేషన్ ఉన్న గ్రామాలు పోలేదు. కొన్ని బి.సి., ఓ.సి.లు ఉన్న గ్రామాలు కూడా ప్రపోజల్‌లో వెళ్లాయి. కొద్దిగా దీనిని ప్రాక్టికల్‌గా వెరిఫై చేయాలి. మైదాన ప్రాంతాలు, మిగిలిన

ప్రాంతాలలో దాదాపు 75%పైన ఎస్.టి. పాప్యులేషన్ ఉన్న వాటన్నింటిని ఇన్‌క్లూడ్ చేస్తేనే న్యాయం జరుగుతుంది. ఐ.టి.డి.ఎ.లు అవినీతికి నిలయాలయ్యాయి. ప్రత్యక్షంగా చూస్తున్నాము. రెండు సంవత్సరాలకు ఒకసారి కూడా మీటింగ్స్ జరగటంలేదు. ఎవరైతే పి.ఓ.లుగా వస్తున్నారో వారి ఇష్టారాజ్యం అయినది. అడవులలోకి ప్రజాప్రతినిధులు వెళ్లే పరిస్థితి లేదని ప్రభుత్వం పోనీయటంలేదు. అక్కడ దోచుకు తింటున్నారు. వరంగల్ జిల్లా ఐ.టి.డి.ఎ. మీద కూడా ఎన్నో ఎంక్వైరీలు జరిగాయి. ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోవటంలేదు. గిరిజనుల పేరుచెప్పి డబ్బు ఎలాట్ చేసినప్పటికీ అవి గిరిజనులకు సక్రమంగా అందటంలేదు. గిరిజనులకు మొత్తం అన్యాయం జరుగుతుంది కాబట్టి దయచేసి ఏజన్సీ ఏరియాలుగా గుర్తించటానికి ప్రపోజల్స్ పంపిన 800 గ్రామాలకు తోడుగా ఎక్కడైనా 75% లేక అంతకంటే ఎక్కువ ఎస్.టి. పాప్యులేషన్ ఉన్న గ్రామాలను కూడా ఇందులో ఇన్‌క్లూడ్ చేయటానికి మరొక్కసారి ప్రతిపాదనలు పంపాలని కోరుకుంటున్నాను.

శ్రీ ఎ. గోవిందనాయక్: అధ్యక్షా, ఇది చాలా సెన్సిటివ్ ఇష్యూ. ఆంధ్రప్రదేశ్‌లో సుగాలీలు, బంజారాలు, లంబాడీలు 1978లో షెడ్యూల్డ్ ట్రైబ్స్ జాబితాలో వచ్చాయి. 50 లక్షలమంది లంబాడీలు ట్రైబల్స్‌లో ఇన్‌క్లూడ్ అయిన తరువాత కాస్త థింక్ చేయవలసిన అవసరం ఉన్నది. ప్రభుత్వం దీనిపై ఖచ్చితంగా చూడవలసిన అవసరం ఉన్నది. ఇప్పుడే నరేంద్రరెడ్డిగారు చెప్పినట్లు చాలా తండాలలో నూటికి నూరుపాళ్లు గిరిజనులు ఉన్న తండాలు షెడ్యూల్డ్ ఏరియాస్ పరిధిలో లేవు. ఒక్క గిరిజనుడు కూడా లేని గ్రామాలు షెడ్యూల్డ్ ఏరియాస్‌లో ఉన్నాయి. 50% ట్రైబల్ పాప్యులేషన్ ఉన్నచోట షెడ్యూల్డ్ ఏరియాస్‌పెట్టి 50% కంటే తక్కువ ఉన్నచోట్ల షెడ్యూల్డ్ ఏరియాస్‌నుండి తీసివేయాలి. లేకపోతే చాలా ఇబ్బందులుపడతాము. నూటికి నూరుపాళ్లు గిరిజనేతరులు ఉన్న గ్రామలు, ఒక్క గిరిజన ఓటరు కూడా లేని గ్రామాలు షెడ్యూల్డ్ ఏరియాలో ఉన్నది. నూటికి నూరుపాళ్లు గిరిజనులు ఉన్న గ్రామాలు షెడ్యూల్డ్ ఏరియాలో లేదు. అక్కడి గిరిజనులు చాలా ఇబ్బందులుపడుతున్నారు. వారు కూడా బెనిఫిట్ పొందాలి. దీనిపైన ప్రభుత్వం ఖచ్చితమైన నిర్ణయం తీసుకుని కేంద్రప్రభుత్వానికి పంపవలసిన అవసరం ఉన్నది.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్: అధ్యక్షా, అచ్చన్నాయుడుగారు, రామయ్యగారు, రవీంద్రకుమార్‌గారు, నరేంద్రరెడ్డిగారు, గోవిందనాయక్‌గారు దీనిపై మాట్లాడారు. అన్నింటికి సమాధానం చెబుతాను. గౌరవసభ్యులకు తెలియదని అనను. షెడ్యూల్డ్ ప్రాంతాలంటే ఏమిటి, టి.ఎస్.పి. ప్రాంతాలంటే ఏమిటో నాకు తెలిసిన పరిజ్ఞానంతో చెబుతాను. షెడ్యూల్డ్ ప్రాంతాలంటే భారత రాజ్యాంగంలోని 5వ షెడ్యూల్ 6వ పేరాక్రింద నిర్ధారించబడే ప్రాంతాలు. రాజ్యాంగం ప్రకారం భారత రాష్ట్రపతి ఏ ప్రాంతాలనైతే షెడ్యూల్డ్ ప్రాంతాలుగా నిర్ణయిస్తే అవి షెడ్యూల్డ్ ప్రాంతాలుగా గుర్తించబడతాయి. రాష్ట్రపతిగారు ఏ గ్రామాలను, ఏ ప్రాంతాలను, ఏ మండలాలను ప్రకటిస్తే అవి షెడ్యూల్డ్ ప్రాంతాలు అవుతాయి.

శ్రీ కె. అచ్చన్నాయుడు: మాకు తెలుసు. మీరేమి చేస్తారో చెప్పండి.

శ్రీ డి.ఎ.స్. రెడ్యానాయక్: మీకు తెలియదని అనటంలేదు. కొంతమంది సభ్యులు మాట్లాడిన దాంట్లో అన్నింటిని కలిపి మాట్లాడుతున్నారు. షెడ్యూల్డ్ ప్రాంతం, టి.ఎస్.పి., నాన్ టి.ఎస్.పి. ప్రాంతాలంటే ఏమిటి, వాటిద్వారా ఏమి చేయగలమనేది నేను చెబుతున్నాను.

శ్రీ కె. అచ్చన్నాయుడు: మాకు తెలుసు.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్: మీకు తెలుసండీ. ఈ వేదికపైనుండి మీకు తెలియదని అంటే బాగుండదు. దయచేసి వినే ఓపిక కల్పించుకోవాలని మనవిచేస్తున్నాను. 5వ షెడ్యూల్ ప్రకారం షెడ్యూల్ ప్రాంతాలుగా గుర్తించటానికి రాజ్యాంగం ఎటువంటి ప్రత్యేక లక్షణాలను సూచించలే. కాని చారిత్రకంగా, పరిపాలనాపరంగా కొన్నికొన్ని లక్షణాలు ఉన్నాయి. అవి, 1) షెడ్యూల్ ప్రాంతంగా గుర్తించబడేవి అత్యధికంగా గిరిజనుల నివాస ప్రాంతమై ఉండాలి.

మ12-50

రెండవది ఆ ప్రాంతాలు ఒకదానికొకటి ఆనుకొని ఉండాలి. మూడవది ఆ ప్రాంతం మిగిలిన మైదాన ప్రాంతంకంటె వెనుకబడి ఉండాలి. నాల్గవది ఆ ప్రాంతంలోని గిరిజనుల జీవన ప్రమాణాలకు తక్కిన ప్రాంతాలలోని ప్రజలకు మధ్య గణనీయమైన అంతరం ఉండాలి, తేడా ఉండాలి, బాగా వెనుకబడి ఉండాలి. ఇటువంటి ప్రాంతాలను మాత్రమే షెడ్యూలు ప్రాంతాలుగా గుర్తించడానికి సిఫార్సు చేస్తే అటువంటి ప్రాంతాలనే రాష్ట్రపతి గారు షెడ్యూలు ప్రాంతాలుగా ప్రకటించారు. అవి రాజ్యాంగంలోని 5వ షెడ్యూలులో పొందుపరచి ఉన్నాయి. వాటినే మనం షెడ్యూలు ప్రాంతాలు అంటాం .

నేను మిగతా విషయాల జోలికి పోకుండా ఈ షెడ్యూలు ప్రాంతాల్లో ఎటువంటి కార్యక్రమాలు చేపడుతున్నామో అవి మనకందరకూ తెలుసు. ఎవరికీ తెలియనివి కాదు. షెడ్యూలు ప్రాంతాలలోని గిరిజనులకు కొన్ని ప్రత్యేకమైన రాజ్యాంగపరమైన పరిరక్షణ కల్పించబడింది. ఉదాహరణకు షెడ్యూలు ప్రాంతంలో గిరిజనులకు ఎల్‌టిఆర్‌వంటి ప్రత్యేక రెగ్యులేషన్లు, వంద శాతం రిజర్వేషన్లు వంటివి, అదే విధంగా రుణ రెగ్యులేషన్ వంటివి వర్తిస్తాయి. ఈ విషయాన్ని అందరూ అర్థం చేసుకోవాలని కోరుతున్నాను.

నేను ఇంతకు ముందు స్టేట్‌మెంట్‌లో చెప్పినట్లుగా 1950వ సంవత్సరంలో ఏజెన్సీ ప్రాంతాలుగా అంతకు ముందు గుర్తించబడినవి షెడ్యూలు ప్రాంతాలుగా ప్రకటింపబడినాయి. కానీ 1975లో గిరిజన ఉప ప్రణాళిక అనే వ్యూహాన్ని అప్పటి ప్రభుత్వం ఖరారు చేసింది. అప్పటినుంచి ఈ గిరిజన ఉప ప్రణాళిక అనేది అమలులోకి వచ్చింది. గిరిజనుల ఆర్థికాభివృద్ధికోసం, విద్యాభివృద్ధికోసం ప్రత్యేక పథకాలు అమలుచేయడానికి గిరిజన ఉప ప్రణాళిక వ్యూహాన్ని 1975లో ప్రవేశపెట్టారు. 1976లో గిరిజన ఉప ప్రణాళిక ప్రాంతాలు, షెడ్యూలు ప్రాంతాలు ఒకటి కావాలనే నిర్ణయం ప్రభుత్వం తీసుకుంది. అప్పటి రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. కేంద్ర ప్రభుత్వం కూడా గిరిజన ఉప ప్రణాళిక షెడ్యూలు ప్రాంతాలలో అమలుచేయాలనే ఆలోచన చేసింది. అప్పటికే టీఎస్‌పి ప్రాంతాలను బీహర్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలలో కలిపివేయడం 1976లోనే జరిగింది. ఏజెన్సీ ప్రాంతాలకు ఆనుకొని ఉన్న టీఎస్‌పీ ప్రాంతాలను గుర్తించి, ఆ వివరాలను మాకు పంపించినచో ఆ ప్రాంతాలను కూడా షెడ్యూలు ప్రాంతాలుగా గుర్తించి డిక్లేర్ చేస్తామని కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది.

దానికి అనుగుణంగా అప్పటికే టీఎస్‌పీ ప్రాంతాలుగా గుర్తించిన 800 గ్రామాలను ఏజెన్సీ ప్రాంతాలకు ఆనుకొని ఉన్న గ్రామాలను ఏజెన్సీ ప్రాంతాలుగా గుర్తించడానికి వీలుగా తీర్మానం చేసి రాష్ట్ర ప్రభుత్వం 1980లో

కేంద్ర ప్రభుత్వానికి పంపించడం జరిగింది. అయితే 1985 వరకు కేంద్ర ప్రభుత్వం గుర్తించలేదు. ఈ లోపు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం తాలూకాలను రద్దుచేసి వాటి స్థానే మండలాలను తీసుకవచ్చింది. ఆ విషయం కేంద్ర ప్రభుత్వ దృష్టికి వెళ్లడంతో మండలాలకు అనుగుణంగా ఏ ఏ గ్రామాలు వస్తున్నాయో తిరిగి ధ్రువపరచి పంపించమని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. 1990లో రాష్ట్ర ప్రభుత్వం ఆ విధంగా గుర్తించి 800 గ్రామాలు ఏఏ మండలాల పరిధిలోకి వస్తాయో ఆ వివరాలన్నీ కేంద్ర ప్రభుత్వానికి పంపించడం జరిగింది. ఈ విషయాన్ని సభ్యులందరూ వినాలని కోరుతున్నాను.

ఆ తరువాత కేంద్ర ప్రభుత్వం కొన్ని సందేహాలను 2002, 2003లలో వెలిబుచ్చింది. వారి సందేహాలకు రాష్ట్ర ప్రభుత్వం 2003లో సమధానం పంపించడం జరిగింది. అప్పటినుంచి ఇప్పటిదాకా అమలులోకి రాలేదు. మరలా ఈ మధ్యనే కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆ 800 గ్రామాల వివరాలు మరొకమారు పంపించమని కోరింది. అయినప్పటికీ మరలా ధ్రువపరచి రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి పంపించడానికి నిర్ణయం తీసుకొనడం జరిగింది. ఇది ప్రస్తుత పరిస్థితి.

వంద శాతం గిరిజనులున్న గ్రామాలు, తండాలున్నాయని, డెబ్బై ఐదుశాతం గిరిజనులున్న గ్రామాలున్నాయని మిత్రులు నరేందర్‌రెడ్డిగారు అన్నారు. నిజమే, కొన్ని గ్రామాలు ఏజెన్సీ ప్రాంతాలకు ఆనుకొని లేవు. టీఎస్‌పీ ప్రాంతాలకు కూడా ఆనుకొని లేవు. వాటిని అందులో చేర్చడానికి అవకాశం లేదు. అయితే ఇటువంటి షెడ్యూలు ప్రాంతాలకు, టీఎస్‌పీ ప్రాంతాలకు ఆవల ఉన్న గిరిజన జనాభా ఎక్కువగా ఉన్న గ్రామాలకు వేరే పథకాలున్నాయి. అవేమంటే మాడా పథకం, క్లస్టర్ పథకం, డిటో పథకంలాంటివి ఉన్నాయి. వారికి కావలసిన మేరకు సహాయం చేస్తున్నాం. అభివృద్ధికార్యక్రమాలు చేపడుతున్నాం . ఎకనమిక్ సపోర్ట్ స్కీమ్స్ చేస్తున్నాం .

మిత్రులు రవీంద్రకుమార్‌గారు చెప్పినట్లు దేవరకొండ ప్రాంతం, కదిరి ప్రాంతాలలో గిరిజన బాలికలను వ్యభిచారం కోసం అమ్ముకొనే దుస్థితి ఉందని చెప్పారు. ఆ కార్యక్రమాలను నివారించడానికి కొన్ని ప్రతిపాదనలను తయారుచేయడం జరిగింది. అందుకోసం దేవరకొండ ప్రాంతంలో అటువంటి గ్రామాలు, 5 తండాలను గుర్తించి ఆ గ్రామాలకు రెండు కోట్ల 76 లక్షల రూపాయలతో అభివృద్ధి కార్యమ్రాలకోసం, మౌలిక సౌకర్యాలకోసం విడుదల చేయడం జరిగింది. దయచేసి గౌరవసభ్యులు శ్రీ రవీంద్రకుమార్‌గారు కూడా ఈ విషయం తెలుసుకోవాలి. అలాగే కదిరి ప్రాంతంలో రెండు కోట్ల తొంభై లక్షల రూపాయల వ్యయంతో గిరిజనుల అభివృద్ధి కార్యక్రమాలకోసం విడుదల చేయడం జరిగిందని సభకు మీద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ కె.అచ్చెన్నాయుడుః అధ్యక్షా, మంత్రిగారు పాఠం చెప్పారు. రాజ్యాంగం అమలులోకి వచ్చిన తరువాత కొన్ని హక్కులు కొన్ని గ్రామాలకు వచ్చాయి. మేం కూడా అదే చెబుతున్నాం . రాజ్యాంగం వచ్చినప్పుడు ఏఏ గ్రామాలలో గిరిజనులున్నారని పూర్తిగా పరిశీలన చేయలేదు. ఇప్పుడు మా వాదన ఏమంటే ఎవరైతే రాజ్యాంగం అమలులోకి వచ్చిన తరువాత ఎవరైతే లబ్ధి పొందారో, అదే విధంగా లబ్ధి పొందవలసిన గ్రామాలు లబ్ధి పొందడంలేదో అవి మీ దృష్టికి తెచ్చాం . మంత్రిగారు జరిగిన సిట్యుయేషన్ అంతా చెబుతున్నారు గానీ దీని గురించి కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి తెచ్చి దీనిని అమలుచేయాలనే ఆలోచన కలగడంలేదు. ఇప్పుడు మీరు ఐడెంటిఫై చేసి కేంద్రానికి పంపించారో, ఆ 800 గ్రామాలే కాకుండా ఆ గైడ్‌లైన్స్‌లో వచ్చిన గ్రామాలు ఇంకా చాలావరకు మిగిలిపోయాయి. అలా కేంద్రానికి పంపించిన గ్రామాలలో

గిరిజనుల శాతం యాభై కూడా లేని గ్రామాలు ఉన్నాయి. అవి ఎందుకు పంపించారని అడగడంలేదు. యాభై శాతం కంటె ఎక్కువ వంద శాతంవరకు గిరిజనులున్న గ్రామాలు కూడా ఉన్నాయి. ఈ ప్రాసెస్ ఇంకా పూర్తి కాలేదు కాబట్టి ఏ ఏ జిల్లాల్లో ఏ ఏ మండలాలలో ఎక్కడెక్కడ అటువంటి గ్రామాలు ఉన్నాయో ఆ వివరాలు తెప్పించుకొని ఆ గ్రామాలను కూడా టీఎస్పీ పరిధిలోకి తీసుకరావడానికి చిత్తశుద్ధి అవసరం, చిత్తుశుద్ధి లేకపోతే ఇది సాధ్యంకాదు. ఎందుకంటే రాజ్యాంగం కొంత మందికి హక్కులు కల్పించిందని మనం అనుకుంటున్నాం . అలాంటి హక్కులు ప్రతి ఒక్కరికీ అందాలనేది మా వాదన కాబట్టి మీరు దయచేసి ఈ పథకంలోకి తీసుకరావలసిన మిగతా గ్రామాలను కూడా ఈ ప్రతిపాదనలలో చేర్చి ముఖ్యమంత్రిగారు, మంత్రిగారు ఢిల్లీకి వెళ్లి, దగ్గర ఉండి ఈ కార్యక్రమాన్ని అమలుచేసే విధంగా కేంద్రాన్ని ఒప్పించి గిరిజనులకు లబ్ధి చేయాలి. ఈ కార్యక్రమం 1980లో మొదలు అయిందని చెప్పారు. ఇప్పటికే ఈ కార్యక్రమం మొదలుపెట్టి 26 సంవత్సరాలైనది. మేమే ఈ ప్రతిపాదన పెట్టామని మంత్రిగారు గొప్పగా చెప్పుకుంటున్నారు కాబట్టి కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి తెచ్చి, జిల్లాలలోని ఐటీడీఏ అధికారులతో సంప్రదించి ఇంకా ఈ కార్యక్రమంలో ఏ ఏ గ్రామాలు వస్తాయో ఆ వివరాలు తెప్పించుకొని అది కూడా ఈ అసెంబ్లీ సమావేశాల లోపలే ఈ 800 గ్రామాలతోబాటు ఇంకా ఏ ఏ గ్రామాలు వస్తాయో ఈ సభ ముందు ఆ వివరాలు ఉంచండి. ఇంకేమైనా మా దృష్టికి వచ్చినా కూడా మేం మీ దృష్టికి తీసుకువస్తాం . ఈ కార్యక్రమం మొదలుపెట్టి ఇప్పటికే 26 సంవత్సరాలైనది కానీ ఇప్పటికి కార్య రూపం దాల్చలేదు. కనుక పూర్తి వివరాలు తెప్పించుకుని ఎక్కువ ప్రయత్నం చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను. ఈ సమావేశాలు ముగిసే లోపు ఆ వివరాలు తెప్పించి సభ ముందు ఉంచాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎ.గోవింద నాయక్ః అధ్యక్షా, మీ ద్వారా ప్రభుత్వాన్ని న్యాయం చేయమని కోరుతున్నాను. ఒక ఉదాహరణను మంత్రిగారికి చెబుతాను. గడ్డేపల్లి మండలంలోని దండేపల్లి అనే గ్రామంలో ఒక్క గిరిజనుడు లేడు. ఆ గ్రామానికి ఒక గూడెం ఉంది. ఇప్పుడు ఆ గ్రామంలో వార్డు మెంబర్‌గా నామినేషన్ వేయడానికి ఒక గిరిజనుడు కూడా లేడు. ఏజెన్సీ ప్రాంతాలను గుర్తించడంలో చాలా పొరపాట్లు జరిగాయి. ఒక్క గిరిజనుడు కూడా లేని ప్రాంతాలు ఏజన్సీ ప్రాంతాలుగా షెడ్యూలు ఏరియాలోకి వచ్చాయి.

మ. 1.00

ఒక్క గిరిజనుడు లేని గ్రామాలు ఏజెన్సీ షెడ్యూల్డ్ ఏరియాలలో వచ్చాయి. నూటికి నూరు శాతం గిరిజనులు ఉన్న గ్రామాలు ఏజెన్సీ షెడ్యూల్డ్ ఏరియాలో లేవు. వారికి న్యాయం చేయమంటున్నాము. ఇది చాలా ముఖ్యమైన విషయం. ఈ రెండు వర్గాలకు న్యాయం చేయమని కోరుతున్నాము.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్:- గౌరవ సభ్యులు దయచేసి అర్థం చేసుకోవాలి. ఏవైతే 1975 లో టి.ఎస్.పి గ్రామాలుగా గుర్తించబడిన గ్రామాలు ఉన్నాయో అవి 800 గ్రామాలు. ఏజెన్సీ ప్రాంతాలకు ఆనుకున్న గ్రామాలు గుర్తించబడ్డ గ్రామాలు అప్పటికే ఉప ప్రణాళిక క్రింద కొంత లబ్ధిపొందుతున్న గ్రామాలు అటువంటి వాటినే కేంద్ర ప్రభుత్వం పంపించమంది కాబట్టి 1980లో ఆ ప్రతిపాదన పంపించారు అప్పటి ప్రభుత్వం. 26 సంవత్సరాలు అయిన మాట వాస్తవం. అందులో 16 సంవత్సరాలు తెలుగు దేశం ప్రభుత్వమే ఉంది. ఎవరి చిత్త శుద్ధి ఎంతో దానిని గురించి నేను మాట్లాడను. కాబట్టి ఇప్పటికే ఆలస్యం అయింది. వాస్తవంగా వారి ఆందోళనతో నేనూ ఏకీభవిస్తున్నాను. ఇప్పటికి 26 సంవత్సరాలు అయింది. ఇది కన్సిడర్ కాలేదు. కేంద్ర ప్రభుత్వం వాటిని ఏజెన్సీ ప్రాంతాలుగా గుర్తించ లేదు. అందుకోసం మళ్లీ గౌరవ సభ్యులు చెప్పినట్లు ఇంకా వేరే

గ్రామాలు కూడా ఉన్నాయి. అనుకుని ఉండవచ్చు. 50 శాతం కంటే ఎక్కువ జనాభా ఉండవచ్చు. నూటికి నూరు శాతం జనాభా ఉన్న గ్రామాలు ఉండవచ్చు. అటువంటి ప్రతిపాదనలు వీటికి జోడిస్తే ఇంకో 20 సంవత్స రాలు పడుతుంది. అందుకోసం ప్రభుత్వ ఉద్దేశ్యం ఏమంటే 800 గ్రామాలను పంపిస్తున్నాము. ఇది పంపించి ఆమోదం అయ్యాక దీనిని ప్రయత్నం చేద్దాము. రెండవది. ఇంకా ఇటువంటి గ్రామాలు ఏవైతే ఉన్నాయో అడిష నల్‌గా తయారు చేసి పంపుదాము. నాకేమీ అభ్యంతరం లేదు. నేను మైదాన ప్రాంతం నుంచీ వచ్చిన గిరిజను డిని. వాస్తవంగా మీరు చెప్పిన దానిలో అర్థం ఉంది. అది కూడా ఏజెన్సీ ప్రాంతాలైతే మరీ మంచిది. కానీ దానికి వేరే ప్రతిపాదన పంపిస్తాము. ఆ లక్షణాలు కలిగిన గ్రామాలను పంపిస్తాము. నాకేమీ అభ్యంతరం లేదు అని వారికి నేను తెలియజేస్తున్నాను. గోవింద్‌నాయక్ గారు అన్నారు. దండేపల్లి గ్రామంలో ఒక గ్రామం ఉందని. ఆ ప్రపోజల్ కూడా మిగతావాటితోపాటుగా పంపుదాము. ఈ గూడెం గ్రామంలో ఒక్క గిరిజనుడు కూడా లేడు. అంతా నాన్ ట్రైబ్స్ ఉన్నారు. ఈ యొక్క చట్టం మూలంగా ఎల్.టి.ఆర్ కానీ లేకపోతే ఇతరత్రా చట్టాల మూలంగా అక్కడున్న నాన్ ట్రైబల్స్‌కి అన్యాయం జరుగుతుంది. కనీసం ఆ గ్రామ ఎస్.టి కి సర్పంచ్ పోస్ట్ రిజర్వ్ అయితే నిలబడడానికి కూడా వ్యక్తి దొరకడం లేదన్న భావం ఉంది కాబట్టి ఆ మిగతా ప్రపోజల్స్‌తోబాటు పంపించడానికి ప్రయత్నం చేద్దాము. నాకేమీ అభ్యంతరం లేదని చెప్పి గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీమతి పి. అరుణ:– అధ్యక్షా, మంత్రి గారు చాలా పెద్ద వివరణ ఇచ్చారు. నేను దానికి ఏకీభవిస్తు న్నాను. నేను కోరేది ఏమంటే అసలు ఏ ఏ మండలాల్లో, ఏ ఏ గ్రామాలు ఐడెంటిఫై చేశారన్నది సభ ముందు పెట్టాలని, గౌరవ సభ్యులందరికీ తెలియజేయాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను. అదే విధంగా విజ యనగరం జిల్లాలో సుమారు 14 మండలాలు చేశారు. నా నియోజక వర్గంలో మంటాడ మండలంలో సుమారు 80 శాతం ఉన్న గిరిజన గ్రామాలు నాన్ షెడ్యూల్డ్ క్రింద డిక్లరేషన్ ఉంది. ఇప్పటికీ ఎటువంటి అభివృ ద్ధి కార్యక్రమాలు ఐ.టి.డి.ఏ నుంచీ రాలేదు. ఎక్కడెక్కడ ఏవేవి ఉన్నాయో అవన్ని గౌరవ సభ్యులందరికీ తెలియ జేస్తే గౌరవ సభ్యులు చెప్పినట్లు మాకు కూడా రిప్రజెంటేషన్స్ ఉన్నాయి కాబట్టి మంత్రి గారికి పంపిస్తాము.

శ్రీ ఆర్. రవీంద్రకుమార్:– సర్. ఇప్పుడు ఏజెన్సీ ఏరియాలుగా ఉన్న పక్క గ్రామాలను మాత్రమే తీసు కున్నామన్నారు. దీనిలో నల్గొండ జిల్లాకు సంబంధించి ఒక్క ఊరు లేదు. నల్గొండ జిల్లా పేరే లేదు. దేవరకొండ నియోజక వర్గంలో శ్రీశైలం చెంచులకు సంబంధించి ఐటిడిఏ ఏజెన్సీ ప్రాంతాల్లో చందంపేట మండలం గుట్టల ప్రాంతం నాగార్జునసాగర్ ప్రాజెక్టు కట్టినప్పుడు ముంపునకు గురయిన గ్రామాలు. అవన్నీ తాండాలుగా, గుట్ట లుగా ఉండి రోడ్డు లేక, కరెంటు లేక ఉన్నాయి. గిరిజన ఆడపిల్లలను ఎక్కువగా అమ్ముకుంటున్నది చందంపేట మండలంలోనే. ఏజెన్సీ ప్రాంతానికి పక్కనున్న ప్రాంతం అది. కనీసప చందంపేట మండలాన్నయినా చేర్పించండి. గతంలో అనేకమార్లు అడిగాము. ప్యాకేజీకి సంబంధించిన ప్రశ్న కాదు అంటున్నారు. ప్యాకేజీ గురించి ప్రతి అసెంబ్లీ సమావేశాలలో మాట్లాడుతున్నాము. రు.2.70 కోట్లకు పంపినాము అంటున్నారు. రు.26 కోట్లతో కలక్టరు గారు పంపించిన ప్రతిపాదనలో రు.2.70 కోట్లకు పంపించాము అంటే ఎట్లా అవు తుంది? అది ఆలోచన చేయమని కోరుతున్నాను. దానితోబాటు మైదాన ప్రాంతాలకు సంబంధించిన గిరిజను లకు సంబంధించి వివిధ పథకాలు ఉన్నాయంటున్నారు. నల్గొండ జిల్లాకు సంబంధించి మాడా ప్రాజెక్టుకు సంబంధించి పి. ఓ లేరు మూడు సంవత్సరాల నుంచీ. మైదాన ప్రాంతాలలో హాస్టల్స్ చూసుకోవడానికి డి.టి.డ బ్ల్యు.ఓ లేరు. మరి గిరిజన సంక్షేమం ఏ రకంగా ఉంటుందో ఒకసారి అలోచన చేయాలని కోరుతున్నాను.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్:- అధ్యక్షా, అరుణగారు అడిగారు. ఇంతకు ముందు చదివినప్పుడు ఏ ఏ మండలాల్లో ఏ ఏ జిల్లాల్లో ఏ ఏ గ్రామాలు ఉన్నాయి అని డీటెయిల్డ్‌గా చెప్పాను. కావాలంటే శ్రీమతి అరుణ గారికి నేను ప్రత్యేకంగా ఆ వివరాలన్నీ పంపిస్తానని తెలియజేస్తున్నాను. అదే విధంగా ఎస్.టి జనాభా ఉన్న గ్రామాలు ఇంకా ఉన్నాయి అన్నారు. తరువాత ప్రపోజల్స్ పంపించేప్పుడు మీవి కూడా దృష్టిలో పెట్టుకుంటాము అని తెలియజేస్తున్నాను. రవీంద్ర కుమార్ గారు చందంపేట మండలంలో ఏజెన్సీ ప్రాంతానికి ఆనుకుని చాలా తండాలు ఉన్నాయి, అవన్నీ above 50 percent ఉన్నాయి అంటున్నారు. ఒకటి గౌరవ సభ్యులు అర్థం చేసు కోవాలి. ఈ 800 గ్రామాల ప్రతిపాదన ఏదైతే ఉన్నదో 1975 లో టి.ఎస్.పి ప్రాంతాలుగా గుర్తించబడినవి మాత్రమే 1980 లో పంపించడం జరిగింది. తాండాలు కానీ, ఎరుకల గూడెం కానీ, యానాది గూడెం కానీ వీరు ఎస్‌టిలుగా గుర్తించబడింది పార్లమెంటులో ఆమోదం పొందింది 1976. వాస్తవంగా అమలులోకి వచ్చింది 1980 తరువాత. అందుచేత ఈ గ్రామాలు గుర్తించబడలేదు. చాలా చోట్ల ఇదే డిమాండ్ ఉంది. వాస్తవంగా అవసరం కూడా ఉంది. ఈ పరిధిలో ఏవేవి వస్తాయో మళ్లీ ఒక ప్రపోజల్ తయారుచేసి పంపుదాము. అప్పుడు మీది కూడా దృష్టిలో పెట్టుకోవడం జరుగుతుంది. అక్కడ పి.ఒ, డిటిడబ్ల్యుఓ లేరు అన్నారు. లేరని కాదు. మేము వేరే వ్యక్తిని పి.ఓగా వేశాము. కాకపోతే వేరే డిపార్టుమెంట్ వారు ఉన్నారు. డిటిడబ్ల్యుఓని కూడా త్వర లో వేస్తాము.

## ప్రకటన

re: 21st Legislators' Sports & Cultural Meet - 2007.

CHAIRMAN: I am to announce to the House that the 21st Legislators Sports & Cultural Meet - 2007 will be held from 13th March, 2007 onwards. The Hon'ble Chief Minister will inaugurate the Sports events at 5.00 P.M on 13th March, 2007 at Lal Bahadur Stadium, Hyderabad followed by Cricket Match between Hon. Chief Minister's XI and Hon. Speaker's XI.

All the Hon'ble Members are, therefore, requested to be present for the inaugural function and participate in the events.

The second Calling Attention matter and the matters under Rule 304 are postponed. Now, Discussion on Demands for Grants. First Agriculture Demand. Sri Harishwar Reddy.

## 2007-2008 సం.పు ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్ )
## గ్రాంట్ల కొరకు అభ్యర్థన పై- చర్చ

(కొనసాగింపు)

శ్రీ కె. హరీశ్వర రెడ్డి (పరిగి):- అధ్యక్షా, వ్యవసాయం, కోఆపరేషన్ , వెటరనరీ డిమాండ్స్ మీద మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకు అధ్యక్షుల వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ రోజు మన దేశంలో కాని, మన రాష్ట్రంలో కానీ 100 కి 75 శాతం వ్యవసాయ ఆధారిత రాష్ట్రం మనది. గ్రామీణ ప్రాంతాలలో దాదాపు 90 శాతం వ్యవసాయం చేసుకుని వ్యవసాయం మీద ఆధారపడిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని ఇదివరకు అన్నపూర్ణగా, ఈ దేశంలో ఉన్నటువంటి అన్ని ప్రాంతాలకు మనం పండించిన పంట వెళుతుంది అని మన

రాష్ట్రానికి మంచి పేరు ఉంది. రైతు పచ్చగా ఉంటేనే దేశం పచ్చగా ఉంటుంది. ఎందుకంటే గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయానికి ప్రాధాన్యత ఇవ్వవలసిన అవసరం ఉంది. అందుకని పాత రోజులలో అనేది ఉత్తమ్ కె.టి. మధ్యమం వ్యాపారి. కనిష్టం చాకిరీ అని. ఈ రోజులలో కనిష్టం వ్యవసాయం అయిపోయింది. ఉత్తమ్ కె.టి పోయి కనిష్టం కె.టి అయిపోయింది. ఎందుకంటే గిట్టుబాటు ధరలు లేక వాతావరణ పరిస్థితులలో మార్పులకు అనుగుణంగా అప్పుడప్పుడు కరవు రావడం ఫ్లడ్స్ వచ్చి కొంత తయారైన పంటలు పోవడంతో రైతులను కుంగదీస్తున్నది.

మ.1.10

అధ్యక్షా, అనేక రోజులుగా రాష్ట్రంలో వ్యవసాయోత్పత్తులు ఒకవైపు తగ్గిపోతున్నాయి. దానివల్ల గోధుమలు వంటి ఆహార ధాన్యాల కొరకు ఇతర దేశాల మీద ఆధారపడి, దిగుమతులు చేసుకుంటున్నాము. లేదా ఏ ప్రాంతంలో అయినా ఏదైన పంట ఎక్కువుగా పండితే, మధ్యదళారీలు ప్రవేశించి మార్కెట్ వ్యవస్థను కుంగదీస్తున్నారు. రైతులకు మద్ధతు ధర దక్కకుండా చేస్తున్నారు. అధ్యక్షా, ఈ సభలో ఉన్న శాసనసభ్యుల్లో దాదాపు 70 నుండి 80 శాతం గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చిన వారే. కాని దురదృష్టం ఏమిటంటే, ఆ సభ్యులు సభలోకి వచ్చిన తర్వాత రైతుల గురించి మాట్లడటమే తగ్గిపోతున్నది. అదే విధంగా ప్రభుత్వం వైపు నుండి కూడా వ్యవసాయ రంగానికి ఇవ్వవలసిన మద్ధతు రావడం లేదు. రోజు రోజుకి బడ్జెట్‌లో కేటాయింపులు తగ్గిపోతున్నాయి. ఈనాడు ఈ దేశంలో కాని, రాష్ట్రంలో కాని వ్యవసాయ రంగానికి సబ్సిడీలు పెంచవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఎందుకంటే, ప్రతి సంవత్సరం రైతు ఆటుపోటుల్ని ఎదుర్కొంటున్నాడు. కాబట్టి తప్పనిసరిగా ప్రభుత్వ సపోర్టు ఉండాలి. ఇతర దేశాల్లో సబ్సిడీలు బాగా ఇస్తారు. అంతేకాకుండా అక్కడ mechanised వ్యవసాయం చేస్తుంటారు. కాని మన దేశంలో తక్కువ కమతాలు, తక్కువ విస్తీర్ణంలో వ్యవసాయ భూమి ఉండటం వల్ల mechanised వ్యవసాయం చేయడానికి ఇబ్బందిగా ఉంది. దానికనుగుణంగా ప్రభుత్వం కూడా కొంత సబ్సిడీలు పెంచాలి.

ఈ ప్రభుత్వం ఎన్నికల ముందు ఏవయితే మాటలు చెప్పిందో వాటిని ఒకసారి మీకు గుర్తు చేస్తాను. ఇది రైతు ప్రభుత్వం అని, రైతులకు అనేక సహాయ సహకారాలు అందిస్తామని, త్వరలోనే తమ ప్రభుత్వం రాబోతున్నది, అప్పుడు రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించడానికి, సబ్సిడీలు పెంచడానికి చర్యలు తీసుకుంటాము, అనేక రాయితీలు ఇస్తాం, డ్రిప్ ఇరిగేషన్ విషయంలో నూటికి తొంభై శాతం సబ్సిడీ ఇస్తాము, రోజుకి 12 గంటల పాటు కరెంటు ఇస్తామని అనేక మాటలు చెప్పింది. అయితే చెప్పిన దాంట్లో ఒక్కటి కూడా ఇప్పటివరకు అమలు చేయలేదు. ఈ సంవత్సరం, కొన్ని ప్రాంతాల్లో 70 మి.మీ. అధిక వర్షపాతం నమోదు అయింది. దాని వల్ల చాలా ఏరియాల్లో పంటలు దెబ్బతిన్నాయి. ఆ విషయం మీకు కూడా తెలుసు, ఎందుకంటే, మీ ఏరియాలో కూడా బాగానే వర్షాలు పడ్డాయి. అయినా మన రాష్ట్రంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి 120 మిలియన్ టన్నులు కూడా దాటడం లేదు. ఈరోజున ప్రాజక్టులన్నీ నిండాయి. కరెంట్ ఉంది. అయినా మీరు కరెంట్‌ను ఇవ్వలేకపోతున్నారు. తెలంగాణ, ఉత్తర ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో కరెంట్ సమస్య తీవ్రంగా ఉంది. ఇక్కడి రైతుల్లో ప్రతి ఒక్కరికి బోరు ఉంది. రోజుకి 12 గంటలపాటు కరెంటు ఇస్తామని చెప్పిన ఈ ప్రభుత్వం ఇప్పుడు ఎన్ని గంటలు ఇస్తున్నదో మీకు తెలుసు అధ్యక్షా. పగలు మూడు గంటలు, రాత్రి మూడు గంటలు కరెంట్ ఇస్తే, ఏ విధంగా ఈ రాష్ట్రంలో వ్యవసాయం అభివృద్ధి చెందుతుందని ఈ సందర్భంగా ప్రశ్నిస్తున్నాను. గత ప్రభుత్వంలో మేము చేశాము. మాది కూడా వ్యవసాయ కుటుంబమే. ఆనాడు మేమంతా ముఖ్యమంత్రిగారికి ఒకటే చెప్పాము--మీరు వ్యవసాయ రంగానికి తప్పనిసరిగా 12 గంటలు కరెంట్ ఇవ్వవలసిందే, అలా ఇవ్వకపోతే రాష్ట్రంలో వ్యవసాయం జరగదు అని. అయితే

తొమ్మిదేళ్ల మా పాలనలో ఆరు సంవత్సరాలు వరసగా కరవు వచ్చింది. ఏ ఒక్కనాడు కూడా ప్రాజక్టులు నిండలేదు. హైడల్ పవర్ ఉత్పత్తి లేదు. అయినప్పటికీ తొమ్మిది గంటలపాటు ఉచితంగా కరెంట్ ఇచ్చి, రైతాంగాన్ని ఆదుకోవడం జరిగింది. మరి ఈ రెండు, మూడేళ్లు ప్రాజక్టులన్నీ నిండి ఉన్నాయి......

(శ్రీ పై. కిష్టారెడ్డి నుండి అంతరాయం)

అన్నీ చెపుతాను. వినండి కిష్టారెడ్డిగారూ. రన్నింగ్ కామెంటరీ వద్దని ఇప్పుడే ఛైర్ చెప్పడం జరిగింది. మేము సూచనలు ఇస్తాము. మీ మీద కామెంట్స్ కాదు. మేము ఇచ్చే సూచనలు విని, మీ తప్పుల్ని రెక్టిఫై చేసుకోండి. ప్రాథమికంగా వ్యవసాయ రంగానికి ఏమేమి అవసరము, రైతులకు కావలసింది ఏమిటి అనే దిశలో మీరు ఆలోచించాలని కోరుతున్నాను. క్రిటిసైజ్ చేయడం లేదు. దాని విషయంలో మీరు ఆలోచించండి. మా సూచనల్ని కూడా మీరు తీసుకుని, వాటి అమలు గురించి మీరు ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకుని రండి. అసలు ఈ ప్రభుత్వం వ్యవసాయ రంగానికి ఏమి చేస్తున్నది అనే విషయం గురించి ఆలోచించండి. ప్రతి సంవత్సరం వ్యవసాయ రంగానికి బడ్జెట్ కేటాయింపులు తగ్గించి వేస్తున్నారు. ప్రతి సంవత్సరం తగ్గించుకుంటూ పోతున్నారు. అటువంటప్పుడు ఇతర పార్టీల్ని, తెలుగుదేశం పార్టీని ఏ విధంగా మీరు విమర్శిస్తారు? మేము చెప్పే మాటల్లో మంచి ఉంటే, దాన్ని వాడుకుని, ఇంకా రైతులకు, వ్యవసాయ రంగానికి మెరుగైన సేవలు అందిస్తే, మీకు కూడా మంచి పేరు వస్తుంది.

అధ్యక్షా, వర్షాలు బాగా ఉన్నప్పటికీ, ఆహారధాన్యాల ఉత్పత్తి 133 లక్షల టన్నుల కంటే పెరగడం లేదు. వ్యవసాయ పెట్టుబడులు ఒక వైపు పెరుగుతున్నాయి, మరో వైపు పంట దిగుబడి తగ్గుతోంది. దాని గురించి ప్రభుత్వం ఏమి చేస్తున్నదో మంత్రిగారు చెప్పాలి. విదేశాల్లో తక్కువ విస్తీర్ణంలోనే ఎక్కువ దిగుబడులు ఇచ్చే టెక్నాలజీ వినియోగంలోకి వచ్చింది. ఈ మధ్యనే వ్యవసాయ మంత్రితో సమావేశమయ్యే అవకాశం వచ్చినపుడు, కొన్ని సూచనలు చేశాము. ఆహారధాన్యాల ఉత్పత్తిలో గాని, పాల్లు గుడ్లు, గొర్రెలు, చేపలు,రొయ్యలు వీటి ఉత్పత్తిలో మన రాష్ట్రం దేశంలోనే ప్రథమ స్థానంలో ఉంది. అయితే వ్యవసాయనుబంధ రంగాల్లో కూడా అప్పుడప్పుడు ఇబ్బందులు వస్తున్నాయి. మన రాష్ట్రంలో ప్రతి సంవత్సరం ఈ రంగాల నుండి 16,17 వేల కోట్ల రూ.లు విలువ గల ఉత్పత్తులు వస్తున్నాయి. దీనికి ప్రధాన కారణం ఆనాటి తెలుగుదేశం ప్రభుత్వం మహిళల్లో, ముఖ్యంగా రైతు కుటుంబాల్లోని మహిళల్లో చైతన్యం తీసుకుని వచ్చి, పొదుపు పట్ల అవగాహన కల్పించడానికి డ్వాక్రా సంఘాల్ని ఏర్పాటు చేయడం, అదే విధంగా రైతుల్లో కూడా అటువంటి భావాల్ని పెంపొందించాలనే ఉద్దేశ్యంతో రైతు మిత్ర సంఘాల్ని పెట్టడం జరిగింది. ఆ సంఘాలకు ప్రభుత్వ సపోర్టుతోపాటు, బ్యాంక్ సపోర్టు కూడా కల్పించడమయింది. ఆ విధంగా రైతుల్లో పొదుపు ఉద్యమం పట్ల అవగాహన కల్పించడం జరిగింది. అయితే ఈనాడు ఆ రైతు మిత్ర సంఘాల నామ రూపాలే లేకుండాపోయాయి. అవి అసలు ఉన్నాయా? ఉంటే వాటికి మీరు ఎంతవరకు ఆర్థిక సహాయం చేస్తున్నారో మంత్రిగారు చెప్పవలసిందిగా కోరుతున్నాను.

అధ్యక్షా, ఈరోజు ఒకవైపు టమాట, పసుపు వంటి పంటలు అధికంగా పండటం వల్ల వాటిని మార్కెట్‌కు తీసుకుని వెళ్లినా, గిట్టుబాటు ధర లేక రైతు బాధపడుతున్నాడు. ఇది ఎప్పుడూ జరిగేదే. ఏ ప్రభుత్వం ఉన్నా జరుగుతుంది. పంటలు ఎక్కువుగా ఉన్నప్పుడు వాటి కొనుగోలు నిమిత్తం మార్కెట్ నిధి ఏర్పాటు చేస్తామని ఈ ప్రభుత్వం చెప్పింది. అదే విధంగా మార్కెఫెడ్ ద్వారా, సి.సి.ఐ.ల ద్వారా ఉత్పత్తులు కొనుగోలు చేయించి, రైతులకు గిట్టుబాటు ధర లభించే విధంగా చేస్తామని చెప్పింది. కాని వాస్తవానికి ఆ విధంగా జరగడం లేదు. ఈరోజు లారీల కొద్దీ టమాటల్ని రైతుల రోడ్ల మీద పారబోస్తున్నారు, గిట్టుబాటు ధర

లేక. పత్తి విషయానికి వస్తే, సి.సి.సి. రైతుల నుండి కొనుగోలు చేయడం లేదు, మధ్య దళారీల నుండే కొనుగోలు చేస్తోంది. మార్కెట్ ఇంటర్‌వెన్షన్ నిమిత్తం, ఎమ్.ఎస్.పి. కొరకు ఇంతవరకు నిధి ఏర్పాటు చేయలేదు. గత ప్రభుత్వం ఆరు శాతానికి రుణాలిచ్చింది, కాని ఈ ప్రభుత్వం రైతులకు 3 శాతం వడ్డీకి వ్యవసాయ రుణాలు ఇప్పిస్తుందని చెప్పి, మూడు సంవత్సరాలయింది. కాని అది కూడా ఇంతవరకు అమలుకు నోచుకోలేదు. రైతులు ఇబ్బందులు పడుతున్నారు. టమాటల్ని బయట పారబోస్తున్నారు. పసుపు విషయం కూడా మీరు చూశారు. పత్తి విషయంలో కూడా రైతులు ఆందోళన చెందుతున్నారు. రైతులకు ఏ విధంగా న్యాయం చేయగల్గుతామనే దిశలో ఈ ప్రభుత్వం ఆలోచన చేయడం లేదు. ఇక్కడ చాలా మంది శాసనసభ్యులు వ్యవసాయ రంగం మీద ఆసక్తి ఉన్న వారే. అయినా రైతులకు న్యాయం జరగడం లేదు. కాబట్టి వ్యవసాయోత్పత్తులకు సరైన గిట్టుబాటు ధర లభించే విధంగా వ్యవసాయ శాఖ మంత్రి, మార్కెటింగ్ శాఖ మంత్రి ఇద్దరూ అధికారులతో కూర్చొని, ఏ ప్రాంతంలో ఏ పంట పండుతున్నది, ఎక్కడ ఏ పంటకు ధరలు తగ్గిపోతున్నాయి, ఎక్కడ ఏ పంటకు అధిక ధర వస్తోందని లెక్కలు తీసి సమీక్షించి, ఆ ప్రకారంగా రైతుకు గిట్టుబాటు ధర లభించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. ఎందుకంటే, ఉదాహరణకు చెపుతాను, సాంఘ్లీ వద్ద పసుపును మూడు, నాలుగు వేల రూ.ల మధ్య కొనుగోలు చేస్తుంటే, మన దగ్గర రెండు వేలు కూడా లేదు.

మ.1.20

ఈ విధమైన డిఫరెన్సు ఉన్నా దానిని ఏ విధంగా పరిష్కరించాలనేది ఒక మీటింగు ఏర్పాటు చేసి, అన్ని పార్టీల ఎమ్మెల్యేలతో ఆలోచన చేసి రైతుకు ఏ విధంగా మేలు చేయాలన్నది ఈ ప్రభుత్వం చూడాలి. ఇప్పటికైనా మంత్రి గారిని కోరుతున్నాను, దీని మీద కూర్చుని ఈ రాష్ట్రంలో ఉండే రైతాంగానికి గిట్టుబాటు ధర వస్తుందో, మనం ఏమి చేయగలమో ఆలోచన చేయవలసిన అవసరం ఉంది.

వ్యవసాయం, మార్కెటింగు ఒక్కరికి ఉంటేనే బాగుంటుంది. వేరు వేరుగా ఉంటే పట్టించుకునేలా లేదు. ఒక్కొక్క మంత్రికి రెండు మూడు శాఖలు ఎక్స్‌ట్రా ఉన్నాయి. అందువల్ల వాళ్లు కాన్సంట్రేట్ చేయలేకపోతున్నారు. వ్యవసాయ శాఖా మంత్రి గారికి బాగా ఇంట్రస్టు ఉంది. సబ్జెక్టు ఉంది. కాని అది కేవలం కాగితాల మీదే ఉంది. ప్రాక్టికల్‌గా వారు అందరి సలహాలను తీసుకుంటే తప్పకుండా ఈ రాష్ట్రంలో రైతాంగానికి మేలు జరుగుతుందని నా ఆలోచన.

రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. ఆనాడు ఈ విషయం మీద పెద్ద గగ్గోలు పెట్టారు. హెల్ప్‌లైన్ అన్నారు. చనిపోయిన వెంటనే డబ్బు ఇస్తామన్నారు. సోనియా గాంధీ గారిని తీసుకువచ్చి రూ. 22,200 చొప్పున 90 మందికి ఇచ్చారు. పెద్ద గగ్గోలు పెట్టారు. ఈ రోజు ఆగిపోయాయని చెప్పారు. ఆగిపోయాయా? ఎంతమందికి ఇచ్చారు? పార్లమెంటులో 4,200 మంది చనిపోయారని రిపోర్టు ఇచ్చి ఇక్కడ 1400 – 1500 మంది చనిపోయినట్లు చాలా తక్కువ ఇచ్చారు. ఇవన్నీ గమనించాలి. బడ్జెటులో 4.29 శాతం పెట్టారు. ఈ సంవత్సరం ఇంకా తగ్గించారు. రూ. 670 కోట్లు బడ్జెటులో కావలసి ఉండగా రూ. 65 కోట్లు చూపించారు. ఇవన్నీ మినిష్టరు గారు చెప్పవలసిన అవసరం ఉంది. వడ్డీ రేటు 3 శాతం తగ్గిస్తామని చెప్పారు. 3 సంవత్సరాలు అయిపోయింది. ఇంకా జరగలేదు. వాస్తవానికి ఈ 2 సంవత్సరాలలో వర్షాలు బాగా ఉన్నాయి. కానీ ఉత్పత్తి పెరగడం లేదు. సగటు ఉత్పత్తి పెరగలేదు. హెక్టారుకు ఎంత పండాలో అది పెరగలేదు. గ్రాస్‌లో తగ్గుతోంది. మంత్రి గారు ఇది గమనించాలి. వర్షాలు బాగున్నప్పటికీ, ప్రాజెక్టులలో నీరు ఉన్నప్పటికీ, పంటలు

ఎందుకు తగ్గుతున్నాయి? ఇది ప్రభుత్వం ఆలోచించాలి. 73 మిల్లీ మీటర్ల ఎక్కువ వర్షం పడింది. వర్షాలు లేక కాదు. దీనిని కూడా ఆలోచించాలి. శ్రీశైలం, నాగార్జున సాగర్ నిండా నీళ్లున్నాయి. ఈ రోజు 70 లక్షల హెక్టార్లు పంటలలోకి వచ్చాయి. సెకండ్ క్రాప్ కూడా. దానికి తగినట్లు కల్తీ విత్తనాలు, మందులతో ఇబ్బందులు వస్తున్నాయి. దీని మీద చాలా సార్లు మా జిల్లాలో చెబుతున్నారు. మీరు కేసులు పెడుతున్నానని చెబుతున్నారు. కాని ఒక్కరికి కూడా జైలు గాని, జుల్మానా విధించడం గానీ, లైసెన్సు క్యాన్సిల్ చేయడం గాని చేసిన దాఖలాలు లేవు. ఇంతమంది మీద కేసులు పెట్టేమని, శాంపిల్సు తీశామని, ఇన్ని డూప్లికేట్సు వచ్చాయని చెబుతున్నారు. కాని జరగడం లేదు.

ఈ రోజు బీమా పథకం వల్ల రైతులకు అన్యాయం జరుగుతోంది. ఒక యాక్సిడెంటు జరిగితే, ఫ్యాక్టరీలో ఇబ్బంది వస్తే ఇమీడియట్‌గా ఎల్ఐసి వస్తుంది. కాని ఇది రైతులకు జరగడం లేదు. లోపాలు కొన్ని ఉన్నాయి. ఇది గవర్నమెంట్ ఆఫ్ ఇండియా చేయవలసి ఉంది. దానిపై కూడా ఇంట్రస్టు తీసుకుని, ఫ్లడ్, డ్యామేజి, వర్షాలు లేక ఎండిపోవడం వంటి పరిస్థితులకు ఇమీడియట్‌గా ఆదుకునే పరిస్థితి ఉండాలి. ఈ విధంగా ఆలోచన చేయాలి. రైతులకు ప్రకృతి సహజంగా కొన్ని ఇబ్బందులు వస్తాయి. ఇది ఎవరి చేతులలోనూ లేదు. ప్రభుత్వం చేయలేదని చెప్పడం లేదు. ఒక్కొక్కసారి వర్షాలు ఎక్కువ వస్తాయి. అయినా కొన్ని జిల్లాలలో కరువు వచ్చింది. మహబూబ్ నగర్, రంగారెడ్డి జిల్లాలలో కరువు వచ్చింది. అటువైపు వరదలు వచ్చి పంటలు దెబ్బతిన్నాయి. ఇటువంటి పరిస్థితుల గురించి ఎప్పటికప్పుడు సూచనలు చేయాలి. ఇప్పుడు టెక్నికల్‌గా ఎంతో అభివృద్ధి చెందింది. తక్కువ నీళ్లతో, తక్కువ పెట్టుబడితో ఎక్కువ పంటలు పండించే విధానాలు వచ్చాయి. దాని మీద సబ్సిడీలు పెంచండి. రైతులను బాగు చేయవలసిన అవసరం ఉంది. హైదరాబాదుకు బెంగుళూరు నుంచి పూలు వస్తున్నాయి. కూరగాయలు వస్తున్నాయి. ఇతర చోట్ల నుంచి వస్తున్నాయి. కనుక మన వద్దనున్న రైతులను న్యూ టెక్నాలజీతో సైంటిస్టుల సహాయంతో ఎడ్యుకేట్ చేయాల్సిన అవసరం ఉంది. గతంలో ప్రభుత్వంలో ఉన్నప్పుడు మేము చెప్పాము. వ్యవసాయ శిక్షణ జరిగిన ఎ.ఓ లు, ఎ.డి.లు తగ్గిపోయారు. రైతుకు సూచనలు ఇచ్చే యంత్రాంగం లేదు. నూటికి 70-80 మంది వ్యవసాయం మీద ఆధారపడే రైతులకు ఇప్పుడు టెక్నికల్ నోహౌ లేదు. యంత్రాంగం లేదు. ఆ రోజు ఎంపిఓలుగా 7,800 మంది ఉండేవారు. ఒక మనిషిని పెట్టి ట్రైనింగు లేని వారికి ట్రైనింగు ఇచ్చి వ్యవసాయం మీద అక్కడక్కడ వర్కుషాపులు పెట్టాలి. చదువుకున్న వారికి ప్రాక్టికల్ ట్రైనింగు లేకపోతే ఏమీ తెలియదు. వారికి ట్రైనింగు ఇచ్చి 2 సంవత్సరాలు పని చేశాక వారిని తీసివేశారు. ప్రత్యామ్నాయ ఆలోచన చేయలేదు. ఎవరిని పెడితే బాగుంటుంది? చిన్న చిన్న వాటికి విలేజీ సెక్రటరీలను పెట్టారు. తాసిల్దారులను పెట్టి, రెవిన్యూ సెక్రటరీలను పెడుతున్నారు. ఊర్లో ప్రతి ఒక్కడూ వ్యవసాయం మీద ఆధారపడి ఉంటున్నారు. ఊరికి ఒకరు లేక ఇద్దరిని వ్యవసాయానికి సంబంధించిన అధికారులు ఇదివరకు ఉండేవారు. ఆ అగ్రికల్చర్ ఆఫీసర్సును ఇప్పుడు లేకుండా చేశారు. 7,800 మందిని తీసి వేశారు. వారిని తిరిగి పునరుద్ధరించవలసిందిగా కోరుతున్నాను. 2-3 గ్రామాలకు ఒక వ్యవసాయాధికారిని పెట్టి రైతులకు ఏ సమయంలో ఏమి చేయాలో టెక్నికల్‌గా చెప్పే ఆలోచన, ఎక్స్‌టెన్షన్ ప్రోగ్రాం తగ్గిపోయింది. ఒక్క ఎ.డి. 6 మండలాలు చూడాలంటే అయ్యేపని కాదు. గ్రామ గ్రామం తిరిగి సమయానికి రైతుకు అందుబాటులో లేకుండా పోతున్నారు. కంపల్సరీగా శాస్త్రవేత్తలను మండలానికి ఒకరిని పెట్టాలి. మండలానికి ఒక శాస్త్రవేత్తను పెడితే 30-40 గ్రామాలలో ఉండే రైతులు తీసుకు వెళ్లడానికి అవకాశం ఉంటుంది. లేకపోతే ఎన్ని చెప్పినా జరిగే మాట కాదు. ఇది ప్రభుత్వం గమనించాలి.

ఈ రోజు రైతు సదస్సులు పెడుతున్నాము. వీటి వల్ల కొంతవరకూ ప్రయోజనం ఉంది. ఏ సమయంలో పెట్టాలి? రాబోయే ఖరీఫ్‌కు పంటల విధానం ఏ విధంగా తీసుకోవాలి? ఇది చాలా అవసరం. మండలానికి ఒక శాస్త్రవేత్తను పెరమనెంటుగా పెట్టి వ్యవసాయం టెక్నికల్‌గా చేయవలసిన అవసరం ఉంది.

ఛైర్మన్: హరీశ్వర రెడ్డి గారూ, 20 నిమిషాలు అయింది.

శ్రీ కె. హరీశ్వర రెడ్డి : ఈ రోజు దేశంలో స్వామినాథన్ కమిటీ కేంద్ర ప్రభుత్వం వారు వేశారు. ఆయన చాలా అనుభవం ఉన్న వ్యక్తి. వారు కొన్ని సూచనలు గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు ఇచ్చారు. ఆయన హైదరాబాదు వచ్చినప్పుడు ఒక మాట అన్నారు. 60 సంవత్సరాలలో వ్యవసాయంలో ఇంత గడ్డు పరిస్థితి ఏర్పడటం నేనెన్నడూ చూడలేదని ఆయన అన్నారు. అంటే ఏ విధంగా వ్యవసాయం జరుగుతున్నదో ప్రభుత్వం ఆలోచించాలి.

ఈ రోజు మన బడ్జెటులో 2005-06 లో రూ. 600 కోట్లు, 4.29 శాతం పెట్టారు. నూటికి 70 మంది వ్యవసాయం మీద ఆధారపడి ఉంటే ఇంత తక్కువ పెడితే ఎట్లా? ఈ సంవత్సరం రూ. 575 కోట్లకు తగ్గించారు. 2006-07 లో 3 శాతం వచ్చింది. ఏ విధంగా సబ్సిడీలు పెంచి, రైతులను లాభపడేలా చేస్తారు? ఈ రోజు గత ప్రభుత్వంలో వారికి తెలుసు. మంత్రి గారి వద్ద వేరుశెనగ పండుతుంది.
మ . 1 . 30

మా వద్ద పల్లీలు ఎక్కువగా వేస్తారు . ఈ వేరుశనగకు గత ప్రభుత్వంలో మేము 90 శాతం సబ్సిడీ ఇప్పించాము . ఇప్పుడు 50 శాతం చేశారు . ఈ విధంగా సబ్సిడీలపై కోత విధిస్తూపోతే రైతులకు ఏవిధంగా మేలు అవుతుంది ?

ఛైర్మన్ ః హరీశ్వర రెడ్డిగారూ, కనీసం 15 నిముషాలలో పూర్తిచేస్తారా ?

శ్రీ కె హరీశ్వర రెడ్డి ః కాదు సార్ . అరగంట పైన పడుతుంది .

CHAIRMAN; Now, The House is adjourned to meet again at 8 .30 AM on tomorrow morning .

( THE HOUSE THEN ADJOURNED AT 1.31 PM TO MEET AGAIN AT 8.30AM ON WEDNESDAY THE 14TH OF MARCH, 2007 )